WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

శ్రీరామ నవమి శుభాకాంక్షలు

నిఖార్సైన జర్నలిజం


బుధవారం, ఏప్రిల్ 17, 2024 | సంపుటి - 20 | సంచిక 216 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

రామకళ్యాణం ప్రత్యక్ష ప్రసారానికి

## ఇసి నో

### భద్రాద్రి రామయ్యకు ఎన్నికల కోడ్



భద్రాద్రి: ఈసారి మాత్రం భద్రాద్రి రాముడి కళ్యాణాన్ని టీవీలో చూసే అదృష్టం లేనట్టే కని పిస్తోంది. త్వరలో ఎన్నికల కారణంగా భద్రాద్రి రాముడి కళ్యాణానికి ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ పడింది.

వివరాలు 2లో..

## భద్రాద్రిలో నేడు సీతారామ కళ్యాణం

- ముస్తాబైన మిథిలా స్టేడియం
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- భక్తుల రాకమేరకు సౌకర్యాల కల్పన



# రేపే లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్

- 18న నామినేషన్ల స్వీకరణ
- ఉదయం 11నుంచి మధ్యాహ్నం 3 వరకు స్వీకరణ
- క్రిమినల్ కేసులపై అభ్యర్థులు ప్రకటన చేయాలి

హైదరాబాద్ (నినాదం న్యూస్): లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ గురువారం అంటే ఏప్రిల్ 18వ తేదీన విడులకానుందని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ వెల్లడిరచారు. ఆ రోజే నుంచే ఎంపీ అభ్యర్థల నుంచి నామినేషన్లు స్వీకరి స్తామని తెలిపారు. మంగళవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ వేసే అభ్యర్థులు తమపై ఉన్న క్రిమినల్ కేసులు బహిరంగంగానే ప్రకటన చేసుకోవాలని సూచించారు.



తరువాయి 2లో..

తొలిదశ పోలింగ్‌కు

## కసరత్తు

### 19న పలు రాష్ట్రాల్లో 102 స్థానాలకు పోలింగ్

న్యూఢిల్లీ: తొలిదశ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం ఏడు దశల్లో పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 19వ తేదీ తొలి దశ పోలింగ్ జరగనుంది.

# 8 కాంగ్రెస్‌కు సీట్లు

## ఇండియా టీవీ సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ వెల్లడి

### తెలంగాణలో అనూహ్య ఫలితాలు

- 8 చోట్ల హస్తం పార్టీ గెల్చుకునే అవకాశం
- 6 సీట్లతో సత్తా చాటనున్న బిజెపి
- కేవలం 2 సీట్లకే పరిమితం కానున్న బిఆర్ఎస్
- హైదరాబాద్‌ను మరోమారు గెల్చుకోనున్న ఓవైసీ

హైదరాబాద్, ఏప్రిల్16(నినాదం న్యూస్): లోక్‌సభ ఎన్నికలు సమీపి స్తుండడంతో తెలుగు రాష్ట్రాల్లో ప్రచారపర్వం ఊపందుకుంది. పార్టీలకు అతీతంగా సీట్లు ఖరారైన అభ్యర్థులంతా ఉద్ధృతంగా ప్రచారం చేస్తున్నారు. పార్టీల తరఫున ప్రధాన నేతలు కూడా విస్తృతంగా పర్యటించి ప్రచారం చేస్తున్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కెటీఆర్ తదితరులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ముఖ్యంగా తెలంగాణ బరిలో ప్రధాన పోటీదారులుగా ఉన్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం కొనసాగిస్తు న్నాయి. రాష్ట్రంలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా ఎక్కువ స్థానాలు గెలుచేది తామంటే తామంటూ ఏ పార్టీకి ఆ పార్టీ విశ్వాసం వ్యక్తం చేస్తోంది.



02

ఇండియా టీవీ సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ ఆసక్తికరమైన ఫలితాలను మంగళవారం వెలువరించింది. తెలంగాణలో 17 సీట్లకు గాను కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 8 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని పేర్కొంది. ఇక బీజేపీ 6 స్థానాలను కైవశం చేసుకోనుందని అంచనా వేసింది. ఇక మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ కేవలం 2 సీట్లకే పరిమితం అయ్యే అవకాశాలున్నాయని విశ్లేషించింది. హైదరాబాద్ ఎంపీ స్థానంలో ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ గెలిచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా ఖరారైన మాధవిలత చేతిలో ఒవైసీ ఓడిపోయే అవకాశాలు లేకపోలేదని ఇండియా టీవీ సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ విశ్లేషించింది.

కాంగ్రెస్‌ను నమ్మితే

# మళ్లీ మోసమే

దళితులకు ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీనే

రాష్ట్రంలో ఏ వర్గమూ సంతోషంగా లేదు

పదేళ్ల కేసీఆర్ పాలన ప్రజల గుండెల్లో నిలిచింది

### పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



కాంగ్రెస్ పార్టీని నమ్మితే మళ్ళీ మోసం చేస్తారని పెద్దపెల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. మంగళవారం మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బీ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

పెద్దపల్లి ప్రతినిధి (నినాదం న్యూస్) ప్రభుత్వాలు, అధికారం వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ ఎవరు ఏం చేశారని ప్రజలు గుర్తించాలని కొప్పుల ఈ శ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిపార్టీ ఒక చరిత్ర ఉన్నపార్టీ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న పార్టీలో ఉన్నామనే విషయాన్ని ప్రతి కార్యకర్త గమనించాలన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి ప్రజలకు ఏం కావాలో గుర్తించి అన్ని వర్గాలను ఆదుకున్న పార్టీ మనదేనన్నారు. ప్రజలగుండెల్లో మనం చేసిన కార్యక్రమాలు నిలిచిపోయాయన్నారు. బీఆర్ఎస్ కంటే గొప్పగా చేస్తుందని మార్పుకోరుకున్న ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే నాలుగు నెలల్లోనే ప్రభుత్వ పనితీరు ప్రజలకు అర్థం అయిందన్నారు.

తరువాయి 2లో..

సివిల్స్ ఫలితాలు

## విడుదల

### మూడో ర్యాంక్‌తో సత్తా చాటిన తెలంగాణ అమ్మాయి

### 82వ ర్యాంక్ సాధించిన కౌశిక్

02

హైదరాబాద్: యూపీఎస్సీ విడుదల చేసిన సివిల్స్ తుది ఫలితాల్లో మహబూబ్‌నగర్‌కు చెందిన అనన్య రెడ్డి సత్తా చాటారు. తొలి ప్రయత్నంలోనే తన అసాధారణ ప్రతిభతో మూడో ర్యాంకు సాధించారు. పదో తరగతి వరకు మహబూబ్‌నగర్ గీతం హైస్కూల్‌లో చదివిన అనన్య.. ఇంటర్ విద్యను హైదరాబాద్‌లో అభ్యసించారు. దిల్లీలోని మెరిండా హౌస్ కాలేజీలో డిగ్రీ చదివిన ఆమె ఎవరి దగ్గరా శిక్షణ తీసుకోకుండానే ఈ ఘనతను సాధించారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మావోలకు ఎదురుదెబ్బ

ఎన్‌కౌంటర్‌లో 18మంది నక్సల్స్ మృతి

భారీగా మందుగుండు, తుపాకులు స్వాధీనం



లోక్‌సభ ఎన్నికల వేళ

# రక్తమోడిన అడవి

రాయ్‌పూర్, నినాదం న్యూస్: లోక్‌సభ ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్ అరణ్యం నెత్తురోడుతోంది.. తాజాగా.. మావోయిస్టు పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. కాంకేర్ జిల్లా మాడ్ అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య భీకర ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 18 మంది మావోయిస్టులు మృతిచెందారు.. ముగ్గురు జవాన్లకు గాయాలైనట్లు పేర్కొంటున్నారు. ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో కనీసం 18 మంది మావోయిస్టులు చనిపోయారు. ఈ విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బంది తెలిపారు.

తరువాయి 2లో..

గల్ఫ్ కార్మికులకు.. రైతుబీమా తరహాలో

# రూ.5 లక్షల సాయం

### గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాలయం - ఆ సంఘాల నేతలకు సిఎం రేవంత్ హామీ

హైదరాబాద్, నినాదం న్యూస్: గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ ఏజెంట్లకు చట్టబద్ధత ఉండేలా చర్యలు తీసుకుంటామని.. తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పెట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ లో మంగళవారం గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సిఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వారు సీఎం రేవంత్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాధిపై ఆధారపడి ఉన్నాయని.. కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నారు.

02

'గల్ఫ్ కార్మికుల సహాయార్థం ప్రజా భవన్ లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తాం. సీనియర్ ఐఏఎస్ నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తాం. ఉపాధి కోసం వెళ్లిన వారి వేతనాలు, బాగోగులు కూడా చూసుకోవాలి. ఓవర్సీస్ కార్మికుల కోసం పిలిప్పీన్స్, కేరళలో మంచి విధానం అమల్లో ఉంది. కొన్ని దేశాలు, ఇతర రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేస్తున్నాం. పూర్తి స్థాయి అధ్యయనం తర్వాత సమగ్ర విధానం రూపొందిస్తాం. రైతు బీమా తరహాలోనే గల్ఫ్ కార్మికులకు బీమా అందిస్తాం. గల్ఫ్ కార్మికుల ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇస్తాం. జూన్, జులైలో పాలసీ డాక్యుమెంట్ విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



### నేను ఓడిపోయాను కాబట్టే ఎంపీ అయ్యాను

'2018లో నేను ఓడిపోయాను కాబట్టే 2019లో ఎంపీ అయ్యాను. ఆ తర్వాత 2023లో తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయ్యాను. అలాగే, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఎమ్మెల్యేగా ఓడిపోయారు కాబట్టి.. 2024లో కేంద్ర మంత్రి అవుతారని అన్నారు. ఇక, తాను ఎమ్మెల్యేగా ఓడిపోతే కొందరు బాధపడ్డారని.. తన శత్రువులు సంతోష పడ్డారని పేర్కొన్నారు. గల్ఫ్ వలసలు ఎక్కువగా ఉన్న నిజామాబాద్ నుండి టి.జీవన్ రెడ్డిని లోక్‌సభకు పంపించవల్సిందిగా ముఖ్యమంత్రి ప్రవాసీయులకు విజ్ఞప్తి చేసారు.



రేవంత్ బిజెపిలో

# చేరడం ఖాయం

- పార్లమెంట్‌లో రెండు సీట్లు కూడా అనుమానమే
- ఈ ప్రభుత్వం ఏడాది ఉంటే మహా ఎక్కువ
- జనం తిరగబడడంతోనే సిఎంలో వణుకుడు మొదలు
- అన్ని జిల్లాల్లో రైతాంగం తిరగబడడం ఖాయం
- పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి
- జహీరాబాద్, మెదక్ సమావేశంలో కెసిఆర్

02



ప్రజాస్వామ్యంలో ప్రజలు అన్ని ఆలోచించి ఓటు వేయాలి. మన కండ్ల ముందే మనల్ని మోసం చేస్తుంటే.. మళ్లా వారికే సద్ది కడితే, ఓట్లు వేస్తే ఆగమవుతాం. సంగమేశ్వర, బసవేశ్వర పూర్తి కావాలన్నా, కరెంట్ మంచిగా రావాలన్నా ఈ ప్రభుత్వం మెడలు వంచాలి.

సంగారెడ్డి, నినాదం న్యూస్: ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 2 సీట్ల కంటే ఎక్కువ రావని సర్వే రిపోర్టులు వస్తున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బీజేపీలో కలిసే అవకాశం ఉందని కేసీఆర్ అన్నారు. సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ గెలిచిందని మాకు ఓర్వలేని తనం ఏం లేదు. వారు కూడా ఐదేండ్లు ఉండాలి. అప్పుడే నల్లదేందో తెల్లదేందో తెలుస్తది. కానీ ఈ సీఎం మాటలు చూస్తుంటే, సభల్లో ఆయన వణుకుడు చూస్తుంటే తెలంగాణ జనం తిరగబడ్డదని అర్థమవుతోంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 2 సీట్ల కంటే ఎక్కువ రావని సర్వే రిపోర్టులు వస్తున్నాయి. అంతటా అన్ని జిల్లాల్లో రైతాంగా తిరగబడుతుంది.

## బిఎస్పీలో చేరనున్న మందా

నాగర్ కర్నూలు నుంచి పోటీకి రెడీ

నాగర్‌కర్నూల్: నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథ్ బిఎస్పీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీని వీడనున్నారు.

వివరాలు 2లో..

## బాసర ట్రిపుల్ ఐటిలో విషాదం

ఆత్మహత్య చేసుకున్న మరో విద్యార్థి

బాసర: నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీలో విషాదం చోటుచేసుకున్నది. పీయూసీ సెకండియర్ చదువుతున్న అరవింద్ అనే విద్యార్థి హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు.

నినాదం



# భద్రాద్రిలో నేడు సీతారామ కళ్యాణం

భద్రాచలం : శ్రీరామనవమికి భద్రాచలం ముస్తాబైంది. సీతారాముల కల్యాణానికి సర్వం సిద్ధమైంది. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా రామాలయం ఉత్తర ద్వారం వద్ద ఈ ఎదుర్కోలు ఉత్సవం వైభవంగా మొదలయ్యింది. బుధవారం జరుగనున్న సీతారాముల కల్యాణం కోసం మిథిలా స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాములోరి కల్యాణాన్ని తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుంచి ఏటా భక్తులు వేలాదిగా తరలివస్తారు. భక్తులను దృష్టిలో పెట్టుకొని అన్నిరకాల సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేసారు. ఆలయానికి రంగులు, విద్యుత్ వెలుగులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఆలయ పంచవటిలో ఉన్న సీతారాములు, లక్ష్మణ, రావణాసురుడు విగ్రహాలకు రంగులు వేశారు. గురువారం శ్రీ రామ పట్టాభిషేకం జరగనుంది. భద్రాచలం ప్రాంతానికి చెందిన రామాయణ గాధ ఎంతో విశిష్టమైంది. భద్రాచల రాముడిని భోగా రాముడని, దుమ్ముగూడెం రాముడిని ఆత్మ రాముడని, పర్ణశాల రాముడిని శ్లోక రాముడిగా రామాయణంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. భద్రాచలం రామయ్యను దర్శించుకున్న ప్రతి భక్తుడు పర్ణశాల రామయ్యను దర్శించుకొని పరవశించిపోతుంటారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రసాద పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేసింది.శ్రీరామ నవమి రోజు సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లతోపాటు చలువ పందిళ్లు వేశారు. స్వామివారి కల్యాణ వేడుకలు వీక్షించేందుకు మొత్తం 24 సెక్టార్లు ఏర్పాటు చేశారు. ప్రతి సెక్టార్‌లో ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేశారు.

# రామకళ్యాణం ప్రత్యక్ష ప్రసారానికి ఇసి నో

భద్రాచలం : శ్రీ సీతారాముల కళ్యాణంతిలకించేందుకు లక్షలాది మంది భక్తులు భద్రాద్రికి తరలివస్తుంటారు. ప్రత్యక్షంగా కళ్యాణాన్ని చూసేందుకు వీలుకాని భక్తులు.. లైవ్ టెలికాస్ట్ ద్వారా టీవీల్లో వీక్షించి తరిస్తుంటారు. కోట్లాది మంది భక్తులు టీవీల్లో శ్రీసీతారాముల కళ్యాణాన్ని చూస్తూ పరవశించిపోతుంటారు. ఈసారి మాత్రం భద్రాద్రి రాముడి కళ్యాణాన్ని టీవీలో చూసే అదృష్టం లేనట్టే కనిపిస్తోంది. అందుకు త్వరలో జరుగనున్న ఎన్నికలే కారణంగా తెలుస్తోంది. తెలంగాణలో మే 13న పార్లమెంట్ ఎన్నికలు జరుగునున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని ప్రత్యక్ష ప్రసారంపై ఆంక్షలు విధించడంతో భక్తులు ఆగ్రమం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భద్రాద్రి రాముడి కళ్యాణానికి ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ పడింది. రామయ్య కళ్యాణం లైవ్ టెలికాస్ట్‌పై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. రాములోరి కళ్యాణ కార్యక్రమానికి లైవ్ టెలికాస్ట్‌కు అనుమతి ఇవ్వాలని ఈసీని దేవాదాయ శాఖ కోరింది. ఈ మేరకు ఎలక్షన్ కమిషన్‌కు దేవదాయ మంత్రి కొండా సురేఖ లేఖ రాశారు. అయితే ఎన్నికల కోడ్ అమలు ఉన్నందున లైవ్ టెలికాస్ట్‌కు అనుమతి ఇవ్వలేమని ఈసీ తేల్చిచెప్పేసింది. గత 40 ఏళ్లుగా ప్రతీ ఏటా లైవ్ టెలికాస్టు అవుతుందని ఈసీకి ప్రభుత్వం రిక్వెస్ట్ పెట్టింది. లైవ్ టెలికాస్ట్‌ను కోట్లాది మంది ప్రజలు చూస్తారని ఎన్నికల సంఘానికి దేవాదాయ శాఖ లేఖ రాసింది. ప్రతి ఏటా సీఎం చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే మొదటి సారి ఎన్నికల ఎఫెక్ట్‌తో సీఎం వెళ్తారా?.. లేదా? అన్నదానిపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. ఈసారి సీఎస్ చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఈ క్రమంలో రామయ్య కళ్యాణాన్ని లైవ్ టెలికాస్ట్‌లో చూసేందుకు ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు ఇవ్వాలని మరోసారి ఈసీకి దేవాదాయ శాఖ లేఖ రాసింది.

# తెలంగాణలో అనూహ్య ఫలితాలు

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకే దశలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాలు జూన్ 4న వెలువడ నున్నాయి. ఇక మొత్తం ఏడు దశల్లో జరగనున్న లోక్‌సభ పోల్స్`2024 ఏప్రిల్ 19న తొలి దశతో షురూ కానున్నాయి. మొత్తం 44 రోజుల పాటు కొనసాగనున్న ఎన్నికల పక్రియలో 10.5 లక్షల పోలింగ్ బూత్‌లలో 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. ఇందులో 49.7 కోట్ల మంది పురుషులు, 47.1 కోట్ల మంది స్త్రీలు ఉన్నారని ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడిరచిన విషయం తెలిసిందే. కాగా ఏప్రిల్ 19న మొదటి దశ, ఏప్రిల్ 26, మే 7, మే 13, మే 20, మే 25, జూన్ 1న తదుపరి దశలు వరుసగా జరగనున్నాయి.

# సివిల్స్ ఫలితాలు విడుదల

**మొదటిపేజీ తరువాయి**

యూపీఎస్సీ సివిల్స్ తుది ఫలితాలు వచ్చేశాయ్.. తెలుగు అమ్మాయికి మూడో ర్యాంకు దక్కడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. 'సివిల్స్' పరీక్ష ఎంతో కఠినంతో కూడినది. ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూలలో ఎదురయ్యే కఠిన సవాళ్లను ఎదుర్కొని నిలవడం ఆషామాషీ వ్యవహారం కాదు. అలాంటిది తొలి ప్రయత్నంలోనే కోచింగ్ కూడా తీసుకోకుండా దాదాపు సొంత ప్రిపరేషన్‌తోనే సివిల్స్‌లో జాతీయస్థాయిలో మూడో ర్యాంకుతో భళా అనిపించారు అనన్య రెడ్డి. ఈ సందర్భంగా అనన్యారెడ్డి మాట్లాడుతూ..అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామం మాది. ఢల్లీి యూనివర్సిటీ అనుబంధ కాలేజీ మిరాండ హౌస్‌లో జియోగ్రఫీలో డిగ్రీ పూర్తి చేశాను. ఇక డిగ్రీ చదువుతున్న సమయంలోనే సివిల్స్ మీద దృష్టి సారించాను. దీంతో రోజుకు 12 నుంచి 14 గంటల పాటు కష్టపడి చదివాను. ఆంథ్రోపాలజీ ఆప్షనల్ సబ్జెక్ట్‌గా ఎంచుకున్నాను. ఇందుకు హైదరాబాద్‌లోనే కోచింగ్ తీసుకుని పకడ్బందీగా చదివాను. అయితే ఈ ఫలితాల్లో మూడో ర్యాంకు వస్తదని ఊహించలేదు అని అనన్య రెడ్డి తెలిపారు. సివిల్స్‌కు ఎంపిక కావడమే లక్ష్యంగా క్యాప్ జెమినీలో ఉద్యోగం వదులుకొని మెయిన్స్‌కు ప్రిపేర్ అయిన కౌశిక్.. తొలి ప్రయత్నంలోనే 82వ ర్యాంకుతో సత్తా చాటారు. ఓయూలో సివిల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తి చేసిన ఆయన.. దిల్లీలో ఎంబీఏ చేశారు. అందరూ చదివినట్లే చదివానని.. రోజుకు ఎనిమిది, తొమ్మిది గంటల పాటు ప్రిపేర్ అయినట్లు ఆయన చెప్పారు. ఎంబీఏ ఫైనల్ ఇయర్‌లో ఉన్నప్పుడు సివిల్స్‌కు ప్రిపరేషన్ మొదలు పెట్టా. ఆ తర్వాత ఏడాది పాటు జాబ్ చేశాను. ప్రిలిమ్స్ తర్వాత సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలేసి మెయిన్స్ రాశాను. ఐఏఎస్ అవ్వాలనేది నా లక్ష్యం. నాకు 100లోపు ర్యాంకు వస్తుందని మాత్రం అసలు ఊహించలేదు. సెలెక్ట్ అయితే చాలనుకున్నా.. కానీ.. అదృష్టం, దేవుడి దయవల్లే ఈ ర్యాంకు సాధించా. నాన్న కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లో పనిచేస్తారు. అమ్మ గృహిణి. నాన్నకు తెలిసిన కొందరు ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లను కలవడం, ఇతరుల గైడెన్స్‌తో పాటు కొన్ని స్టాండర్డ్ సోర్సులు నాకు బాగా ఉపయోగపడ్డాయి. నాకు చాలా ఆలోచనలు ఉన్నాయి. ముఖ్యంగా దివ్యాంగుల కోసం, ఆరోగ్య రంగంపై పనిచేయాలని ఉందని అన్నారు.

# నల్లగొండలో ప్రచారంలో కంచర్ల వెనుకంజ

### అభ్యర్థిని మార్చే యోచనలో బిఆర్ఎస్

### తెరపైకి ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి ?

హైదరాబాద్:

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ పక్రియ ఏప్రిల్ 18న ప్రారంభమవుతుంది. ఇప్పటికే అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించి, ప్రచారాన్ని ప్రారంభించాయి. అయితే కాంగ్రెస్ మాత్రం ఖమ్మం, హైదరాబాద్, కరీంనగర్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేదు. బీఆర్ఎస్, బీజేపీ అన్ని స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించింది. తాజాగా నల్గొండ ఎంపీ అభ్యర్థిని బీఆర్ఎస్ మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ తేరా చిన్నపరెడ్డిని తెరపైకి తీసుకుని వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితుల ఆధారంగా ఇక్కడి అభ్యర్థి కొంత బలహీనంగా ఉన్నారని, అభ్యర్థిని మారిస్తేనే పోటీలో ఉండగలుగుతామని బీఆర్ఎస్ భావిస్తోంది. దీంతో నల్గొండ ఎంపీ అభ్యర్థిగా ఇప్పటికే కంచర్ల కృష్ణారెడ్డిని ప్రకటించారు. ప్రచారాన్ని ప్రారంభించారు. పార్టీ నిర్వహించిన సర్వేలో కృష్ణారెడ్డి వెనుకపడ్డారని తెలుస్తోంది. ఆయన ఏకంగా మూడో స్థానంలో ఉన్నారని.. ఇలా అయితే ఈ నియోజకవర్గంలో పోటీ ఇవ్వలేమని, అభ్యర్థిని మారిస్తే పోటీలో ఉండొచ్చనే ఆలోచన గులాబీ బాస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నల్గొండ ఎంపీ అభ్యర్థిగా కృష్ణారెడ్డి స్థానంలో మాజీ ఎమ్మెల్సీ తెరా చిన్నప్పరెడ్డిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒకట్రెండు రోజుల్లో అభ్యర్థి మార్పుపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.చిన్నప్పరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా ప్రకటిస్తారా లేదా ఇంకా ఎవరినైనా కొత్త అభ్యర్థిని తెరపైకి తీసుకువస్తారా అనేది తెలియాల్సి ఉంది.

# రేపే లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్




**మొదటిపేజీ తరువాయి**

పోటీ చేసే అభ్యర్థి ఖచ్చితంగా 25 ఏళ్లు నిండిన వారై ఉండాలన్నారు. అయితే నామినేషన్లు దాఖలుకు సమయం ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు మాత్రమే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇక రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితోపాటు అయిదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. వంద మీటర్ల దూరంలోనే వాహనాలు నిలపాలన్నారు. ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో కేవలం 45 శాతం మేరే ఓటింగ్ జరిగిందని గుర్తు చేశారు. సారి ఆ ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల విధులకు హాజరుకాకుంటే ఎఫ్ఐఆర్ బుక్ చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులను ఆయన హెచ్చరించారు. ఎన్నికల శిక్షణ కోసం 23 వేల మందిని పిలిస్తే. వారిలో 3, 700 మంది శిక్షణకు హాజరుకాలేదన్నారు. మరోవైపు బోగస్ ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఆ క్రమంలో భారత ఎన్నికల సంఘానికి నివేదిక సైతం ఇప్పటికే పంపామన్నారు. మరణించిన వారి పేర ఉన్న 30 వేల ఓట్లు, లక్ష షిఫ్టెడ్ ఓట్లతోపాటు 2 లక్షలకు పైగా ఉన్న నకిలీ ఓట్లను తొలగించినట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ వివరించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో మొత్తం 45లక్షల 70 వేల ఓటర్లు ఉన్నారన్నారు. అలాగే జిల్లా పరిధిలో 1,675 ప్రాంతాల్లో 3,986 పోలింగ్ కేంద్రాలున్నాయని చెప్పారు. జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని అన్ని లిక్కర్ ఔట్ లెట్స్‌లో సీసీ టీవీ కెమెరాలున్నట్లు వివరించారు. ఎన్నికల వేళ ఏమైనా ఫిర్యాదులు చేయాలంటే.. 1950 నెంబరికి కానీ లేకుంటే 1800 599 2999 నంబర్లకు కాల్ చేయవచ్చునని జిల్లా ప్రజలకు ఆయన సూచించారు. అలా కాకుంటే సి విజిల్ యాప్ ద్వారా కూడా ఫిర్యాధు చేయవచ్చునన్నారు.అయితే ఎన్నికల నగరా మోగిన నాటి నుంచి నేటి వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన తనిఖీల్లో రూ. 16 కోట్లు సీజ్ చేయగా.. అందులో రూ.14 కోట్లు నగదు ఉందని చెప్పారు. అలాగే ఇప్పటి వరకు ఎంసీసీ కేసులు 3 నమోదు కాగా... 265 మందిని కోడ్ ఉల్లంఘన కింద అరెస్ట్ చేసినట్లు ఆయన వివరించారు.

**తొలిదశ పోలింగ్‌కు ఇసి కసరత్తు**

అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తుంది. ఈ దశలో మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించేందుకు సీఈసీ సర్వం సిద్ధం చేస్తుంది. తొలిదశలో ముఖ్యంగా పెద్ద రాష్ట్రాలు...ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరాఖండ్, అసోంల్లో పోలింగ్ జరగనుంది. అలాగే కేంద్రపాలిత ప్రాంతాలు పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌ల్లో సైతం ఈ దశలోనే పోలింగ్ జరగనుంది. ఇక తమిళనాడులోని మొత్తం 39 లోక్‌సభ స్థానాలకు ఈ దశలోనే ఎన్నికలు జరుగబోతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉంటే.. వాటిలో 8 స్థానాలు.. షహరాన్‌పూర్, కైరానా, ముజఫర్‌నగర్, బిజనూర్, నగినా, మొరాదాబాద్, రామ్‌పూర్, పిల్‌బిత్ స్థానాలకు ఈ దశలోనే పోలింగ్ జరగనుంది. అలాగే పశ్చిమబెంగాల్‌లో మొత్తం 42 స్థానాలు ఉన్నాయి. వాటిలో ఈ దశలో 3.. కుచ్ బిహార్, జల్పాయిగురి, అలీపుర్‌దౌర్స్ లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగు తుండగా.. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాల్లోని 5 స్థానాలు.. రామ్‌టెక్, నాగ్‌పూర్, బందారా గోండియా, గడ్చిరౌలి, చిమూర్, చంద్రాపూర్ లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక ఈశాన్య రాష్ట్రాలు అరుణాచల్‌ప్రదేశ్‌లో 2, మణిపూర్‌లో 2, మేఘాలయాలో 2, మిజోరాంలో 1, నాగాలాండ్‌లో 1, సిక్కిం, త్రిపురలలో ఒక్కో లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనుంది. ఉత్తరాఖండ్‌లో 5 లోక్‌సభ స్థానాలకు ఈ దశలోనే పోలింగ్ జరుగుతోంది. ఛత్తీస్‌గఢ్, జమ్ము, కశ్మీర్‌లో ఒక్కో లోక్‌సభ స్థానానికి ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. దేశంలో మొత్తం 534 లోక్‌సభ స్థానాలు ఉంటే.. వాటికి ఏడు దశల్లో పోలింగ్ జరుగుతోంది. తొలి దశ పోలింగ్ ఏప్రిల్ 19 తేదీతో మొదలై.. ఏడో దశ లేదా చివరిదశ పోలింగ్ జూన్ 1వ తేదీతో ముగియనుంది. దీంతో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పూర్తవుతోంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుంది. దీంతో కేంద్రంలో ఏ పార్టీకి ఓటరు పట్టం కడతాడనేది ఆ రోజు సుస్పష్టం కానుంది.

# కాంగ్రెస్ ను నమ్మితే మళ్ళీ మోసమే

**మొదటిపేజీ తరువాయి**





రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదన్నారు. సాగునీరు లేక రైతులు, ఉద్యోగ అవకాశాలు లేక యువకులు, కార్మికులు, మత్స్యకారులు, గొల్లకుర్మలు ఇలా అన్ని వర్గాల ప్రజలు బాధలో ఉన్నారనన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు, పథకాలను, కేసీఆర్ పనితీరును ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని కొప్పుల ఈశ్వర్ చెప్పారు . నాలుగు నెలల్లోనే మోసపోయామని ప్రజలు భావిస్తున్నారన్నారు. ప్రజలను నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వానిది తప్పన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అని చెప్పి వాయిదాలు వేస్తున్నారని, అసలు ఆరు పథకాలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రజలు ప్రశ్నించాలన్నారు. అగస్టు 15తర్వాత రుణమాఫీ చేస్తామని సీఎం చెబుతున్నాడని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మరోసారి మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారే తప్ప పథకాలు అమలు చేయరన్నారు. ఫ్రీ బస్ పేరుతో ఆర్టీసీని నాశనం చేస్తున్నారని, గతంలో ఆర్టీసీనష్టాల్లో ఉంటే సంస్థను, కార్మికులను కాపాడుకున్న చరిత్ర బీఆర్ఎస్ సర్కాదేనన్నారు. ఆర్టీసీ రాబోయే రోజుల్లో నాశనం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఆశపడ్డ ఆడబిడ్డలను, మహిళలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ వస్తే లక్ష రూపాయలు, తులం బంగారం వస్తుందని ఆశపడ్డ ఆడబిడ్డలకు బంగారం ఇవ్వకుంటే మోసం చేసినట్లు కాదా అని ఆయన ప్రశ్నించారు. సాగునీరు లేక వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతుంటే కాంగ్రెస్ పాలకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

### ఆ కుటుంబానికే అవకాశాలా?

పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో తాత,తండ్రి పోటీ చేసి పాలించారని, మళ్లీ వారసుడిని తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. వారసత్వం ఇంతటితో ఆగదని మళ్లీ ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి కొడుకును సైతం నిలబెడుతారని కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. రాష్ట్రంలో మూడు ఎంపీ రిజర్వ్ స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ సముచిత ప్రాధాన్యత ఇచ్చి రెండు మాదిగ సామాజికవర్గం, ఒకటి మాల సామాజికవర్గానికి కేటాయించిదన్నారు. కాంగ్రెస్‌పార్టీ మాత్రం మాదిగ సామాజికవర్గానికి ఒక టికెట్ కేటాయించలేదన్నారు. దళితులకు ద్రోహం చేసింది కాంగ్రెస్‌పార్టీయేనని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా కాకా వారసుడు గడ్డం వంశీని గెలిపిస్తే కేవలం సండే మాత్రమే సమయం ఇస్తాడన్నారు. తనకు ఈ ప్రాంతంపై పట్టు ఉందని, ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడిగా అందుబాటులో ఉంటూ ఆదుకుంటానన్నారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ మాదేనని, ఎవరికి ఎంత కావాలంటే అంత ఇస్తామనే వాళ్లకు అధికారం ఇస్తే ఎక్కడో ఆస్తులు కూడబెట్టుకుంటారని అన్నారు. తొమ్మిదేండ్లలో ఎక్కడైన ఒక్క ఎకరం పంట ఎండిందా అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు నిజమైన ఆలోచన చేసి నిర్ణయం తీసుకోకపోతే ఆగమై పోతామన్నారు. రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ స్థానాలు సాధిస్తే కాంగ్రెస్‌కు గుణపాఠం అవుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలన్నారు. తాను ఎంపీగా గెలిస్తే ఈ ప్రాంత అభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆయన హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, జెడ్పిటిసి సుమలత తదితరులు పాల్గొన్నారు



# రేవంత్ బిజెపిలో చేరడం ఖాయం

**మొదటిపేజీ తరువాయి**

అందుకే నారాయణపేట సభలో సీఎం భయం చూస్తుంటే ఈ గవర్నమెంట్ ఏడాది కూడా ఉండేటట్టు లేదని మనవి చేస్తున్నానని వ్యాఖ్యానించారు. ఎవడు ఎప్పుడు పోయి బీజేపీలో కలుస్తడో.. ముఖ్యమంత్రే జంప్ కొడుతడో.. ఏమైతదో తెలియని పరిస్థితి. సీఎం ఇక్కడ ఒకటి మాట్లాడుతున్నాడు. అక్కడ ఒకటి మాట్లాడుతున్నాడు. ఢల్లీకి పోయి బీజేపీకి ఓటు వేయమని చెబుతుండు. ఏం జరుగుతంది. ఎవరు ఎవరికి బీ టీమ్. ఎవరెవరూ కలిసిపోయారు. ఒక్కసారి ఆలోచన చేయాలి. ఏమరుపాటుగా ఉంటే ఇబ్బంది జరుగుతంది. ఇంకా మోసపోతే డెబ్బతింటం అని కేసీఆర్ పేర్కొన్నారు. ఇకపోతే కాంగ్రెస్ నేతలు అంబేద్కర్‌ను అవమానించారని, నేను కట్టించానని అంబేద్కర్ విగ్రహం దగ్గరికి కాంగ్రెస్ నేతలు వెళ్లలేదని కేసీఆర్ అన్నారు. అంబేద్కర్ విగ్రహం పెట్టాక తొలి జయంతి ఇది అని, అంబేద్కర్‌ను అవమానించిన పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రేవంత్‌కు ఇంటెలిజెన్స్ రిపోర్టు కూడా వచ్చిందని, ఏడాది కూడా ఈ సర్కార్ ఉండేలా కనిపించట్లేదని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే కాంగ్రెస్ నేతల్లో కూడా భయం నెలకొందని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఈ సమావేశంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల రైతుబీమా తరహాలో రూ.5 లక్షల సాయం

**మొదటిపేజీ తరువాయి**

ఈ కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, గల్ఫ్ ఎన్ఆర్ఐ కార్మిక సంఘాల నేతలు హాజరయ్యారు గల్ఫ్ దేశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాలలోని చేస్తున్న తెలంగాణ ప్రవాసీయుల సంక్షేమానికి ఒక ప్రత్యేక వ్యవస్థను నెలకొల్పడానికి తమ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రవాసం అనేది విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని వ్యవహారమని పెర్కొన్నారు. ప్రధాన మంత్రి కార్యాలయంలో విదేశీ మంత్రిత్వ శాఖ వ్యవహారాలను ఎనిమిదేళ్ళ పాటు పరిశీలించిన శేషాద్రి అనే సీనియర్ అధికారి ప్రస్తుతం తన కార్యాలయంలో సేవలందిస్తున్నారని, ప్రవాసీ సంక్షేమ విధానానికి సంబం ధించి ఆయన విధివిధానాలను రూపొందిస్తున్నారని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రవాసీ సంక్షేమానికి సంబంధించి విధివిధానాలను రూపొందించడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన తామే ప్రవాసీయులను అతిథులుగా పిలుస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఒక సీనియర్ ఐఏయస్ అధికారి ఆధ్వర్యంలో ప్రజాభవన్‌లో ప్రవాసీయులకు సహాయం చేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. సెప్టెంబర్ 17 లోపు దీన్ని ఏర్పాటు చేస్తామని కూడా ముఖ్యమంత్రి అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంచుతామని ఆయన తెలిపారు. విదేశాలలో మరణించిన వారికి అయిదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించే విధంగా ఇప్పటికే సూతప్రాయంగా నిర్ణయించామని, అదే విధంగా న్యాయ సహాయం చేసే దిశగా కూడా ప్రణాళిక రూపొందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గమ్య దేశాలకు పత్యేకించి గల్ఫ్ దేశాలకు వెళ్ళక ముందు వారికి వారం రోజుల పాటు పునశ్చరణ తరగతుల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. స్వదేశంలో స్థిరాస్తులను కొనుగోలు చేసి కొంత మంది ప్రవాసీయులు మోసపోతున్నట్లుగా తాము గమనించామని, దీన్ని అరికట్టేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణ జాతీయ స్రవంతిలో గల్ఫ్ ప్రవాసం కీలకమైన అంశమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. స్థానికంగా ఉపాధి లభించినా, లభించకున్నా మెరుగైన జీవన ప్రమాణాల కోసం గల్ఫ్ దేశాలకు ఉపాధి వలసలకు వెళ్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో నినదించిన ఉద్యమ సారథి పదేళ్ళుగా ఒక్కసారి కూడా ప్రవాసీయులపై కన్నెత్తి చూడకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశానికి ఎనలేని ప్రాధాన్యత ఏర్పడిరది. ఈ క్రమంలో సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# లోక్‌సభ ఎన్నికల వేళ రక్తమోడిన అడవి

**మొదటిపేజీ తరువాయి**



నెలరోజుల వ్యవధిలో జరిగిన ఇది ఐదవ ఎన్‌కౌంటర్ కాగా, దాదాపు 10 రోజుల కిందట జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతిచెందారు. కాంకేర్ జిల్లా మావోయిస్టులకు ప్రాబల్యం ఉన్న ప్రాంతం.. లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలీసులు, భద్రతా బలగాలు కలిసి సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.. ఈ క్రమంలో మాడ్ అటవీ ప్రాంతంలో మంగళవారం భీకర కాల్పులు జరిగాయి. పోలీసులపైకి మావోయిస్టులు కాల్పులు జరపడంతో .. వారు కూడా ఎదురు కాల్పులు జరిపారు.. ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని.. ఇప్పటివరకు 10 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో పాటు.. మందుగుండు సామాగ్రి, ఏకే 47, పలు తుపాకులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంటున్నారు. ఈ ఎన్కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు పేర్కొంటున్నారు.. ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతం గత నెలరోజులుగా కాల్పులతో దద్దరిల్లుతోంది. లోక్‌సభ ఎన్నికలు కావడంతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దులో, తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులోనూ ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం ఛత్తీస్ గఢ్ రాష్ట్రం కాంఖేర్ జిల్లాలోని బినగుండ అటవీప్రాంతంలో కాల్పుల మోత మోగింది. పోలీసులకు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో కనీసం 18 మంది మావోయిస్టులు మృతిచెందగా.. పలువురు భద్రతా సిబ్బందికి గాయాలైనట్లు సమాచారం. ఇంకా ఎవరైనా ఉన్నారా అని ఎన్ కౌంటర్ జరిగిన చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ బలగాలు ఛోటెబేటియా పోలీస్ స్టేషన్ పరిధిలోని బినగుండ అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో భద్రతా బలగాలను చూసిన మావోయిస్టులు వారిపై ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. అలర్ట్ అయిన పోలీస్ ఫోర్స్ ఎదురుకాల్పులు జరిపింది. అనంతరం 18 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు బీఎస్ఎఫ్ ఓ ప్రకటనలో తెలిపింది. ఏడు ఏకే సిరీస్ రైఫిల్స్, మూడు లైట్ మేషిన్ గన్స్ ను మావోయిస్టుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కొర్చోలి, లేంద్ర అడవుల్లో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టులు హతమయ్యారు. మరో ఎన్ కౌంటర్ లో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. వారి వద్ద నుంచి ఏకే`47, ఎల్ఎంజీ ఇతరత్రా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

# వివేకా హత్య కేసులో అనవసర ఆరోపణలు

### న్యాయవ్యవస్థపై విశ్వాసం ఉంది : ఎంపి అవినాష్

కడప:

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తన పాత్ర లేదని కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. తనపై అనవసరంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన చెందారు. కడప జిల్లా ఆలంఖాన్‌పల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని చెప్పారు. ఎవరు ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా, నిందారోపణలు మోపినా నిజం నిలకడ మీద తెలుస్తుందన్నారు. తన సోదరీమణులు సునీత, షర్మిలాలు ఏ విధంగా తనపై నిందలు మోపుతారని ప్రశ్నించారు.

# బిఎస్పీలో చేరనున్న మందా

నాగర్‌కర్నూల్:నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథ్ బిఎస్పీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీని వీడనున్నారు. రేపు ఢిల్లీలో బీఎస్పీ అధినేత్రి మాయావతిని మందా జగన్నాథం కలవనున్నారు. బహుజన్ సమాజ్ పార్టీ నుంచి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు.

# బాసర ట్రిప్ ఐటిలో విషాదం

బాసర:

నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీలో విషాదం చోటుచేసుకున్నది. పీయూసీ సెకండియర్ చదువుతున్న అరవింద్ అనే విద్యార్థి హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. సిద్దిపేట జిల్లా బందర్‌పల్లికి చెందిన అరవింద్ ఇంటికి వెళ్లి ఈ నెల 12న తిరిగి వర్సిటీకి వచ్చాడని అధికారులు తెలిపారు. హాజరుశాతం తక్కువగా ఉందని అధికారులు అతడిని పరీక్షకు అనుమతించలేదు. ఇదే విషయమై అతని తల్లిదండ్రులకు ఫోన్ చేసిన అధికారులు.. అతడిని ఇంటికి తీసుకెళ్లాలని చెప్పారు. వారు రాకపోవడంతో విద్యార్థి హాస్టల్‌లోనే ఉన్నాడు. అయితే తోటి విద్యార్థులు పరీక్షకు వెళ్లిన తర్వాత అతడు ఉరివేసుకున్నడాని, ఆ తర్వాత అక్కడికి వచ్చిన విద్యార్థులు గమనించి అధికారులకు సమాచారం అందించారని చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిర్మల్ దవాఖానకు తరలించారు. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులు మే 15 వరకు పూర్తి చేయాలి

## అమ్మ ఆదర్శ కమిటీలు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిది, ఏప్రిల్16( నినాదం న్యూస్):** అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధం చేసి మే 15 నాటికి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. జిల్లా కలె క్టరేట్‌లో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి అమ్మ ఆదర్శ కమిటీలు, పాఠశాల మండల సమాఖ్య సంఘాలు, అధికా రులతో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ మంగళవారం సమీక్షిం చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 516 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశా మన్నారు.,వీటిలో ఇప్పటి వరకు 182 పాఠశాలల్లో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు మాత్రమే సిద్ధం చేశారన్నారు. అమ్మ ఆదర్శ కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి మౌళిక వసతుల కల్పనకు అవసరమైన పనులను వెంటనే గుర్తించాలన్నారు. పనుల గ్రౌండింగ్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా టాయిలెట్లు, త్రాగు నీటి సరఫరా పనులు పూర్తి చేయాలన్నారు. తరగతి గదిలో ఉన్న మైనర్ రిపేర్లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల అభివృద్ధి కోసం రూపొందించిన ప్రతిపాదన లకు సంబంధించి 25 శాతం నిధులు ముందస్తు గా మంజూరు అవుతావున్నారు. పనులు రికార్డ్ చేసిన వారం రోజులలో బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. చెప్పారు. నిధుల పరంగా ఇబ్బంది లేదని సకాలంలో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన ఎలక్ట్రికల్ వస్తువులు, ఇతర చిన్న పనులు వెంటనే పూర్తి చేయాలని, వాటికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తారున్నారు. ప్రతి పాఠశాల వద్ద 25 వేల రూపాయల ఎమర్జెన్సీ ఫండ్ ఉంటుందని, వీటిని అమ్మ ఆదర్శ కమిటీ సభ్యుల తీర్మానం చేసి వినియోగించుకో వచ్చన్నారు. ప్రతి మండలంలో ఉన్న మండల సమాఖ్య సంఘం తమ పరిధిలో ఉన్న పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్షించాలన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా చూడాలన్నారు. ప్రైవేటు పాఠశాల కంటే నైపుణ్యం అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్నా రన్నారు. ప్రైవేట్ కు దీటుగా వసతులు కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో నరేందర్,డీఈవో మాధవి, డీఆర్డీవో రవీందర్, పంచాయ తీరాజ్ ఈఈ గిరీష్ బాబు, జిల్లా మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ సరస్వతి, మండల సమాఖ్య సభ్యులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



SMFG Grihashakti
Naya Aangan. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
**(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)**
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: మేఘ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నెం. 307, న్యూ నెం. 165, పూనమల్లి హై రోడ్, మధురవోయల్, చెన్నై-600095.

స్థిరాస్తి కొరకు స్వాధీనతా నోటీసు [(అనుబంధం-IV) రూల్-8(1)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)**, ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ [నేషనల్ హౌసింగ్ బ్యాంక్ వద్ద రిజిస్టర్ చేయబడి (పూర్తిగా ఆర్‌బిఐ సొంతమైన)] (ఇకపై **"SMHFC"**గా అని రెఫర్ చేయబడుతుంది) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు **(పేర్లు క్రింద తెలుపడమైనది)** జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **భౌతికముగా మరియు లాంఛనము ప్రాయముగా స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **"SMHFC"** వారికి చెందవలసిన క్రింద తెలియజేసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు, రుణ ఖాతా సం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.: 607407510553421 & 607439510964169 1. గుగ్గిళ్ళ ధర్మేంధర్, తండ్రి/భర్త: విశ్వనాథం గుగ్గిళ్ళ 2. గుగ్గిళ్ళ సంధ్య 3. మెస్సర్స్ తేజశ్రీ జ్యువెలరీ అండ్ వర్క్స్ | మొత్తం 154.63 చ॥గ॥లు లేదా 129.88 చ॥మీ॥ల విస్తీర్ణములో 736 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్‌ఏరియాతో నిర్మించబడిన ఆర్‌సిసి మున్సిపల్ కౌన్సిల్ ఇం.నెం. 2-2-80గా గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: సిద్దంశెట్టి మోహన్ యొక్క ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఇం.నెం. 2-2-48లోని దొంతుల విశ్వనాథం యొక్క గృహం మరియు ఇం.నెం. 2-2-6లోని రాపర్తి రాజు యొక్క గృహం, దక్షిణం: ఇం.నెం. 2-2-79లోని సిద్దంశెట్టి పద్మ యొక్క గృహం. | తేది: 15-12-2022 రూ. 27,44,815/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల పదిహేను మాత్రమే) | 12-04-2024 (భౌతికముగా స్వాధీనతా) |
| 2. | రుణ ఖాతా నెం.: 606107510354157 1. ముద్దనగిరి శారద, తండ్రి/భర్త: సుధాకర్ 2. దాసరి ముని స్వామి, తండ్రి: రంగన్న | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (ఇంతకుముందు ఘట్‌కేసర్ మం॥, రంగారెడ్డి జిల్లా), మేడిపల్లి మం॥, బోడుప్పల్ గ్రా॥ & మున్సిపాలిటీ వద్ద సర్వే నెంబరు. 9,10, 76 & 77లోని 36 చ॥గ॥లు లేదా 30.09 చ॥మీ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 6లోని భాగము యావదాస్తి, సరిహద్దులు: తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 5 భాగము, ఉత్తరం: ప్లాట్ నెం. 6 భాగము, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు. | తేది: 23-01-2024 రూ. 6,72,895/- (రూపాయలు ఆరు లక్షల డెబ్బై రెండు వేల ఎనిమిది వందల తొంభై ఐదు మాత్రమే) | 12-04-2024 (లాంఛనప్రాయ స్వాధీనతా) |

సం/-
ప్రదేశం: హైదరాబాద్, కరీంనగర్, తెలంగాణ
తేది: 12.04.2024
అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

## ఓవర్ లోడ్ వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాం

### తాండూర్ లారీ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ ఘని



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లాలో తాండూరు ప్రాంతం నాపరాతి గనులకు, సుద్ద గనులకు అనేక సిమెంట్ పరిశ్రమలకు ఖనిజ సంపదకు నిలయం తాండూర్ నుండి ప్రతినిత్యము లారీలు టిప్పర్లు మరియు ఇతర వాహనాల ద్వారా అధిక సంఖ్యలో వివిధ ప్రాంతాలకు రాకపోకలు కొనసాగుతుంటాయి ముఖ్యంగా పరిశ్రమలకు వెళ్లే పెద్దపెద్ద వాహనాలలో పాసింగ్ కు మించిన ఓవర్ లోడ్ తో వెళ్లడంతో తాండూర్ రహదారులు పూర్తిగా దెబ్బతిని పూడ్చలేని గుంతలుగా ఏర్పడుతున్నాయి రోడ్ల సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు వర్ణనాతీతం ఓవర్ లోడ్ తో ప్రభుత్వ రహదారులకు తీవ్రమైన నష్టం ఏర్పడుతుంది మరియు అధిక ఓవర్ లోడుతో ప్రభుత్వ ఆదానికి కూడా భారీ గండి పడుతుంది. దీంతో ప్రభుత్వానికి అటు రోడ్ల నష్టంతో పాటు ఖనిజ సంపద విషయంలో కూడా ఆర్థికంగా భారీ నష్టం వాటిల్లుతుంది అంతేకాకుండా చుట్టుపక్కల గ్రామాలైన చిన్న చిన్న వాహనాలలో ప్రయాణించే సాధారణ ప్రయాణికులు ప్రమాదాలకు లోనై ప్రాణాలు కోల్పోతున్నారు దీన్ని దృష్టిలో ఉంచుకొని 01/03/ 2024 నుండి తాండూర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఓవర్ లోడు లేకుండా వాహనాలు నడపాలని తీర్మానించడం జరిగింది. అయినప్పటికీ పరిశ్రమల యజమానులు యధావిధిగా ఓవర్ లోడ్ చేస్తూ వారి వైఖరిని మార్చుకోవడం లేదు, వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతంలో ఓవర్ లోడ్ తీసుకుని వెళ్లే వాహనాలపై చట్టరీత్యామైన చర్యలు తీసుకుని కేవలం పాసింగ్ తో మాత్రమే వెళ్లే విధంగా ట్రాన్స్పోర్ట్ యజమానులకు లారీ ఓనర్స్ కు ఫ్యాక్టరీ వారికి హెచ్చరించి మరియు సంబంధిత అధికారులకు ఆజ్ఞలు అమలు చేయాలని తాండూరు డివిజన్లో గల రహదారులు దెబ్బ తినకుండా మరియు సాధారణ ప్రణయంకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకుంటున్నారు. సంబంధిత శాఖల అధికారులు ఈ యొక్క విషయం పైన స్పందించి ప్రభుత్వ నియమాలు పాటించని పరిశ్రమల పైన చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను కోరుకుంటున్నామని తెలిపారు. లారీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శివకుమార్, జహంగీర్, అదంఖాన్, సోఫీ, మహమూద్, జబ్బర్, ఆజంఖాన్, ఖాదర్, షాహిద్ లు మాట్లాడుతు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి న్యాయం చేయాలని కోరుకున్నారు.

### నామినేషన్ల ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు

# పగడ్బందీ చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్


**నినాదం ఖమ్మం ప్రతినిధి, ఖమ్మం, ఏప్రిల్ 16:** నామినేషన్ల ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం రిటర్నింగ్ అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, నూతన కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో పరిశీలించాల్సిన పత్రాలు, అభ్యర్థులకు అందించాల్సిన సూచనలు, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు, తదితర అంశాలను ఆయన అధికారులకు వివరించారు. లోక్ సభ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి ఒకరోజు ముందు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాలని, స్క్రూటినీ ప్రారంభం కంటే ముందే అఫిడవిట్ కరెక్షన్స్, డిపాజిట్ సొమ్ము, కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. స్క్రూటినీ కంటే ఒకరోజు ముందే అభ్యర్థి ప్రతిజ్ఞ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ఫారం 2ఏ, అఫిడవిట్ ఫారం 26 ద్వారా సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థుల ప్రతిపాదకులు తప్పనిసరిగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఓటర్లుగా ఉండాలని, అభ్యర్థి వయసు, కులం వివరాలు నామినేషన్ పేపర్ పై నమోదు చేయాలని, రాజకీయ పార్టీల తరపున నమోదు చేసే అభ్యర్థులు వారి డిక్లరేషన్ ఫారం సమర్పించాలని ఆయన అన్నారు. అభ్యర్థి అఫిడవిట్ ఫారం 26 లో పార్టీ పేరు, పార్లమెంటరీ నియోజకవర్గం పేరు, రాష్ట్రం పేరు, ఓటరు జాబితాలో పార్ట్, క్రమ సంఖ్య వివరాలు, పెండింగ్ క్రిమినల్ కేసులు వివరాలు, ఆస్తులు వివరాలు, అప్పుల వివరాలు, వృత్తి, విద్యార్హతలు, మొదలగు అన్ని వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థి దాఖలు చేసిన అఫిడవిట్లో ప్రతి పేజీ పై అభ్యర్థి సంతకం చేసి ఉండాలని, అఫిడవిట్ నోటరీ చేయాలని లేదా కమీషనర్/ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు ప్రమాణం చేయాలని, అభ్యర్థి ఫోటో సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ తీసుకోవాలని అన్నారు. నామినేషన్ తీసుకున్న తర్వాత రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అఫిడవిట్ లో అన్ని కాలంలు నింపి ఉన్నాయా, ధృవీకరించిన ఓటరు జాబితా కాపీ (అభ్యర్థి ఇతర నియోజకవర్గ ఓటర్ అయితే), ఫారం ఏ, ఫారం బీ , కుల ధ్రువీకరణ పత్రం , డిపాజిట్, ప్రతిజ్ఞ అంశాలను పరిశీలించి చెక్ లిస్ట్ జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు, ఎటువంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టంగా



నామినేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలని, నామినేషన్ ప్రక్రియ లో పని చేస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశాన్ని శ్రద్ధతో పరిశీలించాలని, నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. నామినేషన్ దాఖలుకు అభ్యర్థులని రిటర్నింగ్ అధికారి ఛాంబర్ కు పంపడంలో, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించాలని, బందోబస్తు విషయంలో అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టండి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 నినాదం న్యూస్:** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించాలని సం బంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశిం చారు. రోడ్డు ప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎస్పీ గత మూడు సంవత్సరాలుగా సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమా దాలు ఎక్కువ జరుగుతున్న 16 బ్లాక్ స్పాట్స్ ను ఆర్అండ్‌బి, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్య వేక్షించి ప్రమాదాలు జరగడానికి కారణాలను తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్సలు అందించేందుకు వీలుగా అంబులెన్స్ సౌకర్యం, పరిసర ప్రాంతాల్లోని దవఖానాల్లో సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన వారిపై నిఘాను పెంచాలని, అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు అయినట్లయితే కేసులు నమోదు చేసి వారి లైసెన్స్ ను తప్పనిసరిగా రద్దు చేసేలా ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా రోడ్ల పక్కన ఉన్న బెల్ట్ షాపులను గుర్తించి వాటిని వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్, రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివిధ వాహనాల తో పాటు పాఠశాలల్లో అద్దెకు తీసుకొని నడిపిస్తున్న బస్సుల ఫిట్నెస్, డ్రైవర్ లైసెన్సులను తనిఖీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణ, మున్సిపల్ కేంద్రాల్లో పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం కారణంగా ప్రజలు అసౌకర్యానికి గురి అవుతున్నారని, పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ నిమిత్తం స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సమర్పించినట్లయితే పాలపరమైన మంజూరు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కూడళ్ళల్లో సీసీ కెమెరాలు, సూచిక బోర్డుల ఏర్పాటుకు కావలసిన నిధులకై ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. రహదారుల్లో బ్రిడ్జిలను గుర్తించే విధంగా రేడియంతో కూడిన సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, బ్లింకర్స్ వంటివి ఎప్పటికప్పుడు సరి చూసుకున్నట్లయితే కొద్ది మేరకైనా ప్రమాదాలు నివారించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. రోడ్ల పైన రైతులు తాము పండించిన పంటలను నూర్పిల్లు (కల్లాలు) చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇట్టి ప్రమాదాలపై కూడా రైతుల్లో అవగాహన కల్పించి కల్లాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలి అధికారులకు సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రోడ్ల మరమ్మతులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి ఇఇ లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, ఇంజనీర్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### గేట్లు ఎత్తిన అంటే... ఎత్తాల్సింది పార్టీ గేట్లు కాదు..

# ప్రాజెక్టుల గేట్లు ఎత్తాలి

- రాష్ట్రంలో నీటి సమస్య, కరెంట్ సమస్యలు షురూ
- ఇస్తానన్న హామీలు వాయిదాలు వేసుకుంటూ వస్తున్నారు
- దేవరకొండ సభలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**నల్గొండ బ్యూరో, (నినాదం న్యూస్) :** గేట్లు ఎత్తిన అంటే... ఎత్తాల్సింది పార్టీ గేట్లు కాదు. ప్రాజెక్టుల గేట్లు ఎత్తాలని మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం దేవరకొండలో మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆరెస్ నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ అసెంబ్లీ లో అన్ని అబద్ధాలు చెప్పారు. దీనికి ధీటుగా సమాధానం ఇచ్చామన్నారు. కేయర్ ఎంబీ కి కృష్ణ నది ని అప్పజెప్పారు. దీని వల్ల నష్టం వస్తుందని మొత్తుకున్నం. తెలంగాణ కాంగ్రెస్ వచ్చిన నాటి నుంచి కృష్ణా నదిని కేంద్రం చేతిలో పెట్టారు.కెసిఆర్ నల్లగొండ మీటింగ్ కు వచ్చి గర్జిస్తే.మళ్ళా మనమే ఉంచుకుందాం అని అసెంబ్లీలో తీర్మానం పెట్టారు.ఇక సాగునీళ్లు ఇవ్వకపోతే రైతులు కెసిఆర్ దగ్గరకు వచ్చారు. కెసిఆర్ బయటకు వచ్చారు... వంద రోజుల్లోనే 200 మంది రైతులు చనిపోయారని బాధ పడ్డారు.ఎండిన పొలాల్ని కేసీఆర్ స్వయంగా చూసారు. వాళ్ళ భాధలు విన్నారు. రైతుల అక్రనందన మేరకు ఎకరాకు 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ధాన్యానికి 500/- బోనస్ ఇవ్వాలని కోరారు.చనిపోయిన రైతు కుటుంబాల్ని ఆదుకోవాలని కోరారు. అవసరం అయితే ఎన్నికల కమిషన్ కు లేఖ రాయండి.మేం సహకరిస్తామని చెప్పారు. పట్టలేదు.చనిపోయిన రైతుల వివరాలు సీఎం అడిగితే కేసీఆర్ నాలుగు గంటల్లోనే పంపారు. కానీ దానిపై స్పందించక పోగా కెసిఆర్ పై దూషణ మొదలుపెట్టారు. రైతుల గురుంచి. మాట్లాడితే కెసిఆర్ లాగు ఊడ గొడతాడు అట... ఇదా సీఎం మాట్లాడే మాటలు. ఇక కెసిఆర్ కరీంనగర్ వెళ్తా అంటే... కాళేశ్వరం నీళ్లు ఇవ్వక తప్పలేదు.కాళేశ్వరం లేనే లేదన్న కాంగ్రెస్ నేతలు ఎలా నీళ్లు ఇచ్చారు.సాగర్ లోనూ నీళ్లు ఉన్న ప్రభుత్వం పట్టించుకోలేదు.గతంలోనూ ఇట్లనే పరిస్థితి వస్తే మంచి నీళ్లు పేరుతో నీటిని విడుదల చేసి మూడు లక్షల ఎకరాల పంటను కాపాడిన చరిత్ర కెసిఆర్ ది అని అన్నారు. కానీ ఈ మధ్య కూడా పాలేరుకు నీళ్లు పోతున్నా జిల్లాలో రైతులకు నీళ్లు ఇవ్వలేని రండలు కాంగ్రెస్ నేతలు.జేబుదొంగలు సీఎం, మంత్రులు అయితే ఇట్లనే ఉంటది.పాలన చేతకాక కేసుల పేరుతో కాలయాపన చేస్తున్నారు.ఉత్త ముచ్చట్లతో ప్రజా సమస్యలనూ పక్కదారి పట్టిస్తున్నారు.ఎన్ని కేసులు పెట్టినా కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేరు.తెలంగాణ ప్రజల గురుంచే కెసిఆర్ ఎప్పుడు ఆలోచించారు.ఎపుడైనా మనం ఇతరుల్ని వేధించామా ఆలోచించాలి.గతంలో ఈ జిల్లాలో గొడవలు నిత్యకృత్యం కానీ పదెండ్లల్లో మేము అభివృద్ధి గురుంచే ఆలోచించాము.ఉద్యమకాలంలో మన ఉద్యమకారుల ఫోన్లు ట్యాప్ చేసిన చరిత్ర కాంగ్రెస్ వాళ్లదే. నాది కూడా ట్యాప్ చేశారు.ఫోన్ ట్యాప్ నూ మొదలుపెట్టిన వాళ్ళ నుంచి పట్టుకు రండి. చంద్రబాబు నుంచి మొదలుపెట్టాలి. ఇప్పటి వరకు ఎవరైనా ఫోన్ ట్యాపింగ్ పై పిర్యాదు చేసారా అని ప్రశ్నించారు.కేవలం ఆంధ్ర మీడియానూ గుపిట్లో చేతిలో పెట్టుకుని అడ్డమైన రాతలు రాయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే వాటిని వెలుగులోకి రానివ్వడం లేదు.ఇక జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నింటిలో తానే అంటాడు. ఇంతకు ముందు రేవంత్ రెడ్డి 25 కోట్లు పెట్టి పీసీసీ కొనుకున్నాడు అన్నడు. ఇపుడేమో అందరి కంటే ముందు తానే మంత్రి పదవి కాపాడుకునేందుకు రేవంత్ ఇంటి ముందు పడిగాపులు కాస్తున్నాడు.ఈ మధ్య మిర్యాలగూడకు వచ్చిన కోమటిరెడ్డి ఫోన్ లో మాద్దతు ధర ఇవ్వన్ని మిల్లును సీజ్ చేయమని కలెక్టర్ కు చెప్పాడు. కానీ ఆయన అటువెళ్లిన వెంటనే ఇంకో వంద ధర తగ్గిందన్నారు.మిలర్ల నుంచి 100 కోట్ల వరకు ఢిల్లీ కి కప్పం కట్టెందుకు వసూలు చేసి రైతులకు టోకరా వేస్తున్నారు. రైతులను గాలికి వదిలేసారు. వడ్లు కొంటలేరు.ఎన్నికల ముందు ఇపుడు ఇవ్వనోడు. తర్వాత ఇస్తాడా. ఆలోచించాలన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు నాలుగు వేలు ఇస్తానని తపించుకుంటున్నారు. విద్యార్థులకు యువ వికాసం పేరుతూ 5 లక్షల బ్యాంకు గ్యారంటీ కార్డు ఇస్తామని చెప్పి... ఇప్పటికి ఇవ్వలేదు. కాలేజీకి వెళ్లే ప్రతీ గర్ల్స్ స్టూడెంట్స్ కి ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామన్నారు. ఎటూ పోయింది



స్కూటీ అని ప్రశ్నించారు.వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని. మాట తప్పారు.కాంగ్రెస్ మోసాలపై పార్లమెంట్ ఎన్నికల ఓటుతో దెబ్బ కొట్టాలి. కాంగ్రెస్ మోసాలపై ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలి. ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బిఆరెస్ కు ఓటు వేయాలని ప్రజలకు చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నే శ్రీరామ రక్ష.కెసిఆర్ తోనే రాష్ట్ర ప్రజలు, రైతులు సుభిక్షముగా ఉంటారు. అందుకే ఎన్నికల్లో బిఆరెస్ గెలుపు కోసం కృషి చేద్దామన్నారు.బిఆరెస్ నల్గొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు బిడ్డ గా మీ ముందుకు వస్తున్నా,మంత్రి బిడ్డ అటువైపు ఉన్నారు. రైతుబిడ్డ కెసిఆర్ సీఎం అయితే ఎం చేసాడో ఆలోచించాలి. అలాగే నేను కూడా మీ అందరికి సేవకుడిగా పని చేస్తా. మీరు వేసే ప్రతీ ఓటు కెసిఆర్ కు వేసినట్లే. పత్తి పంటకు గిట్టుబాటు ధర కోసం పోరాటం. నక్కలగండి, డిండి ఎత్తిపోతల కొరకు, గిరిజన యూనివర్సిటీ కోసం, రైల్వే లైన్ కోసం కృషి చేస్తానన్నారు .రేవంత్ రెడ్డి వంద రోజుల్లో ఏమీ చేసాడు.. ఆరు గ్యారంటీల కోసం ప్రభుత్వం పై కొట్లాడుతా. ఉపాధి హామీ పథకన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసేందుకు కృషి చేస్తా. ప్రతీ మండలానికి 100 పడకల అస్పత్రికి కోసం కృషి చేస్తా. నా సొంత వూరిలో నా భూమిని ఫ్రీ గా కౌలుకు ఇస్తున్నానన్నారు.సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, కంచర్ల భూపాల్ రెడ్డి, బిఆరెస్ నేత ఒంటెద్దు నరసింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాలు, కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్ లకు సంబంధించి సంక్షేమ సంఘాలు, కులసంఘాల ఆత్మీయ సమావేశం కల్పనా సొసైటీలోని గుజరాతి కమ్యూనిటీ హాల్, సుచిత్ర టి ఎన్ ఆర్ గార్డెన్ లలో వేరు వేరుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన మల్కాజ్గిరి అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కుల సంఘాలు,సంక్షేమ సంఘాలను శ్రీశైలం గౌడ్ కోరారు. మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, ఇప్పటి వరకు బీఆర్ఎస్, బీజేపీ లు ఇక్కడ గెలవలేదని, ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పలువురు నాయకులు బీజేపీ నుండి కాంగ్రెస్‌లో చేరగా, వారికి సునీతా మహేందర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్, నియోజకవర్గ కోఆర్డినేటర్ బండ్రు శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శిలు నర్సారెడ్డి భూపతి రెడ్డి, కందాడి జోష్ణ శివారెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మీ, డివిజన్ అధ్యక్షులు, ఇంచార్జులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు


నినాదం

# సంపాదకీయం

## దేశ సమస్యలపై స్పష్టమైన హామీ ఏదీ ?

దేశంలో మళ్లీ తమదే అధికారం అని బిజెపి ఘంటాపథంగా చెబుతోంది. ఎన్‌డిఎ 400 సీట్లు సాధిస్తుందన్న ధీమాలో ఉంది. కాంగ్రెస్ తమకు పోటీ కాదని, ఇండియా కూటమికి ప్రజల అండలేదని ప్రచారం చేసు కుంటోంది. ఈ క్రమంలో బిజెపి పదేళ్ల పాలనను గీటురాయిగా తీసుకుంటే..అనేక విషయాలు చర్చించాల్సి ఉంటుంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తు న్నారు. నోట్ల రద్దు కారణంగా సామాన్యులు పడ్డ ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. నిరుద్యోగం చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కే స్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహ సంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచే స్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి చిహ్నమా అన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్‌కు ఇదంతా నిదర్శనంగా చూడాలి. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెస లుబాటు లేదు. ఈ క్రమంలో బిజెపి ప్రకటించిన మేనిఫెస్టోలో ఈ అంశాలేవీ చర్చిం చలేదు. సరికదా స్పృశించలేదు. దేశంలో రైతులు కీలకమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. దీంతో ఈ వర్గాన్ని ఆకట్టుకునేందుకు రెండు పార్టీలు ప్రయత్నించాయి. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడిరచడంతో పాటు.. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను బలోపేతం చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరపెంచుతామని తెలిపింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. వ్యవసాయ ఫైనాన్స్‌పై శాశ్వత కమిషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. కానీ రెండు పార్టీలు ఈ రంగంపై పెద్దగా విశ్లేషణ చేయడం లేదు. మహిళా సాధికారత సాధించే దిశగా గ్రామీణ మహిళలను లక్షాదికారులు చేసేందుకు చర్యలు తీసుకుం టామని తెలిపింది. అలాగే మహిళల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని బీజేపీ మేనిఫెస్టోలో తెలిపింది.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేదింటి మహిళకు షరతులు లేకుండా ఏడాదికి లక్ష రూపాయిలు నేరుగా ఖాతాల్లో జమచేస్తామని తెలిపింది. 2025 నుంచి మహిళలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు. ప్రతి జిల్లాలో కనీసం ఒక సావిత్రీబాయి ఫూలే హాస్టల్‌తో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని తెలిపింది. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కోసం రూ. 25 లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందిస్తామిన కాంగ్రెస్ తెలిపింది. . ఇలాగే వెళితే దేశంలో సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వాళ్లు బతకడం కష్టం కాగలదు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారేలా ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయి. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈనెల 19న తొలి విడత పోలింగ్ జరగనుంది. ఏడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. గెలుపు కోసం రాజకీయ పార్టీలు వ్యూహాలను సిద్ధం చేశాయి. ముందు ప్రజలను ఆకర్షించేందుకు మేనిఫెస్టోలతో అన్ని పార్టీలు సిద్దం అయ్యాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీలు తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. తమను గెలిపిస్తే ఏం చేస్తామో ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ 'న్యాయ్ పత్ర్ ' పేరుతో బీజేపీ 'సంకల్ప్ పత్ర్' పేరుతో ఎన్నికల ప్రణాళికను విడుదల చేశాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్, బీజేపీ తమ తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. మోదీ గ్యారెంటీ క్యాప్షన్‌తో బీజేపీ సంకల్ప్ పత్ర్ విడుదల చేయగా.. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ న్యాయ పత్ర్‌ను రూపొందించింది. ఓ రకంగా చెప్పాలంటే రెండు పార్టీలు యువతను ఆకర్షించే ప్రయత్నం చేశాయి. ఎందుకంటే యువ ఓటర్ల సంఖ్య దేశంలో గణనీయంగా పెరిగింది. బీజేపీ తన మేనిఫెస్టోలో పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్స హించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపింది. కానీ పదేళ్ల పాలనా కాలంలో ఉద్యోగాల కల్పన అన్నది లేకుండా పోయింది. ప్రచారాడంబరం తప్ప ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడుతోంది. ఉన్నత చదువులు చదివినా కొలువులు కానరావడం లేదు. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి మరోమారు యువతను మోసం చేసే ప్రయత్నం చేసింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాల పరిమితిని పెంచుతామని కూడా పేర్కొంది. కానీ ప్రభుత్వ ఉద్యోగాల కల్పనపై స్పష్టమైన హామీని ప్రకటించలేదు. అయితే ఇందుకు భిన్నంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి యువ న్యాయ్ కార్యక్రమం అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. అధికారంలో ఉన్న బిజెపి మాత్రం ప్రభుత్వ ఖాళీల భర్తీకి ముందుకు రాలేదు. రెండు పార్టీలు అన్నివర్గాలను ఆకట్టుకునే విధంగా తమ మేనిఫెస్టోలో పథకాలను పొందుపర్చాయి. కానీ సమస్యలను పరిష్కరించే చిత్తశుద్ధి ఈ రెండు పార్టీలకు లేదని గతంలో వీరి పాలనా కాలం తీరు చూస్తే అర్థం చేసుకోవచ్చు

## కాంగ్రెస్‌లో హిందుత్వ ఎజెండా



### హిందుత్వకు అనుకూలమన్న భరోసా

### రాహుల్,ప్రియాంకలు హిందుత్వ అనుకూల ధోరణి

**న్యూఢిల్లీ:**
త్వరలో జరిగే కొన్ని రాష్ట్రాల ఎన్నికలతో పాటు, 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీని హిందుత్వ అను కూలవాదిగా సిద్ధం చేయాలని కాంగ్రెస్ ప్లాన్ వేస్తోంది. మోడీని ఢీకొనాలంటే అధికశాంత ఉన్న హిందువుల ఓట్లు ఆకట్టుకోవాలి. అందుకే ఇటీవల హిందూ అనుకూల విషయాల్లో కొంత సానుకూలంగా వ్యవహరి స్తున్నారు. రాహుల్ హిందుత్వవాది అనిపిం చుకోవాలని పక్కాగా ప్లాన్ వేసినట్లు కాంగ్రెస్ నేతల ద్వారా వెల్లడవుతోంది. ఆలయాలకు వెళ్లడం, పూజలు చేయడం పెద్దపెద్ద బొట్లు పెట్టుకోవడం వంటివన్నీ అన్నా చెల్లెళ్లు చేస్తున్నారు. ఇటీవల ఫలితాలను బేరీజు వేసు కున్నాక కొంత హిందుత్వ విషయంలో రాహుల్ కూడా ఆలోచన చేస్తున్నట్లుగా క్షేత్ర స్థాయికి సమాచారం చేరవేస్తున్నారు. బిజెపిని ఢీకొని అధికారంలోకి రావాలంటే జాతరల్లో ఓట్లను పట్టాలని చూస్తున్నారు. హిందుత్వ ఓట్లు నిజంగానే గంపగుత్తగా బిజెపికి పడివుంటే ఈ దేశంలో కాంగ్రెస్ అధికా రంలో ఉండేది కాదు. కానీ ముస్లిం సంతుష్టీ కరణపై మాత్రం హిందువుల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ హయాంలో అనేక సందర్భాల్లో ముస్లింల కోసం గీతదాటింది. ఎన్నికల సంవత్సరం ప్రారంభం కావడంతో నేపథ్యంలో బిజెపిని మించి హిందుత్వాన్ని ప్రదర్శించాలని కాంగ్రెస్‌లోని ఓ వర్గం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే రాహుల్‌ను మోడీని మించిన హిందుత్వవాదిగా తయారు చేయాలని చూస్తున్నారు. ఇదిసానుకూల ఫలితం ఇస్తుందా లేదా అన్నది చూడాలి. నిజానికి దేశానికి ఇప్పుడు ఏం కావాలి... మనం ఏం తప్పులు చేశాం... ఏం చేయలేక పోయాం... గతంలో పదేళ్ల ప్రజలు అధికారం కట్టబెడితే ఎందుకు దేశాన్ని సక్రమంగా పాలించలేక పోయాం అన్న ఆత్మ పరిశీలనతో ముందుకు వెళితే తప్ప కాంగ్రెస్ మనుగడ సాధించడం కష్టం. కేవలం గుళ్లూ గోపురాలు తిరిగితే ప్రజలు ఓట్లు వేస్తారను కుంటే పొరపాటు. అలా అనుకుంటే దివంగత పివి నరసింహారావు హయాంలో అయోధ్యలో వివాదాస్పద మసీదు కూల్చివేత తరవాత కాంగ్రెస్ ఓటమి పాలయ్యింది. హిందువులు ఈ విషయంలో పివిని ఆదర్శంగా తీసుకుని, హిందువులకు అతనే ప్రతినిధి అని అనుకుని ఉంటే భారీ మెజార్టీతో మళ్లీ గెలిపించే వారు. కానీ అలా జరగలేదు. దేశంలో బీజేపీ క్రమక్రమంగా ఎదుగుతున్న వైనాన్ని మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గమనించినందువల్లనే బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో ఉదాసీనతతో వ్యవ హరించారని, ఆయన వల్లే మైనారిటీలు దూరం అయ్యారని కాంగ్రెస్‌లో ఒక వర్గం ఆనాడు భావించింది. అందుకే తరవాత పివిని దూరం పెడుతూ వచ్చారు. అర్జున్ సింగ్ వంటి నేతలు పి.వి. నరసింహారావు అనుసరించిన హిందూత్వ విధానాలపై లేఖాస్త్రాలు సంధించి ఇరుకున పెడుతూ ఉండేవారు. మాధవరావు సింధియా, చిదంబరం తదితర నేతలు పివిని తక్కువ చేసి చూశారు. పి.వి. హయాంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉన్న గాడ్గిల్ కాంగ్రెస్ రోజురోజుకూ క్షీణించిపోవడానికి కారణం ముస్లింలను బుజ్జగించే ప్రయత్నాలు చేయడ మేనని చెప్పేవారు. సోనియా హాయంలో రెండు పర్యాయాలు అధికారం అనుభవిం చాక ఇంతగా దిగజారి పోవడం ఇదే ప్రథమం. అందుకే కొందరు రాహుల్‌ను హిందూ ప్రతినిధిగా ప్రజలు గుర్తించేలా చేయాలని తపాత్రయపడుతున్నట్లుగా ఉంది. సోనియా స్వతహాగా క్రిష్టియన్ కావడం, విదేశీ వనిత కావడం వల్ల ఇంతకాలం ఆమె హిందుత్వను అంగీకరించి ఉండకపోయి ఉంటారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది.. ఏం చేయలేక పోయాం అన్న సిద్దాంతాన్ని పక్కన పెట్టి ముందుకు వెళ్లడం అన్నది సైద్దాంతిక దిగజారుడు తనంగానే




చూడాలి. 2014లో నరేంద్ర మోదీ హయాంలో బీజేపీ ప్రభంజనం వీచిన తర్వాత నుంచీ కాంగ్రెస్‌లో ఈ మేరకు అంత ర్మథనం ప్రారంభమైనట్లు సంకేతాలు కనప డుతున్నాయి. అప్పటివరకూ మైనారిటీల మద్దతు పొందేందుకు ఎటువంటి చర్యకైనా పూనుకునే దిగ్విజయ్ సింగ్ వంటి కాంగ్రెస్ నేతల వల్ల తమకు నష్టమే కాని లాభం లేదని కాంగ్రెస్ అధిష్ఠానం భావించే స్థితికి చేరుకుంది. ఈ క్రమంలో ఇటీవల మేనిఫెస్టో కూడా ఆకర్శణీయంగా తయారు చేశారు.

## మోడీ హయాంలో నిరుద్యోగ భారతం.!

### ఉద్యోగా,ఉపాధి రంగాలపై వేటు

### స్వయం సమృద్ధికి అవకాశాలు మృగ్యం

**న్యూఢిల్లీ:**
గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తుడుము కోవడం బిజెపికి అలవాటుగా మారింది. సత్యాలను కూడా అంగీకరిం చలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీ యాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అల వాటుగా చేసుకుంది. ఎందుకంటే విలువలు కలిగిన నేతలను పార్టీలో దూరంగా పెట్టారు. కనీసం వారికి మర్యాద ఇచ్చి మాట్లాడే స్థితిలో కూడా లేరు. అందుకే పార్టీలో అన్నీ అవలక్ష ణాలు చోటుచేసుకున్నాయి. కేవంల ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగు తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ ప్రజల ఉసురు పోసు కుంటున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం 45 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడి స్తోంది. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించు కునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమ స్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్ప డంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివ రించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. పెద్దనోట్ల రద్దు నిర్ణయం లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పలు చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు,



ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండిరచిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ది గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరు ద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపు తున్నాయి. తీవ్రమైన ఉపాధి లేమి ఎన్నికల్లో మోదీ విజయావకాశాలను దెబ్బతీస్తుందన్నది చాలామంది అంచనాలు వేశారు. అయితే మోడీ మేనేజ్‌మెంట్‌తో ఎన్నికల్లో గెలవడంతో ఇక తమకు తిరుగులేదన్న ధోరణిలో ఉన్నారు. ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారను కోవడం అవివేకం. నల్లధ నాన్ని తవ్వితీయడమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. అధికారంలోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధి కారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్బర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతు న్నారు. గత 45 ఏళ్ళ కాలంలో ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ ఓ క్రూరమైన జోక్‌గా మిగిలిపోయిందని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉంది.

## సత్యమే రామాయణ విశిష్ఠత

### లక్షల ఏళ్లయినా చెదరని సత్యనిష్ట



లోకంలో సత్యమే భగవత్ స్వరూపం. ఆ భగవంతుడే రామచంద్రుడి రూపంలో భూమ్మీద అవతరించాడు. ఆయన ఆచరణంతా సత్యమే. ఆయన ఆయుధమూ సత్యమే. అందుకే లక్షల ఏళ్లయినా రామాయణం చెక్కు చెదరలేదు.రామాయణ కథకు ఇంతటి ప్రాచుర్యం ఎందుకొచ్చిందంటే అది సత్యానికి ఉన్న ప్రాధాన్యం వల్లనే అని గుర్తించాలి. అది ఎలా సత్యమైంది అనంటే దానికి సాక్షి పురుషోత్తముడైన శ్రీరామ చంద్రుడే. రామాయణ అవతరణ విశేషాలను పరిశీలిస్తే ఈ విషయాలన్నీ అవగతమవుతాయి. సంపదలన్నీ సత్యం మీదనే ఆధారపడి ఉంటాయి. అన్నింటికీ సత్యమే ఆధారం. సత్యంకంటే శ్రేష్ఠమైనది సృష్టిలో ఇంకొకటి ఏదీ లేదు. వేదవేదాంగాలు, సకల శాస్త్రాలు సత్యం మీదనే ఆధారపడి ఉన్నాయి. లోకమంతా సత్యాన్ని ఆశ్రయించి ఉంటుంది. రుషులు, దేవతలు శ్రేష్ఠమైనది సత్యమేనని భావిస్తూ సత్యాన్ని అనుసరిస్తుంటారు. అందుకే లోకంలోని సత్యవాదులు మాత్రమే భగవంతుడి నిలయమైన పరంధామానికి చేరుతుంటారు. శ్రీరామచంద్రుడు రూపుదాల్చిన సత్యస్వరూపుడు అని రామాయణం ప్రతిపాదిస్తుంది. ఆ స్వామి తన తండ్రిని సత్య సంధుడిగా చేయటమే తన ముఖ్యకర్తవ్యమని రామాయణంలో వివరించి చెప్పాడు. సత్యలోకప్రభువు, స్వయంభువు అయిన బ్రహ్మదేవుడు స్వయంగా వాల్మీకి మహర్షికి సాక్షాత్కరించి రామాయణాన్ని రచించమని ప్రేరేపించాడు. అంతేకాదు శ్రీరామ చరిత విశేషాలన్నీ వాల్మీకి మహర్షికి సహజంగానే స్ఫురిస్తూ ఉంటాయని ఆ మహర్షికి వరాన్ని కూడా ఇచ్చాడు. ఆ వర ప్రభావంతో రామచరితమంతా స్పష్టంగా వాల్మీకి కళ్లముందు కనిపించింది.

## హనుమత్ జయంతిపై సందేహాలు

**కొండగట్టు :**
హనుమజ్జయంతి చైత్రంలోనా, వైశాఖంలోనా.. ఎప్పుడు చేసుకోవాలనే అనుమానం చాలామందిలో కలుగుతుంది. అలాంటి వారు ఈ కథనం చదివితే సందేహాన్ని నివృత్తి చేసుకోవచ్చు. పరాశర సంహిత అనే గ్రంథం ప్రకారం ఆంజనేయుడు వైశాఖ బహుళ దశమి, శనివారం జన్మించాడట. కనుక అదే రోజున హనుమజ్జయంతి చేసుకోవాలి. అయితే కొన్ని ఐతిహ్యాల ప్రకారం చైత్ర పౌర్ణమి నాడు నికుంభుడు తదిరత రాక్షసులను సంహరించి హనుమంతుడు విజయం సాధించినట్లు కనిపిస్తుంది.ఈ కారణంగా ఈరోజు హనుమద్ విజయోత్సవం చేసుకునే సంప్రదాయం కొన్ని చోట్ల ఉంది. దీన్ని ఉత్తరాదిలో హనుమజ్జయంతిగా చేసుకుంటారని పండితులు సూచిస్తున్నారు. అలాగే చైత్ర పూర్ణిమ నాడు హనుమంతుని జయంతి జరుపుకుంటారు. చైత్ర పూర్ణిమ నుంచి 41 రోజుల పాటు ఆంజనేయునికి దీక్ష చేస్తారు. ఈ దీక్ష చివరి రోజున మళ్లీ హనుమజ్జయంతి చేసుకుంటారు.ఈ 41 రోజులు తెలుగు ప్రజలు ఆంజనేయునికి ఉత్సవాలను జరుపుతారు. వైశాఖ బహుళ దశమి నాడు దీక్షా విరమణ చేసి.. వైభవంగా పూజలు నిర్వహిస్తారు. ఈ రోజున హనుమాన్ చాలీసా, హనుమద్దండకం ఇతర శ్లోకాలతో స్వామిని స్తుతిస్తే అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయని అంటారు.

## శ్రీరామనవమి సర్వ శ్రేయస్కరం

(ఆధ్యాత్మిక చింతన )

### ఊరూరా ఏటా కళ్యాణోత్సవాలు

శ్రీరామనవమి పండుగ రోజే సీతారామ కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. భద్రాచలంలో ప్రత్యేకంగా కళ్యాణం జరగడం ఆనవాయితీగా వస్తోంది. కడప జిల్లా ఒంటిమిట్ట, రామతీర్థంలో కూడా కళ్యాణాలు జరుగబోతున్నాయి. శ్రీరామనవమి తొమ్మిది రోజుల పండుగగా కొందరు జరుపుకొంటారు. కొంతమంది పాడ్యమి నుంచి శ్రీరామనవమి వరకూ మరికొంతమంది శ్రీరామనవమి నుంచి వరుసగా తొమ్మిది రోజులు జరపటం కూడా కనిపిస్తుంది. నవమి ఉత్సవాల సందర్భంగా పెద్ద పెద్ద పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రబద్ధంగా జరిపించి ఎంతో వైభవంగా అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను పట్టణాలు, నగరాలలో, పల్లెల్లో కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. విధితో నిర్వహించుకోడానికి ముందుగా సీతారామ లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల విగ్రహాలను కానీ పటాన్ని కానీ పెట్టి పూజ చేయాలి. కొంతమంది హనుమత్ సమేతుడుగా సీతామాతతో ఉన్న శ్రీరామచంద్రమూర్తిని పూజిస్తుంటారు. పూజా ప్రదేశంలో పసుపు రాసిన పీట వేసి దాని మీద ముగ్గుదిద్ది, కుంకుమతో అలంకరించి ఆ పీట మధ్య భాగంలో చందనంతో అష్టదళ పద్మాన్ని వేయాలి. దానిమీద ఒక నూతన వస్త్రాన్ని పరిచి ఆ వస్త్రం మీద బియ్యం నలుచదరంగా ఉండేలాగా అంగుళం మందంలో పోయాలి. ఆ బియ్యం మధ్యలో ఒక కలశాన్ని పెట్టి దాని మీద కొబ్బరికాయను, ఆ కొబ్బరికాయకు ఎర్రటి వస్త్రాన్ని కిరీటంలో అమర్చాలి. కలశానికి పసుపు, కుంకుమ, చందనంతో చుట్టూ పెట్టి అలంకరించాలి. ఆ కలశంలో మామిడి ఆకులు వేయాలి. కలశానికి గంథంతోనూ, పూలు, అక్షతలతోనూ పూజ చేసి కలశం చుట్టూ అష్టదిక్పాలకులను, నవగ్రహాలను, అధిదేవత, ప్రత్యధి దేవత సహితంగా ఆవాహన చేసి మండపారాధన చేయాలి. ఈ పూజా మండపం అందంగా అలంకారంగా ఉండేందుకు ఎవరికి వారు తమ శక్తిని అనుసరించి అరటి పిలకలు, మామిడాకులు, లేత చెరకుగడలు అలంకరిస్తుంటారు. పూజా సమయంలో రామ అష్టోత్తర శతనామావళి, సీతా అష్టోత్తర శతనామావళి, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి చదువుతూ తులసీ, మారేడు, తమలపాకులతో పూజ చేయాలి. తులసీతో శ్రీరాముడిని, మారేడుతో సీతాదేవిని, తమలపాకులతో ఆంజనేయుడిని పూజించడం శ్రేయస్కరం. శ్రీసూక్తం, పురుషసూక్తం, విష్ణు సహస్ర నామాలు పఠించాలి. నైవేద్యంగా చక్కెర పొంగలి, పానకం, వడపప్పు, మామిడిపళ్లు పెట్టి ఆనంద కర్పూర నీరాజనాన్ని సమర్పించాలి.

# స్వార్ధపరులు పార్టీని వీడిన నష్టం లేదు

- హైదరాబాద్ సలహాలు ఖమ్మం అభివృద్ధి చేసాం
- కార్యకర్త సమావేశంలో మాజీ మంత్రి అజయ్ కుమార్, ఎంపీలు నామ, వుద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం ఏప్రిల్16,(నినాదం న్యూస్):** కొంత మంది స్వార్ధపరులు పార్టీ వీడి వెళ్ళిపోతున్నారని వారి వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని ఆయా ప్రాంతాల్లో బలమైన నాయకత్వం ఉందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు నామా నాగేశ్వం౯రావు, వుద్దిరాజు రవిచంద్రలు అన్నారు. మంగళవారం ఖమ్మం నగరం మమత ఆసుపత్రిలోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో బిఆర్ఎస్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలను నమ్మి మోసపోయారుని, బంగారం లాంటి కేసీఆర్ పాలనను వదులుకున్నారు ని అన్నారు. తెలంగాణ రాష్ట్రనికి గుర్తింపు తెచ్చి నెంబర్ వన్ రాష్ట్రంగా కేసీఆర్ తీర్చిదిద్దరు కానీ కొంత వ్యతిరేక భావనతో కెసిఆర్‌ను వెనుకు న్నారని అన్నారు .ఇప్పుడు కేసీఆర్ ఎక్కడ సభలు పెట్టినా ప్రజల బ్రహ్మరథం పడుతు న్నారు. సభలను విజయవంతం చేస్తున్నారు. పదవులు వస్తాయి, పోతాయి. కెసిఆర్, కేటీఆర్ తోపాటు క్యాబినెట్ మంత్రులపై అసత్య ప్రచారాలు, గ్లోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారు. గోబెల్స్ ప్రచారాలు, కాంగ్రెస్ అనుబంధ కొన్ని యూట్యూబ్ లలో పార్టీ మారుతున్నారని ఏదిపడితే అది అసత్యాలు ప్రచారం చేశారు.రైతుల పక్షాన, వడ్లు కొనుగోలు, రైతు వ్యతిరేక చట్టాలపై ఢిల్లీలో నామ నాగేశ్వరరావు పోరాటం చేశారుని గుర్తు చేశారు.దేశంలో నిజమైన ప్రతిపక్ష పార్టీ పాత్ర కాంగ్రెస్ పోషించటం లేదు.కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పెట్టిన ఇండియా కూటమికి కూడా పెద్ద ఆదరణ లేదు.ఖమ్మం నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చూపించాలి. బిఆర్ఎస్ పార్టీకి కేసీఆర్ నాయకత్వానికి ఎందుకు ఓటెయ్యాలో ఇంటింటికి ప్రచారం చేయాలని అన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేవు.కెసిఆర్ ప్రవేశపెట్టిన అనేక పథకాలను దేశం మొత్తం అమలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైన ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. ఖమ్మంలో ఎప్పుడు లేని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగింది.మనం చేసిన అభివృద్ధి ప్రజలకు చెప్పలి. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృ ద్ధిని ప్రజలకు తెలియజేయలిని అన్నారు. పార్లమెంట్లో తెలంగాణ గొంతుక వినపడాలి అంటే బిఆర్ఎస్ గెలవాలి. తెలంగాణ పక్షాన పార్లమెంటులో గళం వినిపించింది బీఆర్ఎస్ ఎంపీ లు మాత్రమే. కాంగ్రెస్, బీజేపీ ఎంపీ లు తెలంగాణ సమస్యలు, నిధులు, ప్రాజెక్టులు గురుంచి ఒక మాట కూడా మాట్లాడలేదుని అన్నారు. రానున్న ఎన్నికల్లో నామా నాగేశ్వరరావు గారిని భారీ మెజారిటీతో గెలిపించాలనిఅన్నారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించి మిఠాయి తినిపించిన పువ్వాడ



**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్15, (నినాదం న్యూస్):** రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవం గా ఎన్నికై పదవీ ప్రమాణం చేసిన వద్దిరాజు రవిచంద్రను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత,బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావులు శాలువాతో సత్కరించి మిఠాయి తినిపిం చారు.బీఆర్ఎస్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ముఖ్యుల సమావేశం మంగళవారం మధ్యాహ్నం మాజీ మంత్రి అజయ్ కుమార్ నివాసంలో ఏర్పాటైంది.రవిచంద్ర రాజ్యసభకు రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికై తన నివాసంలో జరిగిన పార్టీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా అజయ్ కుమార్ ఆయనకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించి ఎంపీ నాగేశ్వరరావుతో కలిసి మిఠాయి తినిపించారు.

## పట్టు వస్త్రాలు సమర్పణ



**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్15, (నినాదం న్యూస్):**శ్రీరామ నవమి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పట్టు వస్త్రాలు సమర్పించారు.ఖమ్మం బైపాస్ రోడ్డు రాపర్తి నగర్ సమీపాన నెలకొన్న శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయాన్ని ఎంపీ రవిచంద్ర మంగళవారం సందర్శించి తన గోత్రనామంతో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి పట్టు వస్త్రాలు అందజేసి శ్రీరామ నవమి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు అర్చకులు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అలేఖ్యకు అభినందనలు వెల్లువ

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్15, (నినాదం న్యూస్):** సివిల్ సర్వీసెస్ 2023 పరీక్షల ఫలితాలు విడుదల. బోనకల్ మండలంఎల్. గోవిందపురం నికి చెందిన రావూరి సాయి అలేఖ్య కు -యూపీఎస్సీ ప్రకటించిన ఫలితాల్లో 938 వ ర్యాంకు సాధించిన అలేఖ్య ఆమె %శ్రూ% కువెంపిక కానునున్నది . అలేఖ్యకు అభినందనలు వెల్లువ, అలేఖ్య తండ్రి రావూరి ప్రకాశ్ రావు మధిర పట్టణ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు.

## కార్యకర్తలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటాం: నామ



**ఖమ్మం, ఏప్రిల్ 16 :** కామేపల్లి మండలం పండితాపురం కొట్లాట కేసుకు సంబందించిన కేసులో ఖమ్మం జిల్లా జైలు లో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలను మంగళవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ,జిల్లా నాయకులు జీవన్ జైలులో పరామర్శించారు .ఈ సందర్భంగా ఎంపీ నామ జైలు లోపలికి వెళ్లి, బాధిత పార్టీ కార్యకర్తలు ధనేకుల హన్మంత రావు, ధనేకుల మాధవరావు, చల్లా హరి, చల్లా నాగేంద్రబాబు, చల్లా నరేష్‌లను ములాఖత్‌లో కలిసి, మాట్లాడి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కార్యకర్తలను పార్టీ కన్న బిడ్డల్లా కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని నామ ఈ సందర్భంగా అన్నారు. కార్యకర్తలే పార్టీకి రథసారధులు, దిశా నిర్దేశకులని, వారికి ఏ కష్టమొచ్చినా అండగా ఉండి కాపాడుకుం టామని, .అధైర్యపడాల్సిన పని లేదని పేర్కొన్నారు.కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని అన్నారు.అక్కడే ఉన్న కామేపల్లి మండల నాయకులు తోను, బాధిత కుటుంబ సభ్యులతోను మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, తాళ్లూరి జీవన్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ, పార్టీ కామేపల్లి మండల నాయకులు వడియాల కృష్ణారెడ్డి, తీర్థాల చిదంబరం, కృష్ణ ప్రసాద్,అచ్చయ్య, నూనావత్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి బస్సు అద్దాలు ధ్వంసం






**మణుగూరు ఏప్రిల్ 16( నినాదం న్యూస్) :** ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ పై ఆకస్మికంగా మెరుపు దాడి చేసి బస్సును ధ్వంసం చేసిన సంఘటన అశ్వాపురం మండలం కళ్యాణ పురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది ప్రయాణికులు బాధితులు అందించిన వివరాలు ప్రకారం. మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఖమ్మం నుండి మణుగూరు వచ్చే క్రమంలో అశ్వాపురం మండలం కళ్యాణపురం వద్ద బస్సు ఆపే క్రమంలో ప్రయాణికులకు బస్సు సిబ్బందికి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. బస్సు ను ఆఫ్ చేయకుండా డ్రైవర్ కండక్టర్ ఆదేశాలతో ముందుకు వెళ్లడంతో ప్రయాణికులలో గుర్తు తెలియని వ్యక్తి కండక్టర్ పై డ్రైవర్ పై దాడి చేశారు. అడ్డుకోబోయిన ప్రయాణికుల మీద కూడా ఆ దుండగులు దాడి చేసి బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. చుట్టుపక్కల వాళ్ళు రావడంతో ఆ దుండగులు అక్కడ నుంచి తప్పించుకున్నట్లు ప్రయాణికులు తెలిపారు. బయట నుంచి వచ్చిన దుండగులు కూడా డ్రైవర్ని చొక్కా పట్టుకొని కిందికి లాగే దౌర్జన్యంగా కొట్టడం జరిగిందని ప్రయాణికులు తెలిపారు అడ్డుకోబోయిన కండక్టర్ మీది కూడా వెనకనుంచి కర్రతో దాడి చేయడంతో కండక్టర్ తలకు గాయమైనట్లు తెలిపారు. సమాచారాన్ని అశ్వాపురం పోలీసులకు అందించడంతో పోలీసులు హుటాహుటిన సంఘటన ప్రదేశానికి వచ్చి విచారణ చేపట్టారు. నిందితుల పరార్ లో ఉన్నట్టు పోలీసు వర్గాల ద్వారా సమాచారం తెలుస్తుంది. వారిని త్వరలో పట్టుకొని చట్టం ప్రకారం శిక్షిస్తామని పోలీసులు తెలిపారు.

## ప్రాథమిక వైద్యశాలలో సహజ తొలి రెండో కాన్పు సాధ్యం

- ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర



**ఆళ్లపల్లి ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పాతూరు గ్రామానికి చెందిన గలిగే లహరి, రాగబోయిన గూడెం గ్రామానికి చెందిన తాటి శ్రీలత, మర్రిగూడెం గ్రామానికి చెందిన పూసం సమీక్షలకు తొలి, రెండవ కాన్పు లను ప్రభుత్వ వైద్యశాలలోనే నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 12 గ్రామ పంచాయతీలోని అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్య ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఎటువంటి ఖర్చులు లేకుండా సురక్షితమైన సహజ కాన్పులకు వైద్య సిబ్బంది కాన్పులను చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే 2023లో మే 15న మూడు సహజ తొలి కాన్పులను నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామాలలో కొందరు అవగాహన లేక అనవసరంగా ప్రైవేటు వైద్యశాలలో వేల రూపాయలు ఖర్చులు భరించి ప్రసూతిలు చేసుకోవడం జరుగుతుందని అది చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వ వైద్యశాల కేంద్రంలో 24 గంటలు 108 వాహనం సైతం అందుబాటులోనే ఉంటుందని, సుదూర ప్రాంతాలైన మండల కేంద్ర పరిసర ప్రాంతాలైన అత్యవసర సమయాలలో 108 వాహన సేవలు వినియోగించుకునేందుకు ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలల్లోని మౌలిక సౌకర్యాలను సమకూర్చడానికి శ్రీకారం చుట్టిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సంగీత, ఎప్ఎన్ఓ యాకూబ్, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఏడో అవతారమే శ్రీరాముడు...

- ధర్మ సంతాపకుడు దుష్ట శిక్షణ పాత్రుడు

**మణుగూరు ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్) :** దుష్ట శిక్షణ శిష్ట రక్షకుడు శ్రీ మహా విష్ణు ఏడో అవతార పురుషుడు శ్రీరాముడు. ధర్మసంస్థాపకుడు త్యాగశీలుడు దయాశీలుడుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన రాముడు. త్రేతా యుగములో వసంత శుద్ధ పాద్యమి నవమి గురువారం నాడు పునర్వస నక్షత్రం కర్కాట లగ్నంలో శ్రీరాముడు జన్మించాడని పురాణ గాథలు ద్వారా తెలుస్తుంది. రాముడు అభిషిక్తు లగ్నం ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటలకు జన్మించాడు. దుష్ట కార్యము మహావిష్ణువు అవతారం శ్రీరాముడు రూపంలో భూమి పైకి వచ్చాడని పురాణ గాథల ద్వారా తెలుస్తుంది. 51 14 సంవత్సరంలో రాముడు జన్మించినట్లు పురాణాల ద్వారా తెలుస్తుంది వాస్తవంగా జనవరి 10వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు కనిస్తావలి లో రాముడు పుట్టాడు అది అయోధ్యలో. తండ్రికి౯చ్చిన మాట కోసం కట్టుబడి అరణ్యాలకు వెళ్లి రావణాసుర సంహారం అనంతరం ఆదర్శ మూర్తిగా తిరిగి వచ్చిన రాముడే పట్టాభిరాముడు ఆదర్శమూర్తి పేరు ప్రఖ్యాతులు సంపాదించు౯కున్నాడు. త్రేతాయుగంలో శ్రీ మహా విష్ణువే లోక కళ్యాణం కోసం రాముడు అవుతారని అవతరించి భూమి పైకి వచ్చాడని పురాణ గాథల ద్వారా తెలుస్తుంది. రాముడికి 16 గుణాలు మహోన్నత వ్యక్తి గుణవంతుడు వీర్యవంతుడు ధర్మాత్ముడు కృతజ్ఞతా భావం కలిగిన వాడు సత్యము పలికేవాడు సకల ప్రాణు ల మంచి కోరేవాడు విద్యావంతుడు సమర్థుడు సౌందర్యవంతుడు



ధైర్యవంతుడు క్రోధాన్ని జయించినవాడు తేజస్సు కలిగిన వాడు.

**14 ఏళ్ల అరణ్యవాసం**

14 ఏళ్ళు అరణ్యవాసం రాముడు గడిపాడు తండ్రికి ఇచ్చిన మాట కోసం అరణ్యంలోనికి ప్రవేశించి రావణాసుర సంహారం అనంతరం శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యలో పట్టాభిషేకం అయినాడు. ఇది చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని ప్రజలు విశ్వాసం ఇదే సీతారామ కళ్యాణం లోక కళ్యాణం భద్రాద్రి కల్యాణం.

**రఘువంశ కీర్తి పతాకం......**

రాముడు సూర్యవంశందది ఆరాధ్యుడని పిలుస్తారు ఈ వంశానికి ఆరాధ్యుడిగా పేరు ప్రకృతిని సంపాదించుకున్నాడు. ఈ వంశానికి చెందిన ప్రముఖుల్లో దిలీపుడు రఘువీరులో రఘు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రసిద్ధ గాంచాడు. తండ్రి అడుగుజాడల్లో 14 ఏళ్లు వనమాసం చేశాడు మాట కోసం నిలబడ్డాడు కాబట్టే రాముడు రఘుపతి రఘుపతి రాఘవేంద్రుడు పిలుస్తారు.

## మౌలిక వస్తువులు ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం ఏప్రిల్16, ( నినాదం న్యూస్):** వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉపాధి సిబ్బందికి పని ప్రదేశాల్లో కనీస మౌలిక వస్తువులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ అన్నారు. మంగళవారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం పరిధి అయిన వేపకుంట్ల , గణేశ్వరం గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను జిల్లా కలెక్టర్ గౌతమ్ , అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్( స్థానిక సంస్థలు ) ఫీల్డ్ లో జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించి మస్టర్స్ తనిఖీ చేసి పని ప్రదేశంలో ఏర్పాటు చేసిన వసతుల ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో కూడా ఉపాధి హామీ పథకం సీజన్ పూర్తి అయ్యేవరకు పని ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిన కనీస సౌకర్యాలను తప్పనిసరిగా కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ , డిఆర్డిఏ, పి.డి సన్యాసయ్య, డిఆర్డిఏ అదనపు పీడీ శిరీష, ఖమ్మం క్లస్టర్ ఏపీడి శ్రీదేవి , డిఎల్పిఓ కీర్తి ప్రభాకర్ , ఎంపీడీవో అశోక్ కుమార్ , ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి , గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మీనాక్షి,పంచాయతీ కార్యదర్శులు, సుజాత, రాజు ఏపీవో పద్మయ్య నాయుడు, ఈ.సీ దీపక్, ఫీల్డ్ అసిస్టెంట్స్ వెంకయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియకు పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించాలి



**ఖమ్మం, ఏప్రిల్ 16, ( నినాదం న్యూస్ ):** నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నూతన కలెక్టరేట్ కార్యాలయ ఎంట్రెన్స్ గేట్ నుంచి రిటర్నింగ్ అధికారి చాంబర్ వరకు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోకసభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, రిటర్నింగ్ అధికారి చాంబర్ ను నూతన కలెక్టరేట్ లో ఏర్పాటు చేయడం జరుగు తుందని అన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఆయన తెలిపారు. నామినేషన్ సమయంలో నూతన కలెక్టరేట్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని, కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ నుండి 100 మీటర్ల పరిధిలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం బందోబస్తు చర్యలు ఉండాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రక్రియ అంతా పూర్తి నిఘాతో ఉండేందుకు ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను పరిశీలించారు.

### ఆరోగ్యవంతమైన జీవనశైలిని అనుసరిస్తే

# క్యాన్సర్ రాదు

- తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులభం
- మండల ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర



**ఆళ్లపల్లి ఏప్రిల్ 16 నినాదం న్యూస్:** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర క్యాన్సర్ వ్యాధి గురించి నినాదం ప్రతినిధితో మంగళవారం పలు విషయాలను వెల్లడించారు.శరీరంలోని కణాలు వాటి పరిధి దాటి అసాధారణంగా పెరిగి మరోక అవయవాన్ని అవయవాలు ఆక్రమించడానికి క్యాన్సర్ వ్యాధి అంటారు. క్యాన్సర్ లక్షణాలు అది ఎక్కడ వచ్చింది. ఎంత పెద్దది అలాగే శరీర కణజాలం అవయవాల పైన ఎంత ప్రభావం చూపుతున్నదనేది దానిపై ఆధారపడి ఉంటుంది అని అన్నారు. క్యాన్సర్ వలన జ్వరం తీవ్రమైన అలసట లేదా బరువు నష్టం వంటి లక్షణాలు రావచ్చు అందుకు కారణం క్యాన్సర్ కణాలు శరీరం నుండి విడుదలైన శక్తిని చాలావరకు ఉపయోగించుకుంటాయి. అందుకు క్యాన్సర్ పరీక్షలు లేదా వ్యాధి రావడానికి గల అవకాశాలను అంచనా వేయడానికి ముందుగా క్యాన్సర్ని గుర్తించడం చాలా ముఖ్యమైనది.


**ఈ వ్యాధికి గల కారణాలు:**

1 కుటుంబ చరిత్ర. ధూమపానం, మద్యపానం, ఆహారం శారీరక శ్రమ, మానసికఒత్తిడి, రేడియేషన్ బారిన పడటం, ఇతర క్యాన్సర్ కారణాలకు గురికావడం, ఈ వ్యాధితో 100 కంటే ఎక్కువ రకాలు ఉన్నాయి. సాధారణంగా మనదేశంలో ఈ రకాలు కనబడుతున్నాయి. అసనపు పురుషనాళ, పిత్తాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, పెద్ద పేగు క్యాన్సర్, అన్ని వాహిక క్యాన్సర్, కిడ్నీ క్యాన్సర్, లుకోమియా, రక్త క్యాన్సర్, కాలేయ క్యాన్సర్, ఎముకల మూతితి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, లింఫోమా గ్రంధుల క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, క్లోమా క్యాన్సర్, పురుష క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, చర్మ క్యాన్సర్, జీర్ణకోశ క్యాన్సర్, సాధారణ క్యాన్సర్ లు మగవారికి నోటి ఊపిరితిత్తులు ప్రోస్టేట్ పెద్దపేగు పురుషనాళం, జీర్ణకోశ, ఆడవారికి గర్భాశయ రొమ్మునోటి క్యాన్సర్లు,

**వ్యాధి లక్షణాలు.**

అకారణంగా బరువు తగ్గటం తరచుగా జ్వరం రావడం తీవ్రమైన అలసట శరీరంలో పనిచేస్తున్న తీరులో ఎక్కువగా మార్పు గుర్తించిన ఎడల లేదా ఎక్కువ కాలంగా సమస్య ఉన్నట్లయితే వెంటనే వైద్యుల వద్దకు సంప్రదించాలి.

**నివారణ చర్యలు:**



ఆరోగ్యవంతమైన జీవనశైలిని అనుసరించటం అనగా పొగ తాగటం మానేయాలి, ఆరోగ్యమైన బరువును అదుపులో ఉంచుకోవడం, సమయానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి, శరీరంలో పనిచేస్తున్న తీరులో ఎక్కువగా మార్పును గుర్తించిన యెడల వైద్యుల వద్దకు సంప్రదించాలి. సిఫార్సు చేసిన పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక క్యాన్సర్ మరణాలను నివారించవచ్చు. ప్రతి సంవత్సరం వైద్య పరీక్షలు ప్రత్యేక ఎక్స్ రే పరీక్షలు చేయించడం మర్చిపోవద్దు అని క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు తెలుపుతున్నామని తెలిపారు. ప్రజలు కొత్త కొత్త రుచులకు అలవాటు పడి ప్రాణాంతక వ్యాధులను ఆహ్వానిస్తున్నారు దీనిలో ముఖ్యమైనది క్యాన్సర్. ఆహార పదార్థాలలో రంగులు రసాయనాలు మిళితం చేయడం స్మోకింగ్, ఆల్కహాల్, వంటి అలవాట్లు వల్ల క్యాన్సర్ వస్తుందన్నారు. క్యాన్సర్ ను తొలిదశలో గుర్తిస్తే చికిత్స సులభంగా చేయవచ్చు అని అన్నారు.

# మద్దతు ధరతో ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాల నిర్వహణ





- తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోండిలి
- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 నినాదం న్యూస్:** రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యంమును సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. పరిగి మండల కేంద్రంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి లతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు 2023-24 యాసంగి సీజన్ లో రైతుల నుండి ధాన్యాన్ని సేకరించేందుకు కొనుగోలుకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వరి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్-ఏ రకానికి 2203 రూపాయలు, సాధారణ రకానికి 2183 రూపాయలు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కావలసిన సౌకర్యాలతో పాటు తూకం మిషన్లు, టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ మీటర్స్, ప్యాడి క్లీనర్స్, లైటింగ్ తదితర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధించిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని రైతుల సౌకర్యార్థం టెంట్లు, మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, డిసిఎంఎస్ మేనేజర్ శ్యాంసుందర్ రెడ్డి, వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర, పరిగి తహసిల్దార్ ఆనంద్ రావు, స్థానిక రైతులు పాల్గొన్నారు. అనంతరం పరిగి పట్టణ కేంద్రంలోని ఖేల్ ఇండియా సెంటర్ లో ఈవీఎం, వివి ప్యాట్స్ సాంగ్ రూమును సందర్శించి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. తదనంతరం నస్కల్ గ్రామంలోని మంచినీటి సరఫరా పై గ్రామస్తులను అడిగి తెలుసుకు న్నారు. వేసవిలో ప్రజలకు నేటి ఎద్దడి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం గ్రామంలో మంచినీటిని సరఫరా చేస్తున్న బావిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగానే గ్రామంలో అందు బాటులో ఉన్న బోర్లు, చేతి పంపుల మరమ్మత్తులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## 18 నుండి ఎంపీ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

**ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి.**

**జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 నినాదం న్యూస్:** ఓటరు జాబితా నమోదులో పెండింగ్ ఫార్మ్స్ అన్ని ఈ నెల 25 వరకు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ మంగళవారం టెలికాన్ఫరెన్సు ద్వార జిల్లాలో నాలుగు నియోజక వర్గాలకు సంబంధించి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో టెలి కాన్ఫరెన్సు ద్వార మాట్లాడుతూ జిల్లాలో పార్లమెంటు ఎన్నికల సందర్బంగా ఓటరు జాబితాను తప్పులు లేని జాబితాగా రూపొందించాలని, పెండింగ్ ఉన్న ఫార్మ్స్ అన్ని క్లియర్ చేయాలనీ ఆదేశించారు. ఈ నెల 18 న నామినేషన్ ప్రక్రియ ప్రారం కానునందున జిల్లా లో ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి బృందాలు ఒక టీమ్ 8 గంటల చొప్పున 24 గంటలు పని చేసే విదంగా చూడాలని, జిల్లా లో ఉండే చెక్ పోస్టులను పూర్తిస్తాయిలో చెక్ చేసేందుకు సిబ్బంది డ్యూటీ లో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, అసెంబ్లీ ఎన్నికల మదిరిగాన్నే పార్లమెంట్ ఎన్నికలు ఎక్కడ ఏ సమస్య రాకుండా ఎన్నికల నిర్వహణ జరగాలని ఆదేశించారు. ఈ సందర్బంగా నియోజకవర్గం వారిగా ఏఆర్ఓ లతో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ధాన్యము కొనుగోళ్ళ లో వేగం పెంచాలని, మిల్లర్లు జాప్యం లేకుండా సిఎంఆర్ దాన్యాన్ని కొనుగోలు చేయాలనీ,దాన్యం రవాణా,డెలివరీ జరగాలన్నారు. మిల్లింగ్ కెపాసిటిని బట్టి కొనుగోలు జరగాలన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని,డిఏం, డిఎస్ ఓ, తహసిల్దార్లు ప్రతి మిల్లును నిరంతరం పర్యవెక్షించాలని అన్నారు. టెలి కాన్ఫరెన్సు లో స్తానిక సంస్తల అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, ఆర్డిఓ లు వాసుచంద్ర, శ్రీనివాస్ రావు, డిఎస్ఓ సంబంధిత అధికారులు ఉన్నారు.

## మాంసం విక్రయాలు చేస్తే చర్యలు

**తాండూరులో వ్యాపారులకు మున్సిపల్ కమీషనర్ ఆదేశాలు**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16: (నినాదం న్యూస్)** తాండూరు పట్టణంలో శ్రీరామనవమి నాడు మాంసం విక్రయాలు చేపట్టరాదని మాంసం వ్యాపారులకు మున్సిపల్ అధికారులు సూచించారు. ఈ విషయమై మంగళవారం మున్సిపల్ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. బుధవారం శ్రీరామ నవమిని పురస్కరించుకుని తాండూరు పట్టణంలోని మటన్, చికెన్. బీఫ్ మాంసం వ్యాపారులకు. రెస్టారెంట్లకు, హెూటల్ వ్యాపారులకు నోటీసులు అందజేశారు. శ్రీరామ నవమి సందర్భంగా ఎవ్వరు మాంసం విక్రయాలు చేపట్టరాదని నోటీసులో స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## 'వేదం' కరస్పాండెంట్ ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్న కొలను హనుమంత రెడ్డి**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన వేదం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకులు (కరస్పాండెంట్) ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీరు తప్పించుకున్నారు. ఆదినారాయణ కొలను హనుమంత రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల విష్ణు, ఎత్తరి మహేందర్, పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలకు మేయర్ దంపతులకు ఆహ్వానం

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :** అబ్దుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి లను నిజాంపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం ఆలయ కమిటీ ఛైర్మెన్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ముఖ్య సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం లో నిర్వహించే శ్రీ రామ నవమి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజమోహన్ రెడ్డి,జెనరల్ సెక్రెటరీ నాగరాజ్ యాదవ్,జాయింట్ సెక్రటరీ తలారి సాయి ముదిరాజ్,ముఖ్య సభ్యులు సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ , వెంగయ్య చౌదరీ,బైండ్ల నగేశ్,కుమార్ రెడ్డి ఇతర ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

**పలు డివిజన్ల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మేయర్ దంపతులకు ఆహ్వానం.**

శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి లను



17వ డివిజన్ కౌసల్య కమ్యూనిటీ సభ్యులు,8వ డివిజన్ పుష్పక్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు,11వ డివిజన్ కేటీఆర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,14వ డివిజన్ వెంకట్రాయనగర్ కమ్యూనిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆయా కాలనీవారి ఆధ్వర్యాలలో నిర్వహించే శ్రీ రామ నవమి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరి, నాగరాజ్ యాదవ్,బైండ్ల నగేష్,దామోదర్ రెడ్డి, అశోక్, నాగ మల్లేష్ ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటలకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన కార్పొరేటర్ శ్రవణ్





**మల్కాజిగిరి, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో బీజేపీ మల్కాజిగిరి పార్లిమెంట్ నియోజకవర్గం అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా కార్పొ రేటర్ శ్రవణ్ ఇంటి ఇంటి కి తిరుగుతూ ప్రచారం నిర్వహిం చారు. ప్రచారం అనంతరం శ్రవణ్ పలువురు యువకులు, మహిళలు బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి, ఈటల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతంగా పార్టీ లో చేరిన జిలాని, గోపి, సాయి,రజని, సంతోష్, సరిత, రూప, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ వితరణ

**ఖమ్మం ఏప్రిల్16( నినాదం న్యూస్ ):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో లయన్ సభ్యుల ఆర్థిక సహకారంతో కదు నిరుపేదరాలైన ఖమ్మం నగర పరిధిలోని శుక్రవా రపుపేటకు చెందిన సరస్వతికి రు 8000లు విలువ చేసే కుట్టు మిషన్ వితరణ చేశారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు తల్లపురెడ్డి క్రిష్ణారెడ్డి, కార్యదర్శి వేముల హనుమంతరావు, కోశాధికారి గడిపుడి జనార్ధన్, జోన్ చైర్మన్ డాక్టరు డి.పి. సి.రావు మరియు లయన్ సభ్యులు పాయల నాగేశ్వరరావు,అవోపా క్రిష్ణమూర్తి, అత్తలూరి గోవర్ధన్, మేకా దుర్గా



నాగేశ్వరరావు,గెల్లా శ్రీరామ్, కొంకి మళ్ళ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొలను శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి లో 21వ డివిజన్ నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ లో కి చేరారు. చేరిన వారిలో బాచుపల్లి 21 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ డివిజన్ లోని మిత్రబృందం తో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యం లో శ్రీకాంత్, సిద్దు, మణికంఠ, గౌతం, సల్మాన్, ప్రసాద్, అశోక్ మురళీ,తదితరులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సుమిత్, దుర్గ, సాయికిరణ్, ప్రశాంత్, జైపాల్ పాల్గొన్నారు.

**ఇందిరమ్మ కాలనీ ఫేస్ టు నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక.**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 నుండి సి హెచ్ సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి



ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. శ్రీనివాస్ రెడ్డి ని సత్యనారాయణ మర్యాదపూర్వకంగా సత్కరించుకునారు. ఈ



కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటిద్దాం

**డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న వికారాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జోసఫ్**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 నినాదం న్యూస్:** వికారాబాద్ ఆర్టీవో కార్యాలయానికి వాహనాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వచ్చిన వాహన డ్రైవర్లకు వికారాబాద్ జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జోసెఫ్ రోడ్డు ప్రమాద నివారణ పై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. జోసఫ్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన వివరించారు. డ్రైవర్లు బాధ్యతగా వాహనాలు నడిపి ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. వాహనం నడిపే వ్యక్తికి లైసెన్స్ తప్పనిసరి అని, మద్యం సేవించి వాహనం నడపవద్దని, వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. వాహనం నడిపే ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అతివేగం వల్ల ఎంతోమంది డ్రైవర్లు ప్రాణాలను కోల్పోయి కుటుంబాలను విచ్చినం చేసుకున్న సంఘటనలను గుర్తు చేశారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సామాజిక బాధ్యతగా క్షతగాత్రులను దగ్గరలోని దావఖానాలకు తరలించాలని కోరారు.

## ఘనంగా "ఒవిన్" పుట్టినరోజు వేడుకలు

**అనాధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, నిత్యావసర వస్తువులు**

**చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణి**



**మల్కాజిగిరి, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరూ సామాజిక సేవకు అంకితమై, సేవా కార్యక్రమాలలో చురుకుగ్గా పాల్గొని పేదలకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముదిరాజ్ యువజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి తలారి రాజు ముదిరాజ్ అన్నారు. సోమవారం తలారి ఒవిన్ మూడవ పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లల తో కలిసి, ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేయించి వేడుకను ఘనంగా నిర్వహించారు. పలు అనాధ ఆశ్రమాలను సందర్శించి ముదిరాజ్ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో అక్కడి చిన్నారులకు అవసరమైన నోట్ బుక్స్, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమాల్లో అన్నదానం నిర్వహించారు. అలాగే వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఓ అనాధశ్రమంలో ఓ విద్యార్థి సంవత్సరం స్కూల్ ఫీజు తానే కడతానని భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా రాజు ముదిరాజ్ మాట్లాడుతూ పేదల సేవలోనే తనకు నిజమైన సంతృప్తి ఉందని, ప్రతి ఒక్కరూ మానవతా ధృక్పధం తో వ్యవహరించాలన్నారు. పుట్టినరోజు, ఇతర వేడుకలను ఆడంబరాలకు, అనవసరమైన ఖర్చులు చేయకుండా ఆ డబ్బును పది మందికి పనికి వచ్చే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమాజంలో పేదలకు తమ వంతు సహాయ సహకారం అందిస్తే వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. యువత విద్య, ఉద్యోగలలో రాణిస్తూ కొంత సమయాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయించాలన్నారు. ప్రతిఒక్కరూ సన్మార్గంలో నడుస్తూ పట్టుదలతో ముందుకు వెళ్లి అనుకున్న ఆశయాలను సాధించాలన్నారు. అదే విధంగా కష్టాలో ఉన్నవారికి తమవంతు సహాయ సహకారాలు అందించి అండగానిలవాలని సూచించారు.

## మధుయాష్కీ గౌడ్ పరామర్శించిన కూన శ్రీశైలం గౌడ్, జీవన్ రెడ్డిలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ మాతృ మూర్తి అనసూయమ్మ సోమవారం పరమపదిం చారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలు మంగళవారం హయత్ నగర్ లోని మధుయాష్కి గౌడ్ స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలు మధుయాష్కీ గౌడ్ ను కలిసి పరామర్శించారు.

## మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే... భారతీయ జనతా పార్టీకి ఓటు వేయండి

**బిజెపి సీనియర్ నాయకులు వి రాంబాబు**



**మల్కాజిగిరి, ఏప్రిల్ 16(నినాదం న్యూస్ ):** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వి రాంబాబు అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మధుసూదన్ నగర్ లో సోమవారం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వి రాంబాబు ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ కు మద్దత్తుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి, ఈటల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారబోయిన మహేష్, శిఖర శ్రీనివాస్, ఆనంద్, సుబ్రహ్మణ్యం, హరిరాజు, రాజేష్, శ్రీకాంత్ గుప్తా, వికాస్, తదితరులు పాల్గొన్నారు.



# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తక్షణమే విధుల నుండి తొలగింపు


- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వేసవిలో త్రాగునీరు ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు వచ్చే వారం రోజుల్లో ప్రతి ఇంటికి సరిపోను మంచినీరు అందించాలి ప్రజలనుండి ఫిర్యాదులు అందితే తక్షణమే విధుల నుండి తొలగిస్తామని అధికారులను హెచ్చరించారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లాలోని కాటారం,మహాదేవపూర్ మండలాల్లో సంబంధిత అధికారులతో కలిసి సుడిగాలి పర్యటన చేపట్టారు కార్యక్రమంలో భాగంగా ముందుగా కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప కాలనీ సందర్శించి స్వయంగా ఇంటింటికి వెళ్లి మంచినీరు సరఫరాపై గృహిణిలను అడిగి తెలుసుకున్నారు ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యుల సంఖ్య నీటి వినియోగం పై ఆరా తీశారు కార్యక్రమంలో నీటి సరఫరా సక్రమంగా అందడం లేదని అరకొర మంచినీటి సరఫరా తో ఇబ్బంది అవుతుందని కొంత మంది ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ స్థానిక తాశీల్దార్ కార్యాలయం లో



సంబంధిత ఎం పి డి ఓ, ఆర్ డబ్ల్యూ యెస్,గ్రిడ్ ఏ ఈ లు మరియు పంచాయతీ సెక్రెటరీ తో రివ్యూ నిర్వహించి మాట్లాడుతూ వారం రోజుల్లోగా ఇంటింటి సర్వే నిర్వహించి త్రాగునీరు సమస్య తలెత్తకుండా మండల కేంద్రం లోని ప్రజలకు సరిపోను నీరు అందించాలని నీటి సరఫరా సమయంలో ఎవరైనా మోటార్లు బిగించి నీటి వినియోగానికి పాల్పడితే వారికి నోటీసు జారీ చేసి తగు చర్యలు తీసుకొని మోటర్లను సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు ఇందుకనుగుణంగా సంబంధిత అధికారులు ఈ వేసవి నీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా విదుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అలాగే ఈ వారం రోజుల్లో మరోసారి సందర్శించి నప్పుడు మంచినీటి సరఫరాపై ప్రజలు ఫిర్యాదులు వస్తే వెంటనే విధుల నుండి తొలగిస్తామని జిల్లా కలెక్టర్ కాటారం లోని సంబంధిత అధికారులను హెచ్చరించారు. అనంతరం మహాదేవపూర్ మండల కేంద్రంలోని దుబ్బ గూడెం,కాలనీ మరియు మండలంలోని బొమ్మాపూర్ లోని యెస్ సి కాలనీ,రాపెల్లి కోట గ్రామాలను సందర్శించి నీటి సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు రాపెల్లి కోట లో మంచి నీటి ఎద్దడి లేదని సకాలంలోనే మాకు మంచి నీరు అందుతుందని ఆ గ్రామ గృహిణి లు కలెక్టర్ కు తెలిపారు కార్యక్రమంలో మదేవపూర్ మండల సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఈ 3 నెలలు మంచినీటి ఎద్దడి లేకుండా పైపు లైన్ లో ఎక్కడ సమస్య ఉన్న సత్వరమే స్పందించి ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం,మహాదేవపూర్,తహశీల్దార్ లు ఎం పి డి ఓలు,మిషన్ భగీరథ,గ్రిడ్ ఇంజనీర్ లు పంచాయతీ సెక్రెటరీ లు తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలకు పాల్పడిలే కటకటాలే..




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
భూపాలపల్లి జిల్లాలో భూ కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. బాధితులు తమ పరిధిలోని పోలిసు స్టేషన్ లో పిర్యాదు చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. సామాన్యులకు న్యాయం చేయడమే తమ అభిమతమని స్పష్టం చేశారు. భూ కబ్జాకు యత్నించిన కౌన్సిలర్ కొత్త హరిబాబును మంగళవారం భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. భూపాలపల్లి పరిధిలోని ఖాసీంపల్లి చెందిన ఓ వ్యక్తి జామాయిల్ తోటను ధ్వంసం చేసి కాపలాదారులపై దాడి చేశారని పేర్కోన్నాడు. అక్రమంగా జామాయిల్ తోటలో రోడ్లు వేసి భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన భూపాలపల్లి పోలీసులు మున్సిపల్ కౌన్సిలర్ కొత్త హరిబాబుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారని వివరించారు.

## బీజేపీ ఇంటింటి ప్రచారం



**చింతపల్లి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల బిజెపి అధ్యక్షుడు శివర్ల రమేష్ ఆద్వర్యంలో మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. మండలంలోని తీదేడు గ్రామంలో ఉన్న 48, 49 బూత్‌లో ఆ పార్టీ కో ఆర్డినేటర్ ,రాష్ట్ర నాయకులు ధరణిపతి రమణారావు ఆధ్వర్యంలో ఆ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో నారిమళ్ళ వెంకటయ్య , కలగోని రాజు గౌడ్, బూత్ అధ్యక్షులు బొడ్డు గణేష్, అయితమోని శివ, సందే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీకి నష్టం చేసే పనులు మానుకోవాలి

- డైరెక్టర్ల ఆవేదన

**మల్హర్ రావు, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
మండల కేంద్రమైన తాడిచర్ల లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు మల్క సూర్య ప్రకాష్ రావు మరియు డైరెక్టర్లు ఒన్న తిరుపతిరావు, ఇప్ప మొండయ్య, సర్వానాయక్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే ప్రజల ఆస్తి అయిన సహకార సంఘ ఆదాయానికి నష్టం వాటిల్లే విధంగా ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కాకుండా మండలంలోని కొయ్యూరు, మల్లారం గ్రామాలలో సోమవారం డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ప్రారంభించడం బాధాకరమని, ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో ఉన్న డీసీఎంఎస్ సెంటర్లలో తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్న అని గతంలో కింటలకు 10 కిలోల చొప్పున కటింగ్ చేశారనివారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సహకార సంఘాల ద్వారానే ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. సహకార సంఘానికి లాభం



వస్తే అది ప్రతి రైతుకు చెందుతుందని, సంఘం అభివృద్ధి చెందుతుందని అలా కాదని సంఘానికి నష్టం కలిగించే పనులు చేస్తూ పోతే కొన్నాళ్లకు సంఘ మూతపడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రతి గ్రామంలో సహకార సంఘం ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని డైరెక్టర్లు కోరారు.

## ఫిష్ బ్రిండింగ్ పనులను తనిఖీ చేసిన మండల ఏపీఓ గిరి హరీష్




**మల్హర్ రావు, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
మల్హర్ రావు మండలంలోని పెద్ద తుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఊర చెరువులో ఫిష్ బ్రిడింగ్ పనులను సందర్శించి, కూలీలతో మాట్లాడుతూ కొలతల ప్రకారం పని చేస్తే ఒక్క రోజుకు 300 రూపాయలు పొందవచ్చు అని తెలిపారు. ఈ విధంగా పనిచేస్తున్న ప్రదేశంలో కూలీలకు మంచినీళ్లు, నీడ పందిరి, మెడికల్ కిట్ ఏర్పాటు చేశారు మరియు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అన్ని గ్రామ పంచాయతీల్లో పని జరుగుతున్న ప్రదేశంలో కూలీలకు మంచినీళ్లు, నీడ పందిరి,మెడికల్ కిట్ ఏర్పాటు చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రేగా శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర సంతోష్ మరియు కూలీలు పాల్గొన్నారు.

## తంగెళ్ళ రమేష్ మృతి బాధాకరం



**చింతపల్లి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
గడియ గౌరారం గ్రామానికి చెందిన తంగెళ్ళ రమేష్ అకాల మృతి చాలా బాధాకరమని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉజ్జిని నరేందర్ రావు అన్నారు. గౌరారం గ్రామంలోని రమేష్ కుటుంబ సభ్యులను మంగళవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్బంగా ఆయన అయిదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట స్థానిక ఎంపీటీసీ కంబాల పెల్లి స్వాతి యాదగిరి , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తంగెళ్ళ శివ కృష్ణ, గునమోని సైదులు , ఆదిరాల కృష్ణయ్య, గునమోని జంగయ్య , ఎస్.కె రహీం, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులున్నారు.

# రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

- రేషన్ షాపులో బియ్యం నిల్వల తనిఖీలు
- 6ఏ కింద కేసు నమోదు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించిన, వ్యాపారం చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ జావీద్ హెచ్చరించారు మంగళవారం మిర్యాలగూడ మండలంలోని లావూడి తండాలో రేషన్ షాప్ 2342027ను ఆకస్మికంగా సందర్శించి బియ్యం నిల్వలను పరిశీలించారు. ఉండవలసిన బియ్యంకు అదనంగా 12.01 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. దీంతో డీలర్ చిలువేరు వినోదపై 6ఏ నమోదు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం షాప్ లో ఉన్న నిల్వలను పక్కనే ఉన్న చిల్లాపురం రేషన్ డీలర్ కు అప్పజెప్పినట్లు తెలిపారు. కాగా మండలంలోని లావుడి తండలో లావూరి శంకర్ అక్రమంగా బియ్యం నిల్వ చేసినట్లు అందిన సమాచారం మేరకు సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ సింగ్ సోమవారం దాడి చేసి 30 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. అందలో భాగంగా అక్రమంగా బియ్యం నిల్వ ఉంచిన దానిలో రేషన్ డీలర్ పాత్ర ఉందనే అనుమానంతో రేషన్ షాప్ లో బియ్యం



నిల్వలను తనిఖీ చేసినట్లు తెలిపారు. రేషన్ డీలర్లు రేషన్ బియ్యం అక్రమంగా తరలించిన, వ్యాపారం చేసిన, వినియోగదారుల నుండి బియ్యాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచిన, కార్డు వినియోగదారులు రేషన్ బియ్యాన్ని డీలర్కు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ రేషన్ కార్డును రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సురేందర్ సింగ్ ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పెద్ద నాగారం చైర్మన్, డైరెక్టర్‌లు, మండల పార్టీ అధ్యక్షులు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండల పరిధిలోని పెద్ద నాగరం గ్రామ పెద్ద చెరువు కమిటి చైర్మన్, డైరెక్టర్లు మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవటం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ అందరు కలిసి చాలా కష్టపడి నాకు వచ్చిన మెజార్టీ కన్నా ఎక్కువ మెజారిటీ పార్లమెంటు ఎన్నికల్లో తీసుకొచ్చి వరంగల్ పార్లమెంట్లో వర్ధన్నపేట నుంచి అత్యధిక మెజార్టీ సంపాదించాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌరు రాజిరెడ్డి, మేకల రమేష్ సందరాజు, సంతోష్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లిగారి రాములు మృతి బాధాకరం



**చింతపల్లి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన మల్లిగారి రాములు మృతి చాలా బాధాకరమని ఆ గ్రామ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి జితేందర్ రెడ్డి అన్నారు. మృతుడు రాములు కుటుంబ సభ్యులను మంగళవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్బంగా ఆయన మృతిని భార్య మల్లిగారి అలివేలు కు అయిదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, సందే లక్ష్మయ్య,మల్లిగారి యాదయ్య, పల్లెటి నర్సింహ,సందే యేసు,చింతకుంట్ల రాకేష్, రొడ్డ శ్రీను,మల్లిగారి రామలింగం, సందే రామలింగం,రాశిక వెంకటేష్,సందే యాదయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# తమ్మరలో రాములోరి కళ్యాణం

- రెండో భద్రాద్రిగా పేరుగాంచిన తమ్మర
- సూర్య భగవానునడి ప్రార్ధనతో ఉత్సవం ప్రారంభం..
- రెండు రాష్ట్రాల నుండి భారీగా తరలిరానున్న భక్తులు

**కోదాడ, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
మరో భద్రాద్రిగా పేరుపొందిన, శ్రీరామచంద్రుడు వెలసిన ప్రాచీన క్షేత్రాల్లో 'తమ్మర' ఒకటిగా కనిపిస్తుంది. ఈనెల 17న బుధవారం జరగనున్న సీతారాముల కళ్యాణానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఆలయ గోపురాలతో పాటు ప్రహరీ గోడ చుట్టూ రంగులు వేయించి విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం పరిధిలో ఈ క్షేత్రం వెలుగొందుతోంది. కొన్ని వందల సంవత్సరాల క్రితం ఇక్కడ హనుమంతుడి ఆలయం మాత్రమే ఉండేదట. ఆ తరువాత చాలా కాలానికి ఊళ్లో వాళ్లంతా కలిసి, హనుమంతుడి ఎదురుగా రామాలయాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నారు.అయితే ఆ ఊరిలో ఒక బాలుడి ద్వారా దైవం తన వాక్కును వినిపించింది. హనుమంతుడి ఆలయానికి సమీపంలోగల పుట్టలోనే సీతారాముల మూర్తి ఉందనీ, ఆ మూర్తిని వెకిలికి తీసి ప్రతిష్ఠ



చేయమని పలికిందట. దాంతో గ్రామస్థులు పవిత్రులై ఆ పుట్ట దగ్గరికి వెళ్లి చూడగా, లోపల స్వామివారి మూర్తి కనిపించింది. దాంతో అక్కడ ఆలయాన్ని నిర్మించి ఆ మూర్తిని ప్రతిష్ఠించారు. భద్రాచలంలో మాదిరిగానే ఇక్కడ కూడా స్వామివారి తొడపై సీతమ్మవారు కూర్చుని ఉండటం విశేషం. శ్రీరామనవమి రోజున స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ కల్యాణోత్సవాన్ని తిలకించడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తారు. ఇక్కడ స్వామివారి కళ్యాణం తిలకించేందుకు మహిళా భక్తులు ఎక్కువగా ఆసక్తి చూపిస్తుంటారు.భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ సిబ్బంది అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు దేవాలయ చైర్మన్ బత్తినేని వేణుగోపాల్ తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రం నుండి భారీ సంఖ్యలో భక్తులు హాజరు కానున్నారు. సుమారు పదివేల మందికి అన్నదాన కార్యక్రమం సైతం ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. దీంతో పోలీసులు సైతం రహదారి వెంట ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపిద్దాం



**చింతపల్లి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని గడియ గౌరారం గ్రామానికి చెందిన మండల బి ఆర్ ఎస్ నాయకుడు వరికుప్పల వెంకట రాములు అన్నారు. హైదరాబాదు నుంచి దేవరకొండ కు వెళ్తున్న నల్లగొండ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి , మండల కేంద్రంలోని సాయిబాబా సన్నిధానం వద్ద పార్టీ కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలు తెలిసి, రైతుల కష్టాలు ఎరిగిన నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి అని అన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన కృష్ణారెడ్డిని గెలిపిస్తే, ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తాగు, సాగునీటి సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నేతలు గండికోట అంజయ్య,వరికుప్పల రాజశేఖర్,ఎస్ కె జానీ,గండికోట వెంకటయ్య, ఆముల రాములు,వరికుప్పల పాపయ్య,తంగెళ్ల శ్రీను,పల్లపు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై సమీక్ష సమావేశం

- జిల్లా కలెక్టర్ తేజస్సు నందలాల్ పవర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపు ఆన్లైన్ లో వివరాలు అప్లోడ్ చేసి రైతులకు సకాలంలో డబ్బులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్సు నందలాల్ పవర్ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన 242 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నింటినీ పూర్తి స్థాయిలో ప్రారంభించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకుపంపించాలని, ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత 24 గంటల్లోపు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు.రైతులు పంట అమ్మిన 48 గంటల్లో రైతులకు నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు ఎప్పటికప్పుడు వివరాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. జిల్లాలోని మిల్లుల నుంచి రావాల్సిన సి.యం.ఆర్ బియ్యం సకాలంలో అందించే విధంగా ఉప తహసిల్దార్ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు. గత మూడు సీజన్లకు సంబంధించి మిల్లర్లు కార్పొరేషన్ కు అందించాల్సిన 18వేల మెట్రిక్ టన్నుల పెండింగ్ ధాన్యాన్ని ఏప్రిల్ 30వ తేదీ లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో నాణ్యత లేని బియ్యం ఇచ్చిన మిల్లర్లకు నోటీసులు పంపి ధాన్యాన్ని వెనక్కి పంపామని, బదులుగా వారి నుంచి నాణ్యమైన ధాన్యం తిరిగి సేకరించాలని ఆదేశించారు.సమావేశంలో డీ.ఎస్.వో శ్రీనివాసులు, డీఎం




ప్రవీణ్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, డీఆర్డీవో పీడీ, డీటీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

- ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దేవేంద్ర సింగ్ చౌహాన్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
యాసంగి సీజన్ కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాలలో ప్రభుత్వపరంగా నెలకొల్పిన కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో ఇప్పటికే 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయడం జరిగిందని, ధాన్యం విక్రయించిన రైతులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దేవేంద్ర సింగ్ చౌహాన్ తెలిపారు. మంగళవారం ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తదితరులతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం అయ్యారు. అనంతరం గుండారం గ్రామంలోని జై గణేష్ ప్యాడి ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్(రైస్ మిల్)ను సందర్శించి, ధాన్యం మర పడుతున్న తీరును, స్టాక్ నిల్వలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందల్వాయి మండలంలోని గన్నారం, చంద్రయాన్ పల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించి, మాయిశ్చర్ యంత్రం ద్వారా తానే స్వయంగా తేమ శాతాన్ని కొలిచారు. 17 శాతానికి లోబడి తేమ శాతం ఉండేలా చూసుకోవాలని, ఈ మేరకు ఎఫ్.ఏ.క్యూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తెచ్చేలా వారికి అవగాహన కల్పించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అధికారులకు సూచించారు. కేంద్రాలలో రికార్డులను పరిశీలించి, ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు అనే వివరాలను ఆరా తీశారు. ఈ కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులు పల్లా సందీప్, మల్లయ్య, చెవుల పెద్ద సాయిలును సెల్ ఫోన్ ద్వారా సంప్రదించి, బిల్లుల చెల్లింపులు జరిగాయా?...కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఎదురయ్యాయా?...సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంది?... తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. బిల్లులు తమ బ్యాంకు ఖాతాలలో జమ అయ్యాయని, కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, సకాలంలో ధాన్యం తూకం జరిగిందని రైతులు తెలుపగా, ప్రిన్సిపల్ కార్యదర్శి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దేవేంద్ర సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు, రైస్ మిల్లర్లు ఇబ్బందిపడకూడదనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని అన్నారు. జిల్లా పర్యటనకు హాజరైన ప్రిన్సిపల్ సెక్రెటరీ డీ.ఎస్.చౌహాన్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ, బిల్లుల చెల్లింపులు, సీఎంఆర్ కేటాయింపులు తదితర వాటిపై ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఇదివరకటితో పోలిస్తే రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మిల్లింగ్ తదితర అంశాలలో ప్రస్తుతం పరిస్థితిలో ఎంతో మార్పు వచ్చిందని, స్పష్టమైన ప్రగతి కనిపిస్తోందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి కూడా ఆశించిన రీతిలో సహాయ, సహకారాలు లభిస్తున్నాయని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు. అయితే, సీ.ఎం.ఆర్ కేటాయింపులు లక్ష్యానికి అనుగుణంగా సకాలంలో జరిగేలా ధాన్యం మిల్లింగ్ చేయాలని మిల్లర్లకు సూచించారు. ముఖ్యంగా పారాబాయిల్డ్ బియ్యం నిల్వల అవసరం ఎక్కువగా ఉన్నందున ఏమాత్రం విరామం లేకుండా మిల్లింగ్ జరిపించాలని అన్నారు. తెలంగాణతో పాటు కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు సైతం మన రాష్ట్రం నుండే బియ్యం ఎగుమతి జరుగుతున్నందున నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. మిల్లింగ్ విషయంలో నిజామాబాద్ జిల్లా రైస్ మిల్లర్లకు మంచి పేరు ఉందని, దానిని నిలబెట్టుకోవాలని సూచించారు. రబీ సీజన్ ధాన్యం సేకరణ కోసం జిల్లాలో 480 కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రిన్సిపల్ సెక్రెటరీ డీ.ఎస్.చౌహాన్ దృష్టికి తెచ్చారు. నిజానికి 466 కేంద్రాలను ఏర్పాటు చేసి, 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకోగా, రైతుల అవసరాలను గుర్తిస్తూ మొత్తం 480 కేంద్రాలను అందుబాటులో ఉంచామన్నారు. వీటిలో ఇప్పటికే 373 కేంద్రాలలో కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని, లక్షా 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ. 98 కోట్ల బిల్లులను రైతులకు చెల్లించడం జరిగిందన్నారు. గన్నీ బ్యాగుల కొరత లేదని, 90 లక్షల వరకు అందుబాటులో ఉన్నాయని, కొత్త గన్నీ బ్యాగులు కూడా జిల్లాకు సరఫరా అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. సీ.ఎం.ఆర్ లక్ష్య సాధనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, డీ ఎస్ ఓ చంద్ర ప్రకాష్, సివిల్ సప్లైస్ డీ.ఎం జగదీశ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లాకు చేరుకున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ చౌహాన్ కు ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద జిల్లా అధికారులు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.

## పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్




**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
పార్లమెంటు ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు అన్ని విధాలా సిద్ధంగా ఉండాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పార్లమెంటు ఎన్నికల సన్నద్ధత పై అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్(రెవెన్యూ ) యం. నగేశ్ తో కలిసి నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. నోడల్ అధికారులకు కేటాయించిన విధులను నిబద్ధతతో బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆర్.పి. యాక్ట్ కింద చర్యలు తప్పవని హెచ్చరించారు. కొత్త ఓటర్ల దరఖాస్తులు పరిశీలించి ఓటరు జాబితా సిద్ధం చేయాలని, ఆగ్జిలరి పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ఓటరు జాబితాను జాగ్రత్తగా విడుదల చేయాలని తెలిపారు. ప్రతి ఒక అధికారి ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను మరోసారి ప్రతి పేజిని తప్పనిసరిగా చదవాలని సూచించారు. మే 3 నుండి 8వ తేదీ వరకు నిర్వహించే పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేశన్ సెంటర్లు, హోమ్ ఓటింగ్ కు సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈవీఎంల తరలింపు, అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టర్ అధికారులకు వాహనాల కేటాయింపు, పోలింగ్ సిబ్బందికి కావల్సిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో పద్మావతి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, అందరు నోడల్ అధికారులు, సి. సెక్షన్ ఎలక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల యంత్రాంగాలు సిద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరిచందన




**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల యంత్రాంగాలు సిద్ధంగా ఉండాలని నల్గొండ జిల్లా కలెక్టర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన కోరారు. మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆమె వరంగల్ -ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలతో సంబంధం ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకుగాను ఆయా జిల్లాల నుండి అవసరమైన సిబ్బంది వివరాలను, అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్స్ ల వివరాలను తక్షణమే సమర్పించాలని కోరారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల రూట్ మ్యాప్, ఇంటర్మీడియటరి డిస్ట్రిబ్యూషన్ ,రిసెప్షన్ కేంద్రాల వివరాలను సైతం సమర్పించాలని కోరారు. ఆయా జిల్లాల నుండి జిల్లా కలెక్టర్లు, నల్గొండ రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- 30వ వార్డు కాంగ్రెస పార్టీ మాజీ కౌన్సిలర్ ఆలగడప గిరిధర్ ఆధ్వర్యంలో చేరికలు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరి సన్నాహక సమావేశంలో భాగంగా మంగళవారం 30 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆలగడప గిరిధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను చూసి 30 మంది కార్యకర్తలు ఆకర్షితులై ఆలగడప గిరిధర్ కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. పార్లమెంటరీ సన్నాహక సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ఆలగడప గిరిధర్ ఆధ్వర్యంలో 100 మంది బైకులతో,1000 మంది కార్యకర్తలతో సన్నాహక సమావేశానికి భారీ ర్యాలీగా బయలుదేరి కేరింతలతో, డబ్బులతో,నినాదాలతో 30 వ వార్డు అంతా తిరిగిన అనంతరం ఎన్ఎస్పి క్యాంపు లో జరిగే సమావేశానికి భారీ సంఖ్యలో హాజరయ్యారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి రఘువీర్ రెడ్డి ని భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జులు వార్డు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 18 నుండే నామినేషన్ల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన




**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
లోకసభ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18న నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు, ఆ రోజు నుండే నామినేషన్ల స్వీకరణ ఉంటుందని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి , నల్గొండ లోక సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల18 వ తారీఖు నుండి 25వ తారీకు వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నల్గొండ కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. నామినేషన్ కి ముందే ఎన్నికల ఖర్చు నిర్వహణ కోసం ఏదేని జాతీయ బ్యాంకులో బ్యాంకు ఖాతా తెరవాలని , నామినేషన్ వేసే ముందు బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలన్నారు. నల్గొండ లోకసభ నియోజకవర్గంలో 2061 పోలీస్ స్టేషన్లో 17 లక్షల 22,521 మంది ఓటర్లు ఉన్నారని , వీరిలో 18-19 వయసు గ్రూపు వాళ్ళు 60116 మంది ఓటర్లు ఉండగా,85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్స్ 9587 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. ఈ సీనియర్ సిటిజన్స్ కి హోం వోటింగ్ సదుపాయం కల్పించామని చెప్పారు. వీరితో పాటు పిడబ్ల్యుడి ఓటర్స్ 33865 మంది,736 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారన్నారు .నామినేషన్ల స్వీకరణ సందర్భంగా 100 మీటర్ల పరిధిలో ఇతరులకు అనుమతి ఉండదని. అభ్యర్థి తో పాటు మరో నలుగురు వ్యక్తులు, మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని అన్ని టీమ్స్ నోడల్ ఆఫీసర్స్ సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. ఆన్లైన్లో అయితే సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని, ఆఫ్లైన్లో అయితే 6 ఏ ఆర్ ఓ కార్యాలయాలలో అనుమతులు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ, ఇప్పటివరకు 9.18 కోట్ల విలువగల నగదు , మద్యం,ఆభరణాలు సీజ్ చేశామని, 3 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టులు వాడపల్లి నాగార్జునసాగర్ అడవిదేవులపల్లిలో ఏర్పాటు చేసి తనిఖీ పటిష్టం చేశామన్నారు. వీటితోపాటు ఇంటర్ డిస్టిక్ చెక్ పోస్ట్ ల ను ఏర్పాటు చేశామని , ఎక్కడ ఏ చిన్న అనుమానం వచ్చినా తనికి చేసి కేసులు నమోదు చేస్తున్నామని ,ఇప్పటివరకు 184 కేసులలో నగదు ఆభరణాలు వంటివి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్, మీడియా నోడల్ అధికారి ,పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, కేంద్ర ప్రభుత్వ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వరరావు, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యు. వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.

## దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం కొనసాగుతుంది

- ఇంటింటికి బీజేపీ ప్రచారంలో ఎంపీ అరవింద్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ నగరంలోని 35వ డివిజన్ పరిధిలో గల హమాల్ వాడి ప్రాంతంలోని ఇంటింటి ప్రచారంలో భాగంగా విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం కొనసాగుతుందని అన్నారు. ఎక్కడ చూసినా ప్రజలు సుస్థిర పాలన కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, అదేవిధంగా దేశంలో రామరాజ్యం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. త్వరలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూలబోతుందని ఎంపీ జోస్యం చెప్పారు. ఆగస్టు తర్వాత రేవంత్ రెడ్డి రైతులకు రైతుబంధు అందిస్తానని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. అప్పటివరకు ఈ ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందా ఊడుతుందా తెలియని కాంగ్రెస్ నేతలకు ముఖ్యమంత్రికి ఆగస్టు తర్వాత రైతుబంధు ఇస్తానని అనడం సిగ్గుచేటు అన్నారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ జిల్లా చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డి రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ, నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజేశ్వర్ కు సీఎం రేవంత్ రెడ్డి పార్టీ కండువా వేసి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. నిజామాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పుడే రాజేశ్వర్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. గతంలో ఒకసారి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మంగళవారం అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ డి రాజేశ్వర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ తనను గల్లీ కౌన్సిలర్ మొదలుకొని ఎమ్మెల్సీగా , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా, ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశాలు ఇచ్చిందని తనకు రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్ పార్టీ లోకి తిరిగి రావడం ఆనందాన్నిచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# బీజేపీ పార్టీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చింది

- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాయి
- సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు పనిచేయనివ్వరు
- ప్రజల అభీష్టం మేరకే సంకల్ప పత్రం
- నిజామాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
భారతీయ జనతా పార్టీ ప్రజలకు ఏమి అవసరమో, ఏమి కావాలో అదే చేస్తుందని గడిచిన రెండు పర్యాయాలు మోడీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిందని నిజామాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ధర్మపురి అరవింద్ విలేకరులతో మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో ప్రజల అభీష్టం మేరకు ప్రజాకర్షక పథకాలే లేకుండా ప్రజలకు ఏమి కావాలో తాము ఐదేళ్లలో ఏమి చేయబోతున్నాము వాటి గురించి మాత్రమే మేనిఫెస్టో బదులు సంకల్ప పత్రాన్ని రూపొందించినట్లు అరవింద్ పేర్కొన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించారని ఎద్దేవా చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నిధులు మిగులు ఉండడం అనేది ఎనిమిదవ వండర్ గా అభివర్ణించారు. వాటిని ప్రజల ఆకాంక్షల మేరకు, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఖర్చు చేయలేని పరిస్థితి ఉందన్నారు. ఖమ్మం నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలే సంబంధిత నిధులను ఖాళీ చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి పార్లమెంట్ ఎన్నికల తరువాత ఈ విషయం హితబోధ కలుగుతుందని ఎన్నికల్లో ఓడిపోతే ఆయన పదవికి గండం ఉందన్నారు. రేవంత్ రెడ్డి లాంటి నాయకుడు కాంగ్రెస్ పార్టీలో ఉండడం దరిద్ర మన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డిని సీఎం చేసినందుకు ఆయన ఢిల్లీకి మూటలు మోస్తున్నారని వ్యాఖ్యానించారు. ఓడిపోయే సీట్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ లో లుకలుకలు ప్రారంభమయ్యాయని రేవంత్ రెడ్డిని నాయకులే నిలదీస్తున్నారని ఎంపీ అరవింద్ అన్నారు. ప్రధాని మోడీ జేపీ నడ్డా ఆధ్వర్యంలో దేశం పురోగమిస్తుందని వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే నినాదంతో ప్రజల ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుస్తుందని అందుకు అనుగుణంగానే సంకల్ప పత్రం ప్రజల అభిప్రాయాల మేరకే తయారు చేయడం జరిగిందని అందులో సలహాలు సూచనలు స్వీకరించిన తర్వాతనే తయారు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే హిందుత్వంపై ఆ పార్టీ స్టాండ్ ఏమిటో బహిర్గతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులను పని చేయనివ్వరని కేవలం అది కుటుంబ పార్టీ అని చేతలు చేయతలని ఉండనిస్తారన్నారు. యూనిఫామ్ సివిల్ కోడ్ పై కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని తెలుపాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ అధికారంలోకి ఉన్నంతవరకు రోహింగ్యాలను బంగ్లాదేశీయులను చొరబాటుదారులుగా రాకుండా కట్టడి చేస్తామన్నారు. తాను ఎంపీగా గెలిచిన తర్వాత నిజామాబాద్ కు పసుపు బోర్డు తెచ్చానన్నారు. నిజామాబాద్ జిల్లాలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ల తో పాటు బాసర్, త్రివేణి సంగమం, శ్రీరామ్ సాగర్ బ్యాక్ వాటర్ పై కొత్త ప్రాజెక్టుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో జైలు నుంచి విడుదల కాదన్నారు. ఇప్పటికే ఈ అరెస్టు చేయగా తాజాగా సిబిఐ కూడా అరెస్టు చేసిందని ఆమెకు బెయిల్ రావడం అన్నది కుదరదని కుండబద్దలు కొట్టారు. లిక్కర్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత సీఎం కేజీ రివాల్ అరెస్టు కావడంతో అది ప్రజల పార్టీ కాదని పాపాల పార్టీగా ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. దేశంలో ఐదేళ్లకు ఒకసారి గ్రామపంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు ఎన్నికలు జరగాలని వన్ నేషన్ వన్ ఎలక్షన్ నినాదంతో బిజెపి పార్టీ పనిచేస్తుందన్నారు. తద్వారా లక్షల కోట్ల ఆదాయం మిగులుతోపాటు నల్లధనం ఉండదని దేశం ప్రపంచంలోనే రెండో మూడవ ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చెందుతుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. దేశంలో అవినీతి అక్రమాలను బిజెపి పార్టీ ఉపేక్షించదని ప్రధానంగా పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం పై సీరియస్ గా ఉన్నామని భవిష్యత్తులో ఎలాంటి పునరావృత్తం కాకుండా కఠిన చట్టాలను తయారు చేశామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రాజ్యమంటే రైతులను గోస పెట్టడమేనా..

**కరీంనగర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
మార్పు తెస్తాం, ప్రజలను ఉద్ధరిస్తాం, రైతు రాజ్యం తెస్తాం.అన్న మాయమాటలు నమ్మి కాంగ్రెస్ కు ఓట్లేస్తే తమకి కష్టాలు కన్నీళ్లే మిగులుతున్నాయని కాంగ్రెస్ ను నమ్మి కయ్యిలో పడ్డట్టు అయిందని వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామానికి చెందిన రైతులు కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రహారంలో హనుమాన్ ఆలయంలో స్వామివారిని దర్శించుకుని కరీంనగర్‌కు తిరుగు ప్రయాణంలో వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం వద్ద రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కనిపించగా తన వాహనాన్ని నిలిపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, వరికోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి చేరిన కూడా ప్రభుత్వం ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను



ప్రారంభించడంలో నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.ఎన్నికల సమయంలో రైతులకు క్వింటాలుకు 500ల భోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని ఇప్పుడు కొనుగోళ్లు చేస్తే రైతులకు భోనస్ ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్లు చేపట్టడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే భోనస్ దేవుడెరుగు కానీ కనీస మద్దతు ధర దక్కడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.యాసంగి సీజన్ పంటకు భోనస్ ఇస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు వచ్చే పంట నుంచి భోనస్ ఇస్తామని మాట్లాడటం ఏంటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయడం తగదని...ఇచ్చిన మాట ప్రకారం ఈ యాసంగి పంటకు 500ల భోనస్ ఇవ్వాలని అన్నారు.డిసెంబర్ 9న 2లక్షల రుణమాఫీ చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు మళ్లీ ఆగస్టు నెలలో ఋణమాఫీ చేస్తామని కొత్త రాగం అందుకున్నారని పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు దండుకోవడం కోసమే రేవంత్ రెడ్డి కొత్త రాగం అందుకున్నారని విమర్శించారు.గ్రామాల్లో రైతులు వరిధాన్యం తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు పోసినప్పటికి ఎప్పుడు కొంటారో తెలియక దళారులకు 1800ల ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంఐఎం చీఫ్ వాజుద్దీన్



**కరీంనగర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
కరీంనగర్ జిల్లాకు చెందిన మాజీ యంఐయం చీఫ్ వాజుద్దీన్ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సమక్షంలో, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పిసిసి అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వాజుద్దీన్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు.

## శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో రాములోరి కల్యాణానికి ఏర్పాటు

**జమ్మికుంట, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలోనీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో, రైల్వే స్టేషన్ సమీపంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నేడే బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం వైభవంగా కన్నుల పండుగగా జరగనుంది. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సర్వసిద్ధం చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు డింగరి ప్రవీణాచార్యులు, ఎల్లబాక పణి శర్మ, దేశ్ముఖ్ విజయ్ శర్మ తెలిపారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో బుధవారం ఉదయం 10:40 నిమిషాలకి సీతారామ కళ్యాణం నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## రాములోరికి నరసింహుడి ముత్యాల తలంబ్రాలు



**జమ్మికుంట, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
అపర భద్రాద్రి ఇల్లంతకుంట మండల కేంద్రంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుండి పట్టు వస్త్రాలు ముత్యాలు తలంబ్రాలను అందించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుండి స్వామివారికి పట్టు వస్త్రాలను అక్షింతలు తలంబ్రాలు ధర్మపురి ఆలయ ఈవో ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లంతకుంట రాముల వారి ఆలయంలో అందించినట్లు ఆలయ ఈవో తెలిపారు.

## యుకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పత్రాల బహుకరణ

**కరీంనగర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
ప్రాథమిక విద్య విద్యార్థులకు చాలా కీలకమైనదని వారికి అవగహన కల్పించడానికై అన్ని రకాలుగా సమాచారం అందించాలని తద్వారా వారికి విషయాల సులభంగా అర్థమవుతాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి స్థానిక, కిసాన్నగర్ లోని అల్ఫోర్స్ శ్రీ విద్యాభారతి స్కూల్లో యుకెజీ విద్యార్థులకు గ్రాడ్యువేషన్ డే పేరుతో నిర్వహింపబడిన ప్రశంస పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు వివిధ రకాలుగా సమాచారం అందించాలని మరియు వారికి పరిశోధనాత్మంగా సమాచారం అందించి ఆసక్తి పెంపొదించాలని కోరారు. ప్రాథమిక విద్యలో చాలా విషయాలు ఉంటాయని వాటిని విద్యార్థులకు వివిధ రకాలుగా ఆసక్తి పెంపొదించే విధంగా పోటీతత్వం పెరిగేలా విద్యనందించాలని చెప్పారు. వివిధ సందర్భాలను విశ్లేషించి ముందుంజలో ఉండే విధంగా ప్రేరేపించాలని సూచించారు. తల్లితండ్రులు కూడా పిల్లలకు వివిధ విషయాలను చాలా సృజనాత్మకంగా మరియు వినూత్నంగా తెలియపర్చి అగ్రగామిగా నిలిపి ఆదర్శంగా ఉండాలని కోరారు. నేడు వివిధ అభివృద్ధి చెందిన దేశాలు సైతం చాలా ఉత్తమమైన భోధన పద్ధతులను అవలంభిస్తూ అభివృద్ధిని రెట్టింపు చేస్తున్నదని చెప్పారు.తరగతి గదుల్లో విద్యార్థులకు చాలా విషయాలు తెలియపరిచేవి ఉంటాయని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా మారి విద్యార్థులకు వివిధ విషయాల పట్ల అవగహన కార్యక్రమాలు నిర్వహించి ముందుకు కొనసాగలని చెప్పారు.



అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో యుకెజీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రతిభావంతులకు ప్రతాలను సమర్పించే విధంగానే చిన్నారులకు ప్రతాలను అందచేయడం జరిగిందని తెలిపారు. విశ్వవిద్యాయాల్లో విద్యార్థులకు ఏ విధంగా గ్రాడ్యువేషన్ కార్యక్రమాన్ని అదే రీతిలో చాలా చక్కగా నిర్వహించడం జరుగుతుందని హార్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యర్థులకు ప్రాథమికంగా పరీక్షను నిర్వహించి ప్రతిభ ఆధారంగా పత్రాలను ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ఆలపించిన రైమ్స్, స్టోరీస్, పజల్స్ వివిధ ఫన్నీ గేమ్స్ కార్యక్రమానికి వన్నె తెచ్చా యి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పన్నుల విషయంలో ప్రజల సహకారం మరువలేనివి

- అడ్వాన్స్ టాక్స్ చెల్లిస్తున్న పట్టణ ప్రజలు
- పన్నుల వసూలే లక్ష్యంగా పనిచేస్తున్న సిబ్బంది
- అడ్వాన్స్ టాక్స్ చెల్లించి ఐదు శాతం రాయితీని పొందండి
- జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్

**జమ్మికుంట, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో 2024 -2025 సంవత్సరానికి గాను అడ్వాన్స్ పన్నుల వసూలు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని పట్టణ ప్రజలు స్పందించి అడ్వాన్స్ టాక్స్ చెల్లిస్తున్నారని ఇదే స్పిరిట్ తో మున్సిపల్ సిబ్బంది కూడా కష్టపడి పని చేస్తున్నారని జమ్మికుంట మున్సిపల్ ఎండి ఆయాజ్ తెలిపారు. 2024 - 2025 సంవత్సరానికి గాను మున్సిపల్ పరిధిలో అడ్వాన్స్ ఇంటి పన్ను నల్ల పన్ను ఆస్తి పన్నులు ఇతరత్రా పనులు ముందస్తుగా చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి అడ్వాన్స్ టాక్స్ చెల్లిస్తూ రాయితీని పొందుతున్నారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. అడ్వాన్స్ పన్నుల విషయంలో పట్టణ ప్రజల సహకారం మరువలేనిదని మున్సిపల్ అభివృద్ధి కొరకు తమ వంతు బాధ్యతగా



ముందస్తు పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధిలో వారు కూడా భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. గత సంవత్సరం మున్సిపాలిటీ కి రావాల్సిన అన్ని రకాల పన్నులు దాదాపు 95% వసూల్ అయ్యాయని సకాలంలో చెల్లించి పట్టణ ప్రజలు మిగతా మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. మున్సిపల్ సిబ్బంది కూడా ఓపికతో పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తూ పన్నులు వసూలు చేయడం గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో కూడా మున్సిపల్ సిబ్బంది ఇదే ఉత్సాహంతో ముందుకు వెళుతూ జమ్మికుంట మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి వసంత ఉత్సవాలు

**కరీంనగర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
కరీంనగర్‌లోని 33వ డివిజన్ భగత్ నగర్ హెలీప్యాడ్ ప్రసన్నాంజనేయ దేవాలయంలో సీతారామచంద్ర స్వామి వారి వసంత ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. రేపు అంగరంగ వైభవంగా జరగబోయే సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రసన్నాంజనేయ దేవాలయంలో మంగళవారం రోజు సీతమ్మరామయ్యలకు నామకరణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై సీతారాములకు నామకరణం చేసి నక్షత్ర హోమంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులతో కలిసి పసుపు కొమ్ములు, వడ్లు దంచుట, తలంబ్రాలు కలిపే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రసన్నాంజనేయ దేవాలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం



చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ,రేపు లోకకళ్యాణార్థం కన్నుల పండగలా సాగే సీతమ్మ రామయ్యల కళ్యాణ మహోత్సవానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. సీతారాముల కళ్యాణంను వీక్షించి... ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ఉపేందర్, కన్నం శ్రీనివాస్, రాము, పండగ నాగరాజు, సత్యం, రాజ్ ప్రభాకర్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసీతారామ చంద్రస్వామి ఎదుర్కోళ్ళ మహోత్సవం



**కరీంనగర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
శ్రీ సీతారామ చంద్రస్వామి ఆశిస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని మరియు లోకకళ్యాణార్థమై వివిధ పూజా కార్యక్రమాలను చేపట్టి ఆటంకాలు లేని జీవితాన్ని అనుభవించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి స్థానిక క్రిస్టియన్ కాలనీ వారి స్వగృహంలో శ్రీ రామనవమి సందర్భంగా నిర్వహించిన ఎదుర్కోళ్ళ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు రాముడిని ఆదర్శంగా తీసుకొని ఉత్తమంగా జీవించాలని కోరుతూ ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయం చేయాలని ఎటువంటి స్వార్థం పెంపొదించవద్దని కోరారు. ఈ సంవత్సరం శ్రీరామనవమిని చాలా వైభవంగా జరుపుకుంటారని అందుకు ప్రధాన కారణం అయోధ్య రామమందిర ప్రారంభోత్సవమని గుర్తుచేస్తూ రామ నామం చాలా శక్తివంతమైనదని తెలుపుతూ తల్లితండ్రుల పట్ల వహించే శ్రద్ధకు మారుపేరు శ్రీరాముడని సోదరభావానికి వారు పర్యాయపదమని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఆలపించిన పలు ఎదుర్కోలు పాటలు రాముని కళ్యాణ ఘట్టం వివరణ చాలా స్ఫూర్తి నింపిది. కార్యక్రమనంతరం విచ్చేసిన వారందరికి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## బండి సంజయ్ గెలుపే లక్ష్యంగా బీజేపీ శ్రేణుల ఇంటింట ప్రచారం



**జమ్మికుంట, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపే లక్ష్యంగా ఆయన కి మద్దతుగా జమ్మికుంట పట్టణంలో బిజెపి శ్రేణులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఆబాది జమ్మికుంట 13వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత అత్యధికంగా దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని అభివృద్ధి చేయకుండా స్కామ్ లతోని దేశాన్ని అధోగతి పాలు చేసిందని దుయ్యబట్టారు. గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో ఉన్న నిమ్మజాతి ప్రజలకు కూడా కేంద్ర ప్రభుత్వ పథకాలు అందే విధంగా మోడీ ప్రభుత్వం కృషి చేసిందని కొమ్ము అశోక్ తెలిపారు. గతంలో భారత దేశం ఆర్థికంగా ప్రపంచంలో వెనుకబడిన దేశాల జాబితాలో ఉండేదని, కానీ నరేంద్ర మోడీ పరిపాలన దక్షత వలన ఈరోజు ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతదేశం చేరిందని, ఇది పూర్తిగా నరేంద్ర కృషి ఫలితమేనని కొనియాడారు. కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి 370 ఆర్టికల్, అయోధ్యలో రామ మందిర నిర్మాణం, త్రిబుల్ తలాక్ వంటి అనేక సమస్యలను ఎలాంటి గొడవలు లేకుండా పరిష్కరించినటువంటి గొప్ప విజన్ వున్న నాయకుడు నరేంద్ర మోడీ ని బిజెపి కార్యకర్తలు కితాబిచ్చారు.వికసిత భారత్ నిర్మాణమే నరేంద్ర మోడీ లక్ష్యమని దానికి అనుకూలంగానే మోడీ ప్రభుత్వం అనేక రకాల పథకాలను తీసుకువచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు ఇన్చార్జి కొమ్ము అశోక్, బూత్ అధ్యక్షులు నేదురు రాము, ప్రధాన కార్యదర్శి బోయిన గంగాధర్, కైలాస కోటి గణేష్, ఎర్ర వెంకటేష్ ,రంజిత్, శంకర్, సురేష్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'సర్కారీ' విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీస్తా..

- ఇంపాక్ట్ ట్రెయినర్ అన్నం ప్రవీణ్



**జమ్మికుంట, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
ఇంపాక్ట్ 'ట్రెయిన్ ది ట్రెయినర్-138 బ్యాచ్' శిక్షణా కార్యక్రమం ద్వారా తాను ఎన్నో విషయాలను తెలుసుకున్నానని ఇంపాక్ట్ ట్రెయినర్ అన్నం ప్రవీణ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులకు చెబుతానని స్పష్టం చేశారు. వారు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచేటట్లు, వారు మానసికంగా ఒత్తిడికిలోను కాకుండా చదువులో అభివృద్ధి చెందేటట్లు కృషి చేస్తానని వెల్లడించారు. ముఖ్యంగా సర్కారీ స్కూళ్లు, కాలేజీల స్టూడెంట్స్ లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారు భవిష్యత్తులో ఏది సాధించాలనుకుంటున్నరో దానిపై అవగాహన కల్పించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దేందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ద్వారా తమ వంతు కృషి చేస్తానని అన్నం ప్రవీణ్ పేర్కొన్నారు.ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.ఆది నారాయణ రెడ్డి అధ్వర్యంలో 'ట్రెయిన్ ది ట్రెయినర్-138 బ్యాచ్' ను సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ అయింది. ఈ ట్రైనింగ్ లో భాగంగా అటెండెన్స్, అసైన్మెంట్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న టీఆర్ఎస్ కౌన్సిలర్

- సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- జమ్మికుంట ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్
- ఇదే బాటలో మరికొంతమంది మునిసిపల్ కౌన్సిలర్లు..

**జమ్మికుంట, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఇప్పటికే 30 వార్డులు ఉన్న జమ్మికుంట మున్సిపాలిటీలో 16 మంది మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత వారం రోజుల క్రితం జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ స్వప్న కోటి కూడా టిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా జమ్మికుంట ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శ్రీపతి నరేష్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్



నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. కొత్త పాత అనే తేడా లేకుండా కార్యకర్తలు నాయకులు సమన్వయంతో కలిసి పనిచేసే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం శ్రీపతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నా ప్రస్థానం కూడా కాంగ్రెస్ పార్టీ నుండి మొదలైందని తిరిగి తన సొంత గూటికి వచ్చిన ఆనందం ఉందని ఆయన అన్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో మరికొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని ఇదే జరిగితే నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీకి కష్టకాలం ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిని రవి టిపిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి నాయకులు గూడెపు సారంగపాణి నాయకులు దేశాన్ని కోటి మోలుగూరి సదయ్య గడ్డం దీక్షిత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఇంట్లోనే చక్కగా తయారుచేసుకునే ఫేస్‌ప్యాక్



## శనగపిండిలో వీటిని కలిపి ప్యాక్ వేస్తే ముఖం కాంతివంతం

పెరిగిన ఎండల కారణంగా చర్మం, జుట్టు ఆరోగ్యం దెబ్బతిని అందవిహీనంగా మారతాయి. ఇలాంటి వాతావరణంలో హెయిర్, స్కిన్ కేర్ అవసరం. ఎండల కారణంగా చాలామందికి మొటిమలు, ముఖ రంగు తగ్గడం వంటి అనేక స్కిన్ ప్రాబ్లమ్స్ వస్తాయి. దీనికి ఎండతో పాటు దుమ్ము కూడా కారణంగా వీటన్నింటికీ చెక్ పెట్టాలంటే ఇంట్లోనే చక్కగా తయారుచేసుకునే ఫేస్‌ప్యాక్ అవసరం. అది ఎలా తయారు చేయాలి. ఏమేం పదార్థాలు కావాలో తెలుసుకోండి.




**శనగపిండి...**అందాన్ని పెంచడంలో శనగ పిండి చాలా బాగా పనిచేస్తుంది. ఇది చనిపోయిన చర్మకణాలను తొలగించడంలో సాయపడుతుంది. ఇందులోని అనేక భాగాలు చర్మానికి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తాయి. శనగ పిండిలో జింక్ ఉంటుంది. ఇది చర్మాన్ని మృదువుగా చేసి కాంతివంతంగా కనిపించేలా చేస్తుంది. ఇందులోని ప్రత్యేక గుణాలు చర్మంపై స్క్రబ్‌లా పనిచేస్తాయి.



**పెరుగు...**చర్మాన్ని కాపాడేందుకు పెరుగు కూడా చాలా బాగా పనిచేస్తుంది. పెరుగు చర్మ, బ్యాలెన్స్‌ని మెరుగ్గా చేస్తుంది. ఇందులోని లాక్టిక్ యాసిడ్ చర్మానికి మేలు చేస్తుంది. మృతకణాలని తొలగించి చర్మాన్ని మృదువుగా మార్చడంలో పెరుగు హెల్ప్ చేస్తుంది. ఇందులోని తేమశాతం చర్మాన్ని పొడిబారకుండా చూస్తుంది. దీని వల్ల చర్మానికి పోషణ అందుతుంది.

**కాఫీ..** కాఫీ పౌడర్ కూడా చర్మంపై మంచి స్క్రబ్‌లా పని చేస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ అనేక చచర్మ సమస్యల్ని దూరం చేస్తాయి. కాఫీ పొడి చర్మం కాంతివంతంగా, మృదువుగా మారడానికి హెల్ప్ చేస్తుంది. నేడు చాలా బ్యూటీ ప్రోడక్ట్స్‌లో కాఫీని వాడతారు. ఇందులోని నేచురల్ గుణాలు చర్మ రంగుని మెరుగ్గా చేస్తాయి.





**పసుపు...** చర్మ సంరక్షణలో పసుపు కూడా కీ రోల్ పోషిస్తుంది. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ కూడా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి తెల్లని రంగుని పెంచుతాయి. పసుపులోని కర్కుమిన్ చర్మంలో అదనపు మెలనిన్ ఉత్పత్తిని తగ్గించేందుకు హెల్ప్ అవుతుంది. జిడ్డు చర్మానికి పసుపు చాలా మంచిది.

**ప్యాక్ ఎలా తయారు చేయాలంటే..** ఈ మాస్క్ కోసం ఓ చెంచా శనగపిండిలో 1 టీ స్పూన్ కాఫీ పౌడర్ అవసరం అవుతుంది. అందులో చిటికెడు పెరుగు వేయండి. దీనిని ప్యాక్‌లా చేసి ముఖానికి అప్లై చేసి ఆరిన తర్వాత క్లీన్ చేయండి. దీని వల్ల చర్మం కాంతివంతంగా మారి బ్లాక్ హెడ్స్ దూరమవుతాయి.



**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

## ముల్లంగి పరోటా తయారీ విధానం



**ముల్లంగి పరోటా కావలసిన పదార్థాలు:** గోధుమపిండి: రెండు కప్పులు, ముల్లంగి తురుము: ఒక కప్పు, పచ్చిమిర్చి: రెండు, అల్లం: అంగుళం ముక్క, ఆమ్‌చూర్, గరం మసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, చాట్ మసాలా: ఒక టీస్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, కొత్తిమీర తురుము: కొద్దిగా, నూనె: సరిపడా.

**ముల్లంగి పరోటా తయారీ విధానం:** ముందుగా గోధుమపిండిలో ఉప్పు, ఒక టేబుల్‌స్పూన్ నూనె వేసి తగినన్ని నీళ్లుపోసి చపాతీ పిండిలా కలిపి అరగంటపాటు నానబెట్టుకోవాలి. ముల్లంగి తురుములోని నీళ్లను గట్టిగా పిండి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ముల్లంగి తురుము, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, అల్లం, ఆమ్‌చూర్, గరం మసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, చాట్‌మసాలా, తగినంత ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు గోధుమపిండి తీసుకుని కొద్దిగా ఒత్తుకుని మధ్యలో ముల్లంగి తురుము పెట్టి అంచులు మూసి పరోటాలా ఒత్తుకోవాలి. పెనం వేడయ్యాక రెండువైపులా నూనెవేసి కాల్చుకుంటే ముల్లంగి పరోటా సిద్ధం.

## అవని

మీరెప్పుడైనా 'డిమెర్ కిచురి'ని టేస్ట్ చేశారా..

### నిమిషాల్లో రెడీ చేసుకోవచ్చు..!



డిమెర్ కిచురి..! ఇది బెంగాలీ స్పెషల్ వంటకం..! డిమెర్ కిచ్డీ అంటే కోడిగుడ్డుతో కిచ్డీ అని అర్థం..! ఇంకా సరళంగా చెప్పుకోవాలంటే 'ఎగ్ కిచ్డీ' అన్నమాట. మరి ఈ ఎగ్ కిచ్డీని మీరెప్పుడైనా టేస్ట్ చేశారా..? చేయకపోతే ఇప్పుడు చేయండి. దీని తయారీకి పెద్దగా సమయం కూడా పట్టదు. కేవలం పదంటే పదే నిమిషాల్లో ఈ 'ఎగ్ కిచ్డీ' రెడీ అయిపోతుంది. మరింకెందుకు ఆలస్యం..? ఇప్పుడే ట్రై చేద్దాం..

**కావాల్సిన పదార్థాలు...** డిమెర్ కిచురి కోసం.. పెసరపప్పు ఒక కప్పు, బియ్యం ఒక కప్పు, పసుపు సగం టేబుల్ స్పూన్, ఉప్పు తగినంత, నీళ్లు 6 కప్పులు, వేడినీళ్లు ఒకటిన్నర కప్పు, సోయా చంక్స్ పావు కప్పు, ఆలుగడ్డ ఒకటి, కోడిగుడ్లు రెండు కావాలి. అదేవిధంగా తాళింపు కోసం.. నూనె 8 టేబుల్ స్పూన్‌లు, ఎండు మిరపకాయలు 5, బిర్యానీ ఆకులు 2, సోంపు సగం టేబుల్ స్పూన్, జీలకర్ర ఒక టేబుల్ స్పూన్, అల్లం తురుము పావు టేబుల్ స్పూన్, పచ్చిమిర్చీలు 3, కొత్తిమీర కొద్దిగా రెడీ చేసి పెట్టుకోవాలి.

**తయారీ విధానం...** ముందుగా సోయచంక్స్ ను వేడి నీళ్లు పోసి నానపెట్టుకోవాలి. ఆ తర్వాత ఆలుగడ్డ తొక్క తీసి నాలుగు భాగాలుగా కట్ చేసుకోవాలి. ఇప్పుడు పెసరపప్పును, బియ్యాన్ని విడివిడిగా వేపుకుని, తర్వాత నీళ్లు పోసి శుభ్రంగా కడుక్కోవాలి. తర్వాత కడిగిన పప్పు, బియ్యాన్ని కుక్కర్‌లో వేసి, కోసి పెట్టుకున్న ఆలుగడ్డ ముక్కలు, పసుపు, ఉప్పు, కొద్దిగా నూనె, ఆరు కప్పుల నీళ్లు వాటికి కలుపాలి. ఇప్పుడు కుక్కర్ మూతపెట్టి 5 నుంచి 6 విజిల్స్ వచ్చేదాక ఉడికించాలి. ఇక కుక్కర్‌లోని ఆవిరి పూర్తిగా పోయిన తర్వాత మెత్తగా ఉడికిన కిచ్డీ లోనుంచి ఆలుగడ్డ ముక్కలు తీసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసి, కొన్ని వేడి నీళ్లు పోసి, ఉడికిన అన్నం మిశ్రమాన్ని మెత్తగా రుబ్బాలి. ఇప్పుడు ఇంకో పాత్రలో రెండు టేబుల్ స్పూన్‌ల నూనె వేసి, రెండు గుడ్ల సొనను బాగా గిలకొట్టి నూనెలో పోసుకోవాలి. ఉడికిన గుడ్ల సొనపై చిటికెడు ఉప్పు వేసి ముక్కలుగా కట్ చేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు అదే మూకుడులో నూనె వేడి చేసి అందులో ఎండుమిర్చి, బిర్యానీ ఆకులు, సోంపు, జీలకర్ర వేసి వేగనివ్వాలి. వేగిన తాళింపులో అల్లం, పచ్చిమిర్చి తరుగు వేసుకుని వేపుకోవాలి. ఇప్పుడు వేడినీళ్లలో నానబెట్టుకున్న సోయాలోని నీళ్లను పిండేసి, మూకుడులోని మిశ్రమానికి ఆ సోయాను కలిపి వేపుకోవాలి. ఇలా వేగిన సోయాలో అప్పటికే వేపుకున్న గుడ్డు ముక్కలు వేసి టాస్ చేసుకోవాలి. ఇలా టాస్ చేసుకున్న మిశ్రమాన్ని అంతకుముందే ఉడికించి పెట్టుకున్న కిచ్డీలో వేసి కలిపేసుకోవాలి. అంతే 'డిమెర్ కిచురి' రెడీ. చివరగా కొత్తిమీర, పక్కన పెట్టుకున్న ఆలుగడ్డ ముక్కలు కలుపుకుని వడ్డించుకోవడమే..!

## మార్కెట్

క్యాంపస్ సెలక్షన్ ఇంజినీర్లందరికీ ఉద్యోగాలు..

### తేల్చేసిన టీసీఎస్



బీటెక్ పూర్తి చేసుకున్న ఇంజినీర్లకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తీపి కబురందించింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో మాదిరిగానే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లోనూ ఇంజినీరింగ్ కాలేజీల్లో చేపట్టిన క్యాంపస్ సెలక్షన్లలో ఆఫర్ లెటర్లు అందజేసిన ఫ్రెషర్లందరినీ నియమించుకుంటామని టీసీఎస్ సీఈఓ కం ఎండీ కృతి వాసన్ తేల్చి చెప్పారు. ఈ ఏడాది సుమారు 40 వేల మంది ఫ్రెషర్ ఇంజినీర్లను నియమించుకుంటామని అన్నారు. కాలేజీ క్యాంపస్‌ల్లో జరిగిన సెలక్షన్లకు అనుగుణంగా ఆఫర్ లెటర్లు అందించిన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వడానికి టీసీఎస్ కట్టుబడి ఉంటుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నేషనల్ క్వాలిఫయర్ టెస్ట్ ప్రక్రియ ద్వారా 10 వేల మంది ఫ్రెషర్ల ఎంపిక ప్రక్రియ చేపట్టామని కృతివాసన్ చెప్పారు. కంపెనీకి స్థిరంగా ఆదాయ వృద్ధి, ఆర్డర్లు వస్తున్నా ఉద్యోగుల సంఖ్య తగ్గడంపైనా ఆయన స్పందించారు. కాలేజీల్లో ఎంపికైన ట్రైనీ ఇంజినీర్ల నుంచి అంతర్గతంగా ట్రైనింగ్ ఇచ్చిన తర్వాత ఆరు నుంచి ఎనిమిది నెలలకు ఉత్పాదక సేవలు అందుబాటులోకి రావన్నారు. క్యాంపస్ సెలెక్షన్లలో ఎంపికైన వారు ప్రాజెక్టులలో చేరడానికి సమయం తేడా ఉంటుందని, కనుక సిబ్బంది సంఖ్య తగ్గడాన్ని పెద్దగా పట్టించుకోనవసరం లేదన్నారు.

## యుద్ధ మేఘాలు..

### మూడోరోజు నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టాల్లో ముగిశాయి. గతవారం రికార్డు స్థాయిలో 75వేల మార్క్‌ను దాటిన సెన్సెక్స్ తాజాగా 73వేల పాయింట్ల దిగువకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల పవరాలతో దేశీయ మార్కెట్లపై ప్రభావం పడుతున్నది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న సంక్షోభం మధ్య మార్కెట్లు పతనమవుతున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 72,892.14 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో 72,685.03 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 73,135.43 మార్క్‌ను చేరుకున్నది. చివరకు 456.10 పాయింట్ల నష్టంతో 72,943.68 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 124.60 పాయింట్లు పతనమై.. 22,147.90 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,218 షేర్లు పురోగమించగా.. 1,464 షేర్లు పతనమయ్యాయి. 105 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో ఐచర్ మోటార్స్, దివిస్ ల్యాబ్, టైటన్ కంపెనీ, హెచ్‌యూఎల్, ఓఎన్‌జీసీ లాభాల్లో ముగియగా.. ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎల్‌టీఐమైండ్‌ట్రీ, విప్రో, బజాజ్ ఫైనాన్స్ నష్టాల్లో ముగిశాయి. సెక్టోరల్ ఫ్రంట్‌లో బ్యాంక్, ఐటీ, రియల్టీ 0.5 నుంచి ఒకశాతం వరకు పతనమయ్యాయి. ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ ఒకశాతం పెరిగింది.

## పసిడి, వెండి పరుగో పరుగు..!

### తొలిసారిగా రికార్డు స్థాయికి ధర..!



బంగారం, వెండి ధరలు పరుగులు తీస్తున్నాయి. రోజురోజుకు సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. ఇప్పటికే ఆల్‌టైమ్ హైకి చేరిన బంగారం ధరలు మంగళవారం మార్కెట్‌లో మరోసారి భారీగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ నేపథ్యంలో దేశీయ మార్కెట్లలో తీవ్ర ప్రభావం పడుతున్నది. పెరుగుతున్న ధరలతో సామాన్యులకు అందకుండాపోతున్నది. అయితే, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా మదుపరులు బంగారంపై పెట్టుబడుల వైపు దృష్టి సారిస్తున్నారు. దీంతో డిమాండ్ పెరిగి.. ధరలు పెరుగుతూ వస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం ఔన్స్‌కు 2,385.35 డాలర్లు పలుకుతున్నది. యూఎస్ గోల్డ్ ఫ్యూచర్స్ 2,401.90 వద్ద కొనసాగుతున్నది. మిడిల్ ఈస్ట్‌లో సంక్షోభం, సెంట్రల్ బ్యాంకుల నిర్ణయాలతో పసిడికి విపరీతంగా డిమాండ్ నెలకొన్నది. రాబోయే ఆరు నెలల నుంచి ఏడాదిన్నర వరకు బంగారం ఔన్స్‌కు 3వేల డాలర్ల మార్క్‌ను దాట వచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక స్పాట్ వెండి ఔన్స్‌కు 28.69 డాలర్లు పలుకుతున్నది. ఇదిలా ఉండగా దేశీయ మార్కెట్లలో మంగళవారం బంగారం ధరలు ఆల్‌టైం రికార్డు స్థాయికి చేరింది. తొలిసారిగా రూ.75వేలకు చేరువైంది. 22 క్యారెట్ల బంగారంపై రూ.900 పెరిగి తులం రూ.67,950కి ఎగిసింది. 24 క్యారెట్ల పసిడిపై రూ.980కి పెరిగి తులానికి రూ.74,130కి చేరింది. దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.68,700 పెరగ్గా.. 24 క్యారెట్ల పసిడి రూ.74,950కి పెరిగింది. ఆర్థిక రాజధాని ముంబయి నగరంలో 22 క్యారెట్ల పుత్తడి రూ.67,950 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.74,130కి చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.68,100 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.74,280కి పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల స్వర్ణం రూ.67,950కి చేరగా.. 24 క్యారెట్ల బంగారం రూ.74,130కి ఎగిసింది. మరో వైపు బంగారంతో వెండి ధర సైతం పోటీపడుతున్నది. మంగళవారం ఒకే రోజు వెండి రూ.1000 పెరుగుదలను నమోదు చేసింది. ఢిల్లీలో కిలోకు రూ.87వేల మార్క్‌ను చేరుకొని రికార్డు స్థాయికి చేరింది. ఇక హైదరాబాద్ మార్కెట్‌లో తొలిసారిగా రూ.90,500 ధర పలుకుతున్నది.

## వన్ ప్లస్ 11 5జీ ఫోన్‌పై బంపరాఫర్.. ఎక్స్ఛేంజ్ బోనస్‌తోపాటు భారీ తగ్గింపు..!



ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వన్‌ప్లస్ తన వన్ ప్లస్ 11 5జీ ఫోన్ ధర తగ్గించింది. గతేడాది ఫిబ్రవరిలో దేశీయ మార్కెట్లో ఆవిష్కరించిన వన్ ప్లస్ 11 5జీ ఫోన్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ చిప్ సెట్, సూపర్ వూక్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వచ్చింది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ తో కూడిన ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్, 10-బిట్ ఎల్టీపీఓ 3.0 అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటది. హైపర్ బూస్ట్ గేమింగ్ ఇంజిన్, ఆండ్రాయిడ్ 13 బేస్డ్ యూఐ ఓఎస్ వర్షన్ కలిగి ఉంటుంది. గత జనవరిలోనే వన్ ప్లస్ 11 5జీ ఫోన్ కొనసాగింపుగా వన్ ప్లస్ 12 5జీ ఫోన్ ఆవిష్కరించింది. వన్ ప్లస్ 11 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ ఆప్షన్ లాంచింగ్ ధర రూ.56,999 కాగా, ఇప్పుడు రూ.51,999లకే లభిస్తుంది. ఇంతకుముందే రూ.2000 తగ్గించిన వన్ ప్లస్, తాజాగా మరో రూ.3,000 ధర తగ్గించింది. ఎటర్నల్ గ్రీన్, టైటాన్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటది. కస్టమర్లకు ఎక్స్ఛేంజ్ బోనస్ కింద రూ.5,000 డిస్కౌంట్ లభించడంతోపాటు ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు లేదా వన్ కార్డుపై కొనుగోలు చేసే వారికి రూ.3,000 ఇన్ స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. 12 నెలల నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉన్నాయి. వన్ ప్లస్ 11 5జీ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, కార్నింగ్ గొరిల్లా విక్టస్ ప్రొటెక్షన్ తోపాటు 6.7 అంగుళాల క్వాడ్ హెచ్డీ+ (1440ఐ3216 పిక్సెల్స్) అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. అడెర్నో 740 జీపీయూతోపాటు క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 జెన్ 2 ఎస్వోసీ, ఆండ్రాయిడ్ 13 బేస్డ్ ఆక్సిజన్ ఓఎస్ 13 ఔటాఫ్ బాక్స్ వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 890 ప్రైమరీ సెన్సర్ విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్), 48-మెగా పిక్సెల్ 0.5 అంగుళాల సోనీ ఐఎంఎక్స్ 581 సెన్సర్ విత్ అల్ట్రావైడ్ యాంగిల్ లెన్స్, 1/2.74 అంగుళాల సోనీ ఐఎంఎక్స్ 709 సెన్సర్ విత్ టెలిఫోటో, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్స్ సోనీ ఐఎంఎక్స్ 471 సెన్సర్ కెమెరా ఉంటుంది. వన్ ప్లస్ 11 5జీ ఫోన్ 100 వాట్ల సూపర్ వూక్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. సెక్యూరిటీ కోసం ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్, అలర్ట్ స్లైడర్ ఉంటుంది. 5జీ, 4జీ, వై-ఫై 6, బ్లూటూత్ 5.3, జీపీఎస్, ఎన్ఎఫ్ సీ, యూఎస్బీ 2.0 టైప్ సీ కనెక్టివిటీ ఉంటుంది.

# తూకం.. అంతా మోసం...

- గొలుసు కాంటాలతో అన్యాయం
- బాట్లకు బదులు సంచులు
- ఎలక్ట్రిక్ కాంటాలు వాడాలని రైతుల ఆవేదన
- గన్నీకి బదులు, కవర్ సంచులు
- తనిఖీలు చేపట్టడంలో అధికారులు విఫలం

**మంథని, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
ఆరుగాలం కష్టపడి పండించినా వరి దాన్యం కోనుగోలు లో దళారులు అన్నదాతను వంచిస్తున్నారు. తూకంలో గొలుసు కాంటాలు ఉపయోగించడంలో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... ఓవైపు ఐకేపీ సెంటర్లలో మ్యాచర్ వచ్చిన వడ్లను కొంటాం అనడంతో వాతావరణ శాఖ వానలు ఉన్నాయని సూచించడంతో దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నా రైతులు దళారులు ఆశ్రయిస్తే గొలుసు కాంటాలను వినియోగిస్తూ 2 నుంచి 5 కిలోల వరకు కాంట కొడుతూ రైతులను నిండా ముంచుతున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**యదేచ్ఛగా దోపిడీ..**
ముత్తారం మండలంలో తూనిగలు, కొలతల అధికారులు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.. మండలంలో ఒకరో ఇద్దరు ఎలక్ట్రిక్ కాంట తప్ప మిగిలిన వాళ్ళందరూ గొలుసు కాంటాలే వాడుతూ బాట్లకు బదులు సంచులతో తూకం వేస్తూ విక్రయాలు జరిపిస్తున్నారు. కాగా తూనికలు కొలతల శాఖ సిబ్బంది పర్యవేక్షణ లోపిస్తుంది.



**నిబంధనలకు నీళ్లు...**
దళారులు ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టరాజ్యంగా కాంటలు విక్రయిస్తున్నారు. రైతులకు నష్టం వాటిల్లకుండా చూసుకోవలసిన తూనికలు, కొలతల శాఖ అధికారులు అవేవీ పట్టించుకోకపోవడంతో ఫలితం లేకుండా పోతున్నదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే గొలుసు కాంటాలకు బదులు, ఎలక్ట్రికల్ కాంటాలు వినియోగిస్తే అధికారులు రైతులకు న్యాయం చేసిన వారు అవుతారని వాళ్ల గోడును వెల్లబోసుకుంటున్నారు.

## సీఐటీయూలో చేరిన ఆటో డ్రైవర్ కార్మికులు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
సుల్తానాబాద్ మండలంలోని ఆటో డ్రైవర్ కార్మి కులు సిఐటియుజిల్లాసహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య ఆధ్వర్యంలో సిఐటియులో చేరారు. ఈ మేరకు సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమార స్వామి కండువా కప్పి కార్మికులను ఆ హ్వానించారు. ఈ సందర్భం గా ఆటో డ్రైవర్ల స మస్యల పరిష్కారమే లక్ష్యం గా సిఐటియు పని చేస్తుందని కుమారస్వామి పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమం లో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు,రైస్మిల్లు గుమాస్తాల సంఘం మం డలాధ్యక్షుడు మాతంగి రాయమల్లు,ఆటో డ్రైవ ర్లు సుమన్,ప్రశాంత్,చిరంజీవి,శ్రీను,గణేష్, సం పత్, కొమురయ్య, వెంకటేష్, అనిల్ ,శ్రీధర్,శ్రీను త దితరులు పాల్గొన్నారు.

## గంజాయి కల్తీ కల్లు నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**



గంజాయి,కల్తీ కల్లుని నిర్మూలిద్దాం మన సమాజాన్ని మనం కాపాడుకుందామని బెల్లంపల్లి రూరల్ సిఐ అప్జలొద్దీన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 2టౌన్ పోలీస్ స్టేషన్ ఏరియాలోని రైల్వే స్టేషన్,పలు ఏరియాలలో తెలంగాణ రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో పిలుపు మేరకు వాల్ పోస్టర్ లు అంటించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు గంజాయి,కల్తీకల్లు(అల్ట్రాజోలం అండ్ డైజోఫాం)త్రాగడం వలన ప్రాణాలు పోతాయని,దీంతో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన అన్నారు. డ్రగ్స్,కల్తీ కల్లు (అల్ట్రాజోలం అండ్ డైజోఫాం)లకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసినట్లయితే 8712671111 అనే సెల్ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ డి రమేష్,ఎఎస్ఐ వెంకట నరసయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగే దొంగ అన్నట్లుంది పుట్ట మధు వ్యాఖ్యలు

**మంథని టౌన్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
ఇసుక ఓవర్ లోడు లారీలతో పది సంవత్సరాలు రోడ్లను అధ్వానం చేసి ఇప్పుడు రోడ్లు అద్వానంగా ఉన్నాయని మాట్లాడుతున్న పుట్ట మధు వ్యాఖ్యలు దొంగే దొంగ అన్నట్లు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలీ ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకుల ప్రవీణ్, ఎంపీపీ కొండ శంకర్, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడిచిన కాలంలో ఇసుక క్వారిలకు అనుమతులు ఇవ్వలేదని అన్నారు. గత ప్రభుత్వంలో నాణ్యత లేని రోడ్లు వేసి డబ్బులు దండుకున్నది నీ దగ్గర బంధువుల కాంట్రాక్టర్లు అని వారు అన్నారు. 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా వసుళ్ళకు పాల్పడ్డావని ఆరోపించారు.. ఇప్పుడు ఆ కమిషన్లు రావడంలేదని రోడ్డు మీదకు వచ్చి నీ అక్కసు వెళ్లగక్కుతున్నావని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే ఇసుక క్వారీలకు అనుమతులు ఇచ్చిందని నీ కనుసన్నులనే ఇక్కడున్న ఇసుక క్వారీలు ఓవర్ లోడ్ తో వే బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక దందాలు చేసి సొమ్ము చేసుకున్నది నువ్వు కదా అని అన్నారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పైన వారి సోదరుడు శ్రీను బాబు పైన అసత్యపు ఆరోపణ చేస్తే ఉరుకునేది లేదని ఖబర్దార్ పుట్ట మధు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలు శివ, ఎంపీటీసీ చైతన్య ప్రభాకర్ రెడ్డి, ప్రచార



కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు పెంటారి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదల వెంకన్న , జిల్లా కార్యదర్శి జనగామ నరసింగరావు, ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి పేరవేన లింగయ్య యాదవ్, మంథని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని రాకేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆరేళ్ల కిరణ్ గౌడ్, బీసీ సెల్ నాయకులు మంథని సురేష్, పర్షవేణ మోహన్ యాదవ్, మాజీ సర్పంచ్లు చెనవేణ సదానందం,నాగుల రాజయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లంకి వంశీ, మంథని శ్రీనివాస్, పోరెడ్డి తిరుపతి రెడ్డి,పెయ్యాల సురేష్, రెపాక లక్ష్మణ్, ఎండీ జఫర్, సవాయి గట్టయ్య,చట్లపల్లి సంతోష్,ఉట్ల అనిల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా కరాటే, కుంగ్ఫు పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**సుల్తానాబాద్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సౌత్ ఇండియా క రాటే,కుంగ్ ఫు పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 14వ తేదీ ఆదివారం హైదరాబాదులో జరిగిన సౌత్ ఇండియా కరాటే, కుంగ్ ఫు చాంపియన్షిప్ పో టీల్లో జి హర్షవర్ధన్ కట,స్పారింగ్ విభాగంలో బం గారు పథకం సాధించగా జి రిషి వర్ధన్,ఎం శ్రీహా న్,పిఅభిరామ్ కట,స్పారింగ్ విభాగంలో బంగా రు పతకాలు సాధించారు. ఐపీఎస్ పాఠశాల డై రెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణ ప్రి య విద్యార్థులను అభినందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయరక్షణ కు,ఆత్మరక్షణకు కరాటే ఇంతగానో దోహధ ప డుతుందని,అదేవిధంగా త్వరలో కరాటే సమ్మ ర్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆసక్తిగల విద్యార్థులు ఇండియన్ పబ్లిక్ పాఠశా ల లో సంప్రదించాలని అన్నారు.

## స్వతంత్ర సమరయోధుల జ్ఞాపకాలు మరువలేనివి

**గోదావరిఖని, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య అధ్వర్యంలో భారత స్వతంత్ర సమరయోధులు మంతెన వెంకట రాజు వర్ధంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. భారత స్వతంత్ర ఉద్యమం లో బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని లావణ్య అన్నారు. 1921 లో 17 సంవత్సరాల వయస్సు లో భారత స్వతంత్ర పోరాటం లో పాల్గొనటానికి. జాతీయ కళాశాల నుండి బయటికి వచ్చి విద్యను విడిచిపెట్టారు ఆ సంవత్సరం నుండి భారత స్వతంత్రం సాధించే వరకు అనేక ప్రచారాలు మరియు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమం లో పాల్గొన్నారు ఎన్నో ఉద్యమాలు చేసి జైలు జీవితం గడిపారు అని లావణ్య అన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య
- ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత
- సుల్తానాబాద్‌లో ఓటర్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఆర్డిఓ..

**సుల్తానాబాద్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని,ఓటు వేయడం మన బాధ్యత అని పె ద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య ప్రజ లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళా శాల మైదానం నుండి ఓటరు అవగాహన ర్యా లీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ప్ర భుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి బస్టాండ్ వరకు కొనసాగి పూసల రోడ్డు చౌరస్తా వద్ద మానవహారం చేపట్టి ఓటర్ అవగాహన ప్ర తిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు విని యోగించుకోవాలని సూచించారు. అలాగే ఓటు ద్వారా తమకు నచ్చిన నేతను ఎన్నుకునే అవ




కాశం ఉంటుందని ఓటు ప్రాధాన్యత ప్రతి ఒక్క రు తెలుసుకోవాలని సూచించారు. మే 13 న జ రిగే పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటరుతమ ఓటు హ క్కును వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలో భావాలకు తావివ్వకుండా ఓటును స్వచ్ఛందం గా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, సీఐ సు బ్బారెడ్డి,మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, ఎం పిడిఓ దివ్య దర్శన్ రావు ఆర్ ఐలు స్వాతి, శ్రీవా ణి, అంగన్వాడి ఆయాలు ఆర్పీలు ఆశ వర్కర్లు మున్సిపల్ ,పోలీస్ సిబ్బందితో పాటు పలువు రు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ పాఠశాలల సమస్యలపై వినతిపత్రం

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలలో నెలకొన్న సమస్యలపై మంగళవారం రోజున జిల్లాకు వచ్చిన సాంఘిక సంక్షేమ పాఠశాలల ఆర్. సి. ఓ స్వరూప రాణికి కె. వి.పి.ఎస్,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్,డివైఎఫ్ఐ నాయకులు గుడిసెల కార్తీక్,దుర్గం దినకర్లు మాట్లాడుతూసోషల్ వెల్ఫేర్ స్కూల్లలో, హాస్టల్లో దీర్ఘ కాలికంగా నెలకొని ఉన్న సమస్యలపై స్థానిక అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించడం లేదని తెలిపారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలలో టాయిలెట్స్ సరైన విధంగా లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. వసతి గృహాలలో, పాఠశాలలలో మౌలిక సౌకర్యాలను మెరుగుపరిచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు విద్యను అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలను తరచుగా సందర్శించాలని చిన్నచిన్న సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# అక్రమ కట్టడాలపై కొరడా ఝులిపించిన రెవెన్యూ అధికారులు

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ నగర్,ఎల్లమ్మ గుడి ఇందిరమ్మ లే అవుట్ లలో నిర్మించిన అక్రమ కట్టడాలపై మంగళవారం రెవెన్యూ,మున్సిపల్ అధికారులు కొరడా ఝులిపించారు. అంబేద్కర్ నగర్,ఎల్లమ్మ లే అవుట్ ఇందిరమ్మ కాలనీ,గంగారం నగర్,రడగంబాల బస్తీలలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను మున్సిపల్,రెవెన్యూ,పోలీస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు జెసిబి తో కూల్చివేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి మాట్లాడుతు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,బెల్లంపల్లి ఆర్డిఓ హరికృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలోని అక్రమ కట్టడాలను తొలగించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పేదవారి పేరిట ఇంటి స్థలాలు అంటు ఎకరాల కొద్ది ప్రభుత్వం భూములు కబ్జా చేసి క్రయవిక్రయాలు జరుపుతున్నారని అలాంటి వారిపై పూర్తి నిఘా ఏర్పాటు చేసి దర్యాప్తు అనంతరం ఉన్నతాధికారులు చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ క్రమంలో ఎల్లమ్మ ఇందిరమ్మ లే అవుట్ కాలనీలో జరుగుతున్న ఇంటి నిర్మాణాలకు



అనుమతులు ఉన్నాయా అని సంబంధిత రెవెన్యూ అధికారులు అడగగా పంచాయతీ సెక్రెటరీ హరికృష్ణ ఆ నిర్మాణాలకు ఎలాంటి ఇంటి నంబర్ లు లేవని తెలియజేసారు. అదేవిధంగా కాలనీలోని నిరుపేదలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లను అమ్ముకున్న స్థలాల్లో నిర్మించిన నిర్మాణాలను కొంతమంది మాజీ సర్పంచులు అమ్మకాలు జరిపారని స్థానికులు తెలిపినప్పటికీ అధికారులు వాటి జోలికి వెళ్లకుండా అక్కడి నుండి తరలిపోవడం చర్చనీయాంశంగామారింది. కాగా సంఘటన స్థలంలోనే నిర్మించిన ఇండ్లకు ఎన్ని ఇండ్లకు అనుమతులు ఉన్నాయని పంచాయతీ సెక్రెటరీ ని ప్రశ్నిస్తే ఆయన కిమ్మనకపోవడం చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ సెక్రెటరీ కి తెలియకుండా ఇక్కడ ఎన్ని నిర్మాణాలు జరిగాయని స్థానికులు ప్రశ్నించారు. కాగా పెద్దబూద గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ లేఔట్ లో సుమారు 40 ఇండ్లకు మున్సిపల్ నెంబర్లు ఉన్నాయని స్థానికులు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశమైంది. ఈ విషయమై రెవెన్యూ డివిజన్ అధికారి పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా సంఘటన స్థలం నుండి బాధితురాలు ప్రవళిక అనే మహిళ విలపిస్తు మాజీ సర్పంచ్ భర్త కోట అశోక్ కు ఫోన్ చేయగా ఆయన ఆ ఇల్లు నువ్వు కొనుక్కున్నావు నాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పడం విశేషం. కాని ఇలాంటి అనుమతులు లేని అక్రమ స్థలాలను, అన్ని అనుమతులున్నాయి ఎవరైనా అడిగితే మేమున్నామంటు చెప్పండి అని తనకు ఎందుకు అమ్మించారని ఆయనను ఆమె గట్టిగా ప్రశ్నించింది. దీంతో ఆయన సరైన సమాధానం చెప్పకుండా ఫోన్ పెట్టేయడం కోస మెరుపు. ఈ దాడులు పలువురు రెవెన్యూ మున్సిపల్ పోలీస్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో చెతులపూర్ గ్రామ సమీపంలో కొంతమంది పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులోని పేకాట స్థావరంపై దాడి చేయగా 5గురు వ్యక్తులు,5 సెల్ ఫోన్లు,4ద్విచక్ర వాహనాలు,18వేల490 రూపాయల నగదు దొరికాయని తెలిపారు. మరోక వ్యక్తి పరారిలో వున్నాడని వారు తెలిపారు. పట్టుబడిన వ్యక్తులను,స్వాధీనం చేసుకున్న నగదు,సెలఫోన్లు,ద్విచక్ర వాహనాలను విచారణ నిమిత్తం మందమర్రి పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు వారు పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో మందమర్రి కి చెందిన కనుకుంట్ల నర్సయ్య,సముద్రాల రమేష్,గంగారపు రామకృష్ణ,గుంజపడుగు సంపత్,మామిడాల శంకర్ లు ఉన్నారని,అదేవిధంగా లోకిని ప్రశాంత్ అనే వ్యక్తి పరారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టరేట్‌లో మూడంచెల భద్రత
- రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖాన్

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్)**
లోక్ సభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ డీసీపీ చేతన లతో కలిసి జిల్లా కలెక్టరేట్ గేట్ నుంచి రిటర్నింగ్ అధికారి చాంబర్ వరకు కల్పించాల్సిన భద్రత గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందన్నారు. భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని వస్తే వారి నామినేషన్ దాఖలు ప్రక్రియ త్వరగా ముగుస్తుందన్నారు. ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. రామగుండం సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ నామినేషన్ల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద మూడంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కలెక్టరేట్ గేటు వద్ద పోలీస్ అధికారులు మొదటి దశలో, ఆర్మ్ ఫోర్స్ తో రెండవ దశలో, రిటర్నింగ్ అధికారి చాంబర్ వద్ద పారా మిలటరీ ఫోర్స్ తో మూడవ దశ భద్రత ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసే సమయంలో ర్యాలీ నిర్వహించే అభ్యర్థులు ముందస్తుగా సువిధా యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంతో ర్యాలీలకు అనుమతి ఇచ్చి, అవసరమైన భద్రత కల్పిస్తామని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ వేర్వేరు పాయింట్లు ఏర్పాటు చేశామని, ఎగ్జిట్ పాయింట్ వద్ద వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించామని, నామినేషన్ దాఖలు ప్రక్రియ సజావుగా సాగేందుకు



అభ్యర్థులు సైతం తమ వంతు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.సి.పి. క్రిష్ణ, సి.ఐ. క్రిష్ణ, తహసిల్దార్ రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ కనుమరుగు

- గడిచిన 10 ఏండ్లలో బిఆర్ఎస్ విచ్చలవిడి అవినీతి
- దేశంలోనే గొప్ప సైనికులున్న ప్రాంతం నల్గొండ
- పార్టీలో చేరే ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలి
- రాష్ట్రంపై బీజేపీ పార్టీ సవతితల్లి ప్రేమ చూపిస్తుంది
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**కోదాడ,ఏప్రిల్ 16. (నినాదం న్యూస్):**పది సంవత్సరాలు బీఆరెస్ పార్టీ అధికారంలో ఉండి విచ్చలవిడిగా అవినీతి చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజులు గడవక ముందే బీఆరెస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు... అందుకే కాంగ్రెస్ పార్టీపై అర్థరహితమైన విమర్శలు చేస్తున్నారని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలో ఉన్న కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్లో మునగాల, నడిగూడెం, మోతే మండలాల ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం తో పాటు కోదాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అనంతగిరి, చిలుకూరు, కోదాడ మండల ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హాజరై కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు.భారత దేశంలోనే గొప్ప సైనికులున్న ప్రాంతం కోదాడ అని కొనియాడారు.నాలుగున్నర లక్షల సభ్యత్వం చేసిన ఘనత నల్లగొండ పార్లమెంట్ కె దక్కింది అని ఆయన గుర్తు చేశారు.బిజెపి పార్టీ మతపరంగా ప్రజలను విభజించి రాజకీయంగా లబ్ధి పొందే ప్రయత్నం తప్ప మరొక్కటి లేదని అన్నారు. రేపు 18న సాయంత్రం ఐదు గంటలకు కోదాడ లో జరిగే పార్లమెంటు కోదాడ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కార్యకర్తల నాయకులని కోరారు.. విభజన హామీల్లో భాగంగా పార్లమెంటులో చట్ట ప్రకారం తెలంగాణకు రావాల్సిన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, కాజీపేట రైల్వే కోచ్, బయ్యారం స్టీల్ ప్లాంట్, హైదరాబాదులో రెండున్నర లక్షల కోట్లతో 50 లక్షల ఐటి ఉద్యోగాలు వంటి హామీలు అమలు చేయకుండా మోసం చేసిన బిజెపి పార్టీ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి వారి ఆదాయాన్ని పూర్తిగా తగ్గించిందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు కెసిఆర్ రాజుల తెలంగాణను పాలిస్తే అధికారం పోయిన వంద రోజుల్లోనే పార్టీ ఖాళీ అయిందని పార్లమెంట్ ఎన్నికల తర్వాత బి ఆర్ ఎస్ పార్టీ పూర్తిగా కనుమరుగవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీ తప్పఅన్ని పార్టీల నాయకులను ఓట్లుఅడగాలని నాయకులకు సూచించారు. పార్టీ బలోపేతంలో భాగంగా.. ఇతర పార్టీల నుండి నాయకులను కాంగ్రెస్ చేర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందని కార్యకర్తలకు నాయకులకు ఆయన తేల్చి చెప్పారు. సమావేశంలో పిసిసి డెలికేట్ చింతకుంట్ల.లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీల,కోదాడ పట్టణ పార్టీ అధ్యక్షులు వంగవీటి. రామారావు,మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు, పాండురంగారావు, మాజీ సర్పంచ్ డిసిసి ఉపాధ్యక్షులు పారా. సీతయ్య, వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు, ఆయా మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, కీతా. వెంకన్న, ముసుకు శ్రీనివాస్ రెడ్డి, బషీర్, పుల్లారెడ్డి కౌన్సిలర్లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.













# క్రీడల్లో రాణించే విద్యార్థులు విద్యలోనూ రానిస్తారు

## ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్




**హైదరాబాద్ ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :** క్రీడల్లో రాణించే విద్యార్థులు విద్యలోనూ రాణిస్తారని, తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యతోపాటు క్రీడారంగంలోనూ ప్రోత్స హించాలని ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ అన్నారు. మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకా రులకు సోమవారం ఇండోర్ స్టేడియంలో బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతా యన్నారు. అనంతరం అండర్ 9 బాలికల విభాగంలో లట్టాల సాన్వి మొదటి బహుమతి గెలుచుకోగా, రుత్విక ద్వితీయ స్థానంలో నిలిచింది. అండర్ 13 సింగిల్స్ విభాగంలో లక్ష్య సంహిత గెలవగా ద్వితీయ స్థానంలో ప్రణతి గెలుపొందింది. కార్యక్రమంలో మ్యాచ్ పాయింట్ చైర్మన్ ముప్పాల వేణు, కెమెరామెన్ సాయి శ్రీరామ్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 60 ఏళ్లనాటి పాట నేటికీ అందరినోట

శ్రీరామనవమిన మరోసారి మార్మోగనున్న సీతారాముల కళ్యాణం గేయం








**పెద్దపల్లి ప్రతినిధి (నినాదం న్యూస్)** 'సీతారాముల కళ్యాణం చూతము రారండి' ఈ పాట నచ్చని వాళ్ళు ఉండరేమో. శ్రీరామనవమి వేళ బుధవారం తెలుగు రాష్ట్రాల్లో మరోసారి మార్మోగనుంది. 1961 లో విడుదలైన సీతారామ కళ్యాణం సినిమాలోనిదే ఈ పాట. సముద్రాల రాఘవాచార్య రచించిన ఈ పాటకు గాలి పెంచల నరసింహారావు స్వరకల్పన చేశారు. మధుర గాయని సుశీల బృందం ఆలపించిన ఈ పాటకు 60 ఏళ్లు దాటినా ఆదరణ తగ్గలేదు. పెళ్లిళ్లు జరిగే చోట ఈ పాట వినిపిస్తూనే ఉంటుంది. ఇక శ్రీరామనవమి రోజైతే సీతారాముల కళ్యాణం జరిగే ప్రతి చోట మారుమోగుతుంది. ఈ పాట వినపడగానే చాలామందిలో స్పందనగా పెదవులు కదులుతుంటాయి.

# ఎన్నికల తరవాత అఖండ-2

## దర్శకుడు బోయపాటి వెల్లడి



బాలకృష్ణ బోయపాటి శ్రీనుకాంబినేషన్‌కు ఉన్న క్రేజ్ వేరు. వీరిద్దరి కలయికలో వచ్చిన మాస్ మసాలా కంటెంట్ 'సింహ', 'లెజెండ్', 'అఖండ'.. మూడు చిత్రాలు బాక్సాఫీస్‌ను షేక్ చేశాయి. ఆ కాంబోలో సినిమా అంటే బాలయ్య అభిమానులకు పెద్ద పండగే! 'అఖండ' బాలయ్య కెరీర్‌లోనే బిగెస్ట్ హిట్ జాబితాలో చేరింది. ఇప్పుడు వీరిద్దరి నెక్స్ట్ ప్రాజెక్ట్ మీద ఆసక్తి నెలకొంది. ఇప్పటికే 'అఖండ-2' కూడా ఉంటుందని బోయపాటి చెప్పారు. తాజాగా ఈ చిత్రంపై ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం ఎన్నికల హడావిడి నడుస్తోంది. ఇవి పూర్తయ్యాక 'అఖండ2' పై అధికారిక ప్రకటన ఉంటుంది. 'అఖండ'లో పసిబిడ్డ.. ప్రకృతి.. పరమాత్మ.. కాన్సెప్ట్‌లనే చూపించాం. దీని సీక్వెల్‌లోనూ సమాజానికి కావాల్సిన ఓ మంచి విషయం ఉంటుంది. దైవత్వం మనందరిలో ఒక భాగం. దాన్ని తెరపై చూపిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు' అని అన్నారు. ఈ చిత్రం స్క్రిప్ట్ వర్క్ మొదలైనట్లు బోయపాటి సన్నిహితుల ద్వారా సమాచారం. ప్రస్తుతం బాలకృష్ణ బాబీ దర్శకత్వంలో ఓ సినిమా చూస్తున్నారు. శరవేగంగా దీని షూటింగ్ జరుగుతోంది. ఇటీవల ఫస్ట్ లుక్ గ్లింప్స్.ను విడుదల చేయగా సూపర్ టాక్ వచ్చింది. బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. మాస్ యాక్షన్ కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాలో బాలయ్య రెండు కోణాలున్న పాత్రలో కనిపించనున్నారు.



# వరుస సినిమాలతో విక్రమ్ బిజీ



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు విక్రమ్ . ఈ విలక్షణ నటుడు ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే తంగలాన్ ధ్రువ నక్షత్రం సినిమాల్లో నటిస్తున్న విక్రమ్.. ఈ రెండు సినిమాలు సెట్స్‌పై ఉండగానే మరో సినిమాకు కూడా పచ్చజెండా ఊపేశాడని తెలిసిందే. ఈ చిత్రానికి చిన్నా ఫేం ఎస్‌యూ అరుణ్‌కుమార్ అతతాజీజీని 62 దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా ఏప్రిల్ 17న విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా వరుస అప్‌డేట్స్ రెడీ అవుతున్నాయి. తాజా టాక్ ప్రకారం చియాన్ 62కు సంబంధించి ఓ మాస్ ప్రోమో వీడియోను ఇటీవలే షూట్ చేశారట. రేపు ప్రోమో వీడియో/టైటిల్ ప్రకటన ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు తంగలాన్ పోస్టర్‌తోపాటు రిలీజ్ అనౌన్స్‌మెంట్ ఉండబోతుందని తెలుస్తోంది. మరి ఈ క్రేజీ అప్‌డేట్స్ పై క్లారిటీ రావాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే. 62లో కోలీవుడ్ నటి దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నట్టు తెలియజేస్తూ రిలీజ్ చేసిన లుక్ ఒకటి ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. చియాన్ 62లో పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పా రంజిత్ దర్శకత్వంలో అడ్వెంచరస్ హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న తంగలాన్ గ్లింప్స్‌తోపాటు ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ కలిగించడమే కాకుండా అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తుండగా.. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీ రోల్స్ పోషిస్తున్నారు.విక్రమ్ మరోవైపు గౌతమ్ వాసు దేవ్ మీనన్ డైరెక్షన్‌లో ధ్రువ నక్షత్రం: యుద్ధ కాండం లో నటిస్తున్నాడు. ఈ మూవీలో పెళ్లి చూపులు ఫేం రీతూవర్మ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది.

నినాదం సినిమా

## వరుసగా పలు చిత్రాల్లో ఆఫర్లు...

# దూసుకుపోతున్న... సంయుక్త మీనన్



తెలుగులో వరసగా విజయాలు ఈమధ్యకాలంలో సాధించిన నటి ఎవరైనా వున్నారు అంటే ఆమె ఒక్క సంయుక్త మీనన్. అని చెప్పొచ్చు. మలయాళ భామ అయిన ఈమె తెలుగులో 'భీమ్లా నాయక్' తో ఆరంగేట్రం చేసిన దగ్గర నుండి వరసగా విజయాలు సాధించింది సంయుక్త. తరువాత 'బింబిసార' ఇంకో పెద్ద విజయం, ఆ తరువాత ఏకంగా తమిళ స్టార్ ధనుష్ పక్కన 'సర్' సినిమాలో చేసింది. ఇది తెలుగు, తమిళంలో విజయం సాధించింది. దీని తరువాత 'విరూపాక్ష' సినిమాలో చేసి ఆ సినిమాతో ఇంకో పెద్ద విజయం నమోదు చేసుకుంది సంయుక్త. ఇప్పుడు ఇంకో పెద్ద తెలుగు ప్రాజెక్ట్ 'స్వయంభు' చేస్తోంది, ఇందులో నిఖిల్ సిద్దార్థ కథానాయ కుడు. ఈ సినిమా కోసమని సంయుక్త గుర్రం స్వారీ కూడా నేర్చుకుంది. 'స్వయంభు' అన్ని భాషల్లో విడుదల చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నారు, ఇదిలా ఉంటే ఇంకో తెలుగు సినిమా శర్వానంద్ పక్కన కూడా ఇంకో ప్రాజెక్ట్ చేస్తోంది. ఇలా మంచి ప్రాజెక్టులతో వరసగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్న సంయుక్తకి ఇప్పుడు ఇంకో పెద్ద ఆఫర్ వచ్చిందని సమాచారం. అది దక్షిణాదిలో కాదు, ఏకంగా బాలీవుడ్ నుండి వచ్చిందని సమాచారం. హిందీలో ఓ ఆసక్తికరమైన ప్రాజెక్ట్ కోసం సంయుక్త ని ఎంపిక చేసారని ఒక టాక్ నడుస్తోంది. ఇందులో ఆమె పాత్ర చాలా బాగుంటుంది అని, అందుకనే ఆమెని ముంబై పిలిపించారని, ఆమె ఈ హిందీ సినిమా ఖరారు చేసుకునేందుకు ముంబై వెళ్లిందని తెలుస్తోంది. విమానాశ్రయంలో సంయుక్త వెళుతున్న ఫోటోస్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. కేవలం ఆ హిందీ సినిమా ఖరారు చేసుకునేందుకు ముంబై వెళుతోందని, త్వరలోనే ఆ సినిమా వివరాలు సంయుక్త ప్రకటించ వచ్చని తెలుస్తోంది. ఈ హిందీ సినిమా ఖరారైతే ఇటు దక్షిణాదిలో కొనసాగిస్తున్న విజయపరంపరని ఇప్పుడు అటు హిందీలో కూడా సంయుక్త కొనసాగిస్తుందని చెపుతున్నారు.

# నితిన్ రాబిన్‌హుడ్ గ్లింప్స్

భీష్మ తర్వాత టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ కుడుముల, నితిన్ కాంబినేషన్‌లో మరో సినిమా వస్తుందని తెలిసిందే. ఈ మూవీ టైటిల్‌ను ప్రకటిస్తూ రాబిన్‌హుడ్ గ్లింప్స్ వీడియోను కూడా షేర్ చేయగా.. నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్ కోసం మొదట రష్మిక మందన్నా పేరు తెరపైకి రాగా.. ఆ తర్వాత శ్రీలీల పేరు బయటకు వచ్చింది. తాజాగా మరో భామ పేరు నెట్టింట చక్కర్లు కొడుతోంది. రాబిన్‌హుడ్‌లో రాశీఖన్నాను కీ రోల్ కోసం తీసుకున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఇదే నిజమైతే శ్రీనివాస కల్యాణం తర్వాత నితిన్, రాశీఖన్నా కాంబోలో వస్తున్న రెండో సినిమా కానుంది. మరి శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించనుందా..? లేదంటే రాశీఖన్నానే హీరోయిన్‌గా కొనసాగుతుందా.. అనేది తెలియాలి. డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచె÷–లలెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ సాగుతున్న గ్లింప్స్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది.

# కన్నప్పలో హిందీ స్టార్ అక్షయ్ ఎంట్రీ

## శివుడి పాత్రధాని అతడేనంటూ ప్రచారం

కథానాయకుడు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రానున్న చిత్రం 'కన్నప్ప'.. స్టార్ ప్లస్‌లో 'మహాభారత' సిరీస్‌ని తెరకెక్కించిన ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో ఇది రానుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌లో వివిధ భాషలకి చెందిన పలువురు అగ్ర నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా మరో స్టార్ హీరోను చిత్రబృందం రంగంలోకి దింపింది. అక్షయ్ కుమార్ దీనిలో భాగం కానున్నారని తెలుపుతూ ఓ వీడియో విడుదల చేసింది. సూపర్ స్టార్ అక్షయ్ కుమార్‌ను తెలుగు చిత్ర పరిశ్రమలోకి స్వాగతం పలుకుతున్నందుకు ఆనందంగా ఉంది. ఆయన భాగం కావడంతో కన్నప్ప మరింత ఉత్కంఠభరితంగా మారింది. మాకు థ్రిల్‌గా ఉంది. మర్చిపోలేని సాహసానికి సిద్ధంగా ఉండండి అని పేర్కొంది. గతంలో 1993లో ఓ కన్నడ సినిమాలో అక్షయ్ కనిపించారు. ఆ తర్వాత 2018లో రజనీ హీరోగా తెరకెక్కిన రోబో2.0లో తమిళ పరిశ్రమకి పరిచమయ్యారు. ఇప్పుడు ఈ మూవీతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టనున్నారు. ఇటీవల 'ఓమైగాడ్2'లో అక్షయ్ శివుడిగా కనిపించి మెప్పించిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప'లోనూ ఆయన అదే పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. మొన్నటి వరకు శివుడి పాత్రలో ప్రభాస్ కనిపించనున్నట్లు టాక్ వినిపించింది. ఇప్పుడు అక్షయ్ ఎంట్రీ ఇవ్వడంతో మలుపు తిరిగింది. ఈ చిత్రంలో అగ్ర కథానాయకులు మోహన్ బాబు, మోహన్ లాల్, శివరాజ్‌కుమార్, శరత్ కుమార్ భాగమయ్యారు. విష్ణు టైటిల్ రోల్ పోషిస్తుండగా.. ప్రభాస్, నయనతారలు కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భరతనాట్యంలో నిష్ణాతురాలైన ప్రీతి కథానాయికగా కనిపించనున్నారు. పోరాట ఘట్టాలతోపాటు, నృత్య నైపుణ్యంతో ప్రేక్షకులకు కనువిందు చేసే పాత్రలో ఆమె కనిపిస్తుందని దర్శకుడు చెప్పారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741